ఆదివారం
గత వారంలో ఏం జరిగింది

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
మహబూబ్‌నగర్ : fb.com/vaartha Digital

Published from Mahabubnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

7-11-2025 శుక్రవారం సంపుటి: 31 సంచిక: 276 పేజీలు: 10+4 వెల: 6.50

కపిల్ చిట్స్ తోడుంటే కనక మహాలక్ష్మి మీ వెంటే
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం



## కేబినెట్ భేటీ 12కు వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్6:** శుక్రవారం జరగాల్సిన తెలంగాణ రాష్ట్ర కేబినెట్ సమావేశం వాయిదా పడింది. ఈ నెల 12వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు కేబినెట్ సమావేశం జరగనుంది. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మంత్రులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. హైకోర్టు తీర్పు కారణంగా వాయిదా పడిన స్థానిక ఎన్నికలపై ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలోనూ క్లారిటీ రాలేదు. నవంబర్ 7న జరిగే మంత్రివర్గ సమావేశంలో తుది నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. కానీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ సమావేశాన్ని ఈ నెల 12వ తేదీకి ప్రభుత్వం వాయిదా వేసింది.

>>2

# 3 రోజులు అప్రమత్తం

## బిఆర్ఎస్ ఫేక్ సర్వేలను తిప్పి కొట్టండి

## పోల్‌మేనేజ్‌మెంట్‌పై దృష్టి కేంద్రీకరించాలి

### మంత్రులు, పార్టీ నేతలకు దిశానిర్దేశం చేసిన సిఎం రేవంత్



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్6:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో విజయం సాధించేందుకు అన్ని పార్టీలో ప్రచారం ముమ్మరం చేస్తున్నాయి. అయితే ఈ ఉపఎన్నిక విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా లేకుండా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేయాలని సిఎం రేవంత్ రెడ్డి పార్టీ నాయకులకు సూచించారు. జూబ్లీహిల్స్‌లోని క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఇప్పటికే మంత్రులు, సీనియర్ నాయకులు, ఎమ్మెల్యేలు క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తున్నారు. సిఎం సైతం గత నెల 31, ఈ నెల 1, 4, 5 తేదీల్లో నియోజకవర్గంలోని పలు డివిజన్లలో రోడ్ షోల నిర్వహించడంతో పాటు కార్నర్ సమావేశాలు నిర్వహించారు. పోలింగ్ తేదీ దగ్గర పడుతుండడంతో.. క్షేత్రస్థాయి పరిస్థితులు, సర్వే నివేదికలు, పార్టీ నిర్వహిస్తున్న ప్రచార కార్యక్రమాలు, ప్రతిపక్షాల దుష్ప్రచారాలు, వ్యూహ, ప్రతి వ్యూహాలు తదితర అంశాలపై గురువారం సిఎం సమీక్ష చేసినట్లు తెలుస్తోంది. మొత్తం మంత్రులందరికి బాధ్యతలు అప్పగించిన సిఎం రేవంత్ రెడ్డి.. ఇంటింటికి తిరిగి ప్రచారం చేయాలని, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయాలని దిశానిర్దేశం చేసినట్లు సమాచారం. మిగిలిన మూడు రోజుల్లో ప్రచారంలో దూకుడు పెంచాలని సూచించారు. సోషల్ మీడియాలో రోజుకో ఫేక్ సర్వే వదులుతూ ప్రజలు,ఓటర్లను బిఆర్ఎస్ గందరగోళానికి గురి చేస్తోందని,దీన్ని సమర్థవంతంగా తిప్పికొట్టాలని దిశానిర్దేశం చేశారు. పోల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి పెట్టాలన్నారు. టీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారాలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇవ్వాలని మంత్రులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మంత్రులు, పార్టీ నాయకులు మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. రోజుకో సర్వే

>>2

# సర్వేలు నమ్మం

## 'జూబ్లీ' ఓటరు ఇంకా డిసైడ్ కాలేదు

## బిఆర్ఎస్, కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం బిజెపియే

### మీట్ ది ప్రెస్‌లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, నవంబర్ 6,ప్రభాతవార్త:** తాము సర్వేలను విశ్వసించడం లేదని, జూబ్లీహిల్స్ ఓటరు ఇంకా ఓటెవరికి వేయాలనేదానిపై డిసైడ్ కాలేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఎవరూ కోరుకోనిదని చెప్పారు. జూబ్లీహిల్స్ లో ఇప్పటి వరకు బీజేపీ విజయం సాధించలేదని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మూడో స్థానంలో ఉన్నామని, పార్లమెంటు ఎన్నికల నాటికి రెండో స్థానానికి వచ్చామని వివరించారు. ప్రస్తుతం త్రిముఖ పోరు జరుగుతోందని అన్నారు.



జూబ్లీహిల్స్ ప్రజలు ఎవ్వరికి ఓటువేయాలి అనేదానిపై స్పష్టమైన ఆలోచనకు రాలేదని చెప్పారు. ఒక గ్రామ పంచాయతీలో ఉండే అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్‌లో లేదని అన్నారు. సింగపూర్, ఇస్తాంబుల్, డల్లాస్ చేస్తామని పెద్ద పెద్ద మాటలు మాట్లాడిన వాళ్లు కనీస అభివృద్ధి కూడా చేయలేక పోయారని విమర్శించారు. బీఆర్ఎస్ మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజలను మోసం చేస్తోందని అన్నారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని విమర్శించారు. వాటి గురించి చెప్పకుండా కాంగ్రెస్ నేతలు రాజకీయ విమర్శలకు దిగుతున్నారని అన్నారు. మజ్లిస్ మెప్పు కోసం ముఖ్యమంత్రి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు. బోరబండలో పాదయాత్ర చేస్తే ఎంత మేర అభివృద్ధి జరిగిందో తెలుస్తుందని అన్నారు. డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలోని ప్రధాన పౌర సంస్థలైన జీహెచ్ఎంసీ, హైదరాబాదు మెట్రో వాటర్ బోర్డు వంటి సంస్థలు తీవ్రమైన ఆర్థిక

>>2

## రైతు సంక్షేమానికి మార్కెటింగ్

# ఇంటెలిజెన్స్ కేంద్రం

### ధరల దగా నుంచి రైతాంగానికి ఊరట

### పంట సాగు నుంచి విక్రయం దాకా నియంత్రణ

### రూ. 50 కోట్లతో ఉద్యానవర్సిటీలో ఏర్పాటు



**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** ధరల దగాతో విలవిల్లాడుతున్న రైతాంగానికి శాశ్వత ఊరటనిచ్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ఒక వినూత్న వ్యవస్థకు రూపకల్పన చేస్తోంది. రాష్ట్రంలో అత్యాధునిక మోడల్ మార్కెటింగ్ ఇంటెలిజెన్స్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఈ కేంద్రం ఐవోటీ, ఏఐ వంటి సాంకేతికతతో పంటల సాగు నుంచి క్రయవిక్రయాల వరకు రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించి, డిమాండ్‌కు అనుగుణమైన సాగును ప్రోత్సహిస్తుంది. మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ఉద్యాన విశ్వవిద్యాలయంలో అత్యాధునిక మోడల్ మార్కెటింగ్ ఇంటెలిజెన్స్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. ఈ కేంద్రం రైతులు ఎదుర్కొంటున్న అనేక కష్టాలకు పరిష్కారం చూపడమే లక్ష్యంగా పనిచేయనుంది. రాష్ట్రంలో ప్రధానంగా పంటల సాగు దశ నుంచి ఉత్పత్తులు, క్రయవిక్రయాలు, ధరల తీరుతెన్నులను ఎప్పటికప్పుడు రైతులకు తెలియజేస్తూ డిమాండ్‌కు అనుగుణమైన సాగు విధానాలను ప్రోత్సహించడం దీని ప్రధాన ఉద్దేశం. రైతులు పండించిన పంటలకు సరైన మద్దతు ధరలు దక్కకపోవడం, మార్కెట్ యార్డులు పరిమితంగా ఉండటం, కొనుగోళ్లలో జాప్యం, స్థిరమైన ధరలు లేకపోవడం వంటి తీవ్ర సమస్యలు రైతాంగాన్ని ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టివేస్తున్నాయి. తేమ, శుద్ధి వంటి కారణాలు చూపి వ్యాపారులు తక్కువ ధరలకు కొనుగోలు చేస్తుండటంతో నిల్వ, గ్రేడింగ్ సౌకర్యాలు లేక రైతులు తమ ఉత్పత్తులను హడావిడిగా విక్రయించి వెనుదిరుగుతున్నారు. ఈ సవాళ్లన్నింటికీ శాశ్వత పరిష్కారం చూపేందుకు అనువైన విధానాన్ని ఉద్యాన వర్సిటీ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఈ వ్యవస్థను ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, కృత్రిమ మేధస్సు, మెషిన్‌లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతికతతో నడిపేందుకు సుమారు రూ.50 కోట్ల వ్యయమవుతుందని అంచనా. ఈ అత్యాధునిక కేంద్రం అనేక అంశాల్లో రైతులకు తోడ్పాటునందించనుంది. జియోట్యాగింగ్ ద్వారా రాష్ట్రంలోని అన్ని పంటల భూములను ఉపగ్రహ సాంకేతికతతో మ్యాపింగ్ చేసి, ఏ ప్రాంతంలో ఏ రైతు ఏ పంట వేశారనే సమాచారాన్ని సేకరిస్తుంది. దీని ఆధారంగా పంటల

>>2



## సురేష్‌రైనా, శిఖర్‌ధావన్‌ల ఆస్తులు ఇడి జప్తు

### బెట్టింగ్ యాప్‌ల కేసులో రూ.11.14 కోట్ల ఆస్తులు సీజ్

**ముంబయి, నవంబరు 6:** భారత మాజీ క్రికెటర్లు సురేష్ రైనా, శిఖర్ ధావన్ లకు కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ షాక్ ఇచ్చింది. బెట్టింగ్ యాప్ కేసులో ఇద్దరికి చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ సైట్ వన్ ఎక్స్‌బెట్‌కుసంబంధించిన కేసులో

>>2

## త్రిబులార్ నిర్వాసితులకు

# చెల్లింపులు మొదలు

### మార్కెట్ విలువ ఆధారంగా ఖాతాలోకి మొదటివిడత పరిహారం

### రెండో విడత ఎకరాకు గరిష్టంగా రూ. 30 లక్షలు ఇచ్చే అవకాశం



**హైదరాబాద్, నవంబరు 6,ప్రభాతవార్త:** రీజినల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగంనిర్మాణంలో భూములుకోల్పోతున్న నిర్వాసితులకు పరిహారం చెల్లింపు మొదలు పెట్టారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి ఒక గేమ్ చేంజర్‌గా భావించే రీజినల్ రింగ్ రోడ్ భారత్ మాల ఫేజ్ -1లో రోడ్డు నిర్మించబోతున్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వహయాంలో రీజినల్ రింగ్‌రోడ్డు కోసం పెద్దగా శ్రద్ధ తీసుకోకపోవడంతో ఆరు శాతం భూసేకరణ మాత్రమే జరిగింది. రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి రీజినల్‌రింగ్ రోడ్డుతో జరిగే ప్రయోజనాలు ఫలితాలు అందుకోవడం కోసం శ్రద్ధ వహించడంతో సంగారెడ్డి,నర్సాపూర్,తూప్రాన్,గజ్వేల్ జగదేవ్‌పూర్, భువనగిరి, చౌటుప్పల్‌లో 98శాతం భూమి సేకరణ జరిగింది. ఉత్తరభాగంలో 161.5నిడివితో నిర్మించే రోడ్డుకు భూములు కోల్పోతున్న భూనిర్వాసితులకు పరిహారం అందించేందుకు సుమారు 6000 కోట్ల రూపాయలు అవుతుందని లెక్కగట్టారు. ఇందులో మూడువేలకోట్లు తెలంగాణ ప్రభుత్వం భారం మోయాల్సి ఉంటుంది. హెచ్‌యుడిసివో రుణం మూడువేల కోట్లు భూనిర్వాసితుల పరిహారం అందించేందుకు ప్రభుత్వం నిధులు సమకూర్చింది.రీజినల్ రింగ్ రోడ్ తొలుత నాలుగు వరుసల్లో నిర్మించాలని నిర్ణయించారు. అయితే ఇటీవల 2035 అవసరాలకు అనుగుణంగా దీనిని ఆరులేన్లకు మార్పుచేశారు. భూములు కోల్పోతున్న రైతుల వివరాలు భూమి రాశి పోర్టల్‌లో భువనగిరి కాలా మినహా ఇతర ప్రాంతాల్లో జరిగింది. రాయగిరి తదితర గ్రామాలలో భూసేకరణకు తీవ్రంగా వ్యతిరేకత రావడంతో ఇంకా అక్కడ భూసేకరణ సర్వే ఆలస్యమైంది.తుర్కపల్లి యాదగిరి, భువనగిరి, వలిగొండ చౌటుప్పల్ లో 1795 ఎకరాల భూమి సేకరణకు గతంలో గెజిట్ నోటిఫికేషన్ జారీచేశారు. తుర్కపల్లి, యాదాద్రి,వలిగొండ,చౌటుప్పల్ పరిధిలో 18 గ్రామాలలో 1288.35ఎకరాలకు పరిహారం అందించేందుకు మార్గం సుగమం అయింది.నర్సాపూర్, సంగారెడ్డి అర్బన్, జోగిపేట, తూప్రాన్, గజ్వేల్ పరిధిలోని

>>2

## ఫ్లోరిడాకు పారిపోవాల్సిందే



### క్యూబా, వెనిజులాలా న్యూయార్క్ మారిపోతుంది

### మమ్దానీ మేయర్ కావడంపై ట్రంప్ వ్యాఖ్యలు

### కమ్యూనిస్టును ఎంచుకున్న ఫలితం ప్రజలే చూస్తారని విమర్శ

5



3

## ఇది మోడీ, షాల జంగిల్ రాజ్

### బీహార్ ఎన్నికల్లో ఓటు చోరీకి బిజెపి యత్నం

### బూత్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి

### ఎన్నికల ర్యాలీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



## దానం, కడియంపై ఎలాంటి చర్యలు?

### బిఆర్ఎస్ ఫిర్యాదులపై ఇంకా రాని స్పష్టత

### తెల్లం వెంకట్రావు, సంజయ్‌పై సాగిన విచారణ

### నేడు పోచారం, అరికెపూడి గాంధీని ప్రశ్నించనున్న స్పీకర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్6:** బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చినట్లుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల విచారణ ప్రక్రియను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మళ్లీ ప్రారంభించారు. గురువారం ఇద్దరు ఎమ్మెల్యేలను విచారించారు. ఉదయం 11 గంటలకు తెల్లం వెంకట్రావ్ వర్సెస్ వివేకానంద గౌడ్ కేసు విచారణ జరుగింది. తెల్లం వెంకట్రావుపై వివేకానంద గౌడ్(బిఆర్ఎస్ ఎమ్మెల్యే) పిటిషన్ వేశారు. ఆయనను తెల్లం వెంకట్రావు అడ్వకేట్లు క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. మధ్యాహ్నం ఒంటిగంటకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ కె. సంజయ్ వర్సెస్ జగదీశ్ రెడ్డి(బిఆర్ఎస్ ఎమ్మెల్యే) కేసు విచారణ జరిగింది. సంజయ్‌పై పిటిషన్ దాఖలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని ఆయన తరఫు అడ్వకేట్లు క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. శుక్రవారం మరో ఇద్దరు ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ జరుగనుంది. ఉదయం 11 గంటలకు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి వర్సెస్ మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి కేసు విచారణ జరుగనుంది. పోచారంపై జగదీశ్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు ఆయనను పోచారం తరఫున అడ్వకేట్లు క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ వర్సెస్ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ (బిఆర్ఎస్) కేసు విచారణ జరుగనుంది. సంజయ్‌ను గాంధీ తరఫున అడ్వకేట్లు క్రాస్ ఎగ్జామినేషన్ చేయనున్నారు. 12, 13 తేదీలలో స్పీకర్ మరోసారి విచారణ చేపట్టనున్నారు. కాగా, ఎమ్మెల్యేల విచారణ సందర్భంగా గురువారం నుండి అసెంబ్లీలో ఆంక్షలు విధించారు. ఇప్పటికే తొలి దశలో ఫిరాయింపు ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, కాలె యాదయ్య, గూడెం మహిపాల్‌రెడ్డికి సంబంధించిన క్రాస్ ఎగ్జామినేషన్ ప్రక్రియ పూర్తయింది. అసెంబ్లీ స్పీకర్

>>2



## మార్చి 25 నుంచి టెన్త్ పరీక్షలు

### త్వరలో షెడ్యూలు జారీ

**హైదరాబాద్, ప్రభాతవార్త, నవంబరు 6:** తెలంగాణ రాష్ట్రంలో 10వ తరగతి వార్షిక పరీక్షలు వచ్చే ఏడాది మార్చి 25 నుంచి ప్రారంభించే అవకాశం ఉంది.ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌పై పాఠశాల విద్య శాఖ, ప్రభుత్వ పరీక్షల విభాగం డైరక్టరేట్ కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షలను మార్చి 16 నుంచి ప్రారంభిస్తే ఎలా ఉంటుందని అధికారులు భావించినప్పటికీ.. పరీక్షలు ప్రారంభించినఅనంతరం మూడు రోజుల తరువాత వరుసగా నాలుగురోజులపాటు

>>2

## బీహార్‌లో తొలి విడత

# ప్రశాంతం

### చెదురుమదురు ఘటనల మధ్య

### తొలివిడత 64.66% పోలింగ్

### లఖిసరాయ్‌లో డి.సిఎం కాన్వాయ్‌పై దాడి

### కొన్ని చోట్ల పోలింగ్ బహిష్కరణ ఫిర్యాదులు



గురువారం పాట్నాలో ఓటువేసేందుకు క్యూలో ఉన్న ఓటర్లు

**పాట్నా, నవంబరు 6:** బీహార్ తొలిదశ ఎన్నికల్లో రికార్డుస్థాయి పోలింగ్ నమోదయింది. మొదటి విడతగా జరిగిన 121 నియోజకవర్గాలపోలింగ్‌లో గురువారం 64.66శాతం నమోదయింది. అంతకుముందు బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు 2000వ సంవత్సరంలో మాత్రమే 62.57శాతంగా పోలింగ్‌వస్తే ఈసారి ఆ గణాంకాలను కూడా అధిగమించి పోలింగ్‌నమోదయింది ఒకదశలో 1998లో కూడా ఒకసారి 64.6శాతం నమోదయింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ ఈసందర్భంగా ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. భారీ సంఖ్యలో పోలింగ్‌కు హాజరయి తమ ఓటుహక్కు వినియోగించుకోవాలన్న బాధ్యతతోవచ్చారని ఆయన ప్రశంసించారు. ఓటర్ల జాబితాలోనిర్వహించిన ప్రత్యేక రివిజన్ కారణంగానే ఈ పోలింగ్‌పెరిగిందని చెపుతున్నారు. ఎన్నికలకు ముందు 47 లక్షల ఓటర్లను తొలగించిన సంగతి తెలిసిందే. సర్‌కుముందు 7.89 కోట్లు ఉంటే రివిజన్ తర్వాత 7.42 కోట్లు వచ్చాయి. తొలివిడత ఎన్నికల్లో ఎన్డీయే కూటమినుంచి జెడియు 57స్థానాలు, బిజెపి 48 స్థానాలు, ఎల్జేపీ 14, ఆర్ఎల్‌పీ రెండు స్థానాల్లోపోటీచేస్తోంది. ఇక మహాఘటబంధన్ నుంచి ఆర్జేడి 73 స్థానాలు, కాంగ్రెస్ 24, సిపిఐఎంఎల్ 14 మంది అభ్యర్థులు పోటీచేసారు. ప్రశాంత్‌కిశోర్ స్థాపించిన జనసురాజ్‌పార్టీనుంచి 119మంది పోటీలో ఉన్నారు. తొలిదశలో ఆర్జేడినేత తేజస్వియాదవ్, జనశక్తి జనతాదళ్‌నేత లాల్లూ యాదవ్ పెద్దకుమారుడు తేజ్‌ప్రతాప్ యాదవ్, ఉప ముఖ్యమంత్రి బిజెపినేత సామ్రాట్ చౌదరి తదితరులున్నారు. తొలివిడతలో 3.75 కోట్లమంది ఓటుహక్కు వినియోగించుకోగా మొత్తం 1314 మంది అభ్యర్థులు బరిలోనిలిచారు. మొత్తం 45,341

>>2



గురువారం న్యూఢిల్లీలో వరల్డ్ కప్‌తో రాష్ట్రపతి ముర్ము, క్రికెట్ మహిళల జట్టు సభ్యులు

## బాచుపల్లి తెలుగు వర్సిటీలో ఉరి వేసుకొని విద్యార్థి ఆత్మహత్య

**హైదరాబాద్ (బాచుపల్లి), నవంబర్ 6, ప్రభాతవార్త:** బాచుపల్లి తెలుగు యూనివర్సిటీలో గురువారం సాయంత్రం బ్యాచిలర్స్ ఆఫ్ డిజైనింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థి పరశురాం (22) తాను ఉంటున్న వసతి గృహంలో తాడుతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అయితే పరశురాం ఆత్మహత్యకు కారణాలను తోటి విద్యార్థులు, అధ్యాపకులు చెప్పలేకపోతున్నారు. జరిగిన విషయమై కళాశాలలోని వసతి గృహంలో విద్యార్థులు భయభ్రాంతులకు గురయ్యారు. ఈ సంఘటన సమాచారం అందుకున్న బాచుపల్లి పోలీసులు తెలుగు యూనివర్సిటీ వసతిగృహంలోని సంఘటన స్థలాన్ని సందర్శించి మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం పరశురాం స్నేహితులు, హాస్టల్స్ సిబ్బంది, వసతి గృహం సిబ్బందిని వివరాలు అడిగి నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి పరశురాం బంధువులకు సమాచారాన్ని చేరవేశారు. అయితే విద్యార్థి పరుశురాం ఆత్మహత్య చేసుకోవడానికి కారణాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఈ మేరకు బాచుపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కేబినెట్ భేటీ 12కు వాయిదా

>> స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు అమల్లో ఉన్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేస్తున్నట్టు గత కేబినెట్ సమావేశం సందర్భంగా ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు గవర్నర్ ఆమోదం కోసం ఆర్డినెన్స్ ఫైల్‌ను రాజ్‌భవన్‌కు పంపగా, గవర్నర్ కూడా ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేతకు సంబంధించి ఆర్డినెన్స్ జారీకి ఆమోదించారు. దీనికి సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనుంది.

## చెల్లింపులు మొదలు

>> భూనిర్వాసితులకు పరిహారం పంపిణీ కావడంతో రైతులు తమ ఖాతాలను చూసుకుంటున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారమే డబ్బులు జమ అవుతున్నాయని అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వం వ్యవసాయభూమికి ఎకరాలు ప్రాతిపదికన, ఇళ్ళ స్థలాలకు గజం ప్రాతిపదికన నష్టపరిహారం అందించబోతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో గజంకు ఎనిమిది వందలు ఇంటి స్థలంకు పట్టణ ప్రాంతంలో 10వేలు గజం ఇచ్చేలా ఒక నిర్ణయానికి వచ్చారు. వ్యవ సాయభూమికి ఎకరాకు రూ.3లక్షల 37వేల నుంచి 20లక్షల వరకు స్థానిక రేటును బట్టి నిర్ణయించారు.నర్సాపూర్, సంగారెడ్డి అర్బన్, జోగిపేట, తూప్రాన్, గజ్వేల్ పరిధిలోని భూనిర్వాసితులకు పరిహారం మొదటి విడత పరిహారానికి రెండింతలు పెంచి రెండో విడతలో తుది మొత్తాన్ని జిల్లా కలెక్టర్ ఖరారు చేస్తారు. నిర్వాసితుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యాక భూముల దస్తావేజులను సేకరిస్తారు. ప్రస్తుతం నిర్వాసితుల ఖాతాల్లో ఎకరాకు రూ.14 నుంచి రూ.16 లక్షల వరకు భూముల మార్కెట్ విలువ ఆధారంగా డబ్బులు జమ చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆర్బిట్రేషన్ దరఖాస్తులు కలెక్టర్ ఆమోదానికి పంపాక అక్కడి నుచి రెండో విడతలో ఎకరాకు రూ.30 లక్షల వరకు, అందజేసే అవకాశాలున్నాయి.ఉత్తర భాగం నిర్మాణానికి కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ నుంచి అనుమతులు రావడంతో అధికారులు గ్రామాల వారీగా అవార్డులు పాస్ చేశారు. దీంతో పరిహారం డబ్బుల పంపిణీకి ఎన్ హెచ్ఎఐకి మార్గం సుగమం అయింది. చౌటుప్పల్, భువనగిరి, జగదేవపూర్, గజ్వేల్, తూప్రాన్, నర్సాపూర్, సంగారెడ్డి కంది వరకు 161.5 కి.మీ.నిడివితో రోడ్డు నిర్మిస్తారు. నాలుగు ప్యాకేజీల్లో రూ.5557.02 కోట్ల వ్యయం చేయనున్నారు. మొత్తం రోడ్డు నిర్మాణానికి ఎన్హెచ్ఎఐ టెండర్లు సైతం పిలిచింది. మరోవైపు పరిహారం పంపిణీ చేస్తుండటంతో ట్రిపుల్ ఆర్ పనులు వేగంగా సాగే అవకాశముంది. గతనెలలో అవార్డుల జారీ ప్రారంభించారు. రైతులు, వారి ఆధీనంలో ఉన్న భూముల వివరాలను అధికారులు సేకరించారు. ఆర్బిట్రేషన్ దరఖాస్తులను తీసుకుని కలెక్టర్‌కు పంపారు. ఇదంతా పూర్తి కావడంతో పరిహారం డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు.

## సర్వేలు నమ్మం

>> సంక్షోభంలో ఉన్నాయనిబీఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ వెనుకబాటుకు గురైంది.కాంగ్రెస్ పార్టీ చెప్పిన 6 గ్యారంటీల గురించి ఎక్కడా ప్రస్తావించటం లేదని .వ్యక్తిగత విమర్శలకే రేవంత్‌రెడ్డి పరిమితమయ్యాడని విమర్శించారు. కేవలం మజ్లీస్ మెప్పు పొందడం కోసం మాత్రమే పని చేస్తున్నారన్నారు.బీఆర్ఎస్ వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినట్టు చెబుతోందని కానీ అభివృద్ధి ఎక్కడుంది? సమాధానం చెప్పాలన్నారు. గ్రామ, మండల స్థాయి అభివృద్ధి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కనిపించడం లేదని కిషన్‌రెడ్డి విమర్శించారు. .కాంగ్రెస్ 2024 డిసెంబర్ లోపు 6 గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పి మాట తప్పిందని .జాబ్ క్యాలెండర్ ఎక్క?మహిళలకు ఇస్తామన్న రూ.2,500 సహాయం ఎక్కడ?పావుల వడ్డీ రుణాలు, తులం బంగారం హామీ ఎక్కడ మాయమైంది?నిరుద్యోగులకు ఇస్తామన్న రూ.4,000 నిరుద్యోగ భృతి ఏమైంది?ఈ ప్రశ్నలకు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. కొత్త పెన్షన్లు ఎందుకు ఇవ్వడం లేదు?పెన్షన్‌ను రూ.4,000కు పెంచుతామని చెప్పిన హామీ ఏమైంది?అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ అభివృద్ధికి బీజేపీ ఒక్కటే ప్రత్యామ్నాయమని..కాంగ్రెస్ పార్టీ ఓడిపోతే సన్న బియ్యం రావు అంటూ ఓటర్లను భయపెట్టడం ఎంతవరకు సమంజసమో తెలంగాణ ముఖ్యమంత్రి ఆలోచించాలని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

## కడియంపై ఎలాంటిచర్యలు?

>> గడ్డం ప్రసాద్‌కుమార్ ఇప్పటి వరకు ఎనిమిది మంది ఫిరాయింపు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చి విచారణ ప్రక్రియను ప్రారంభించారు. అయితే, కీలకమైన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి సంబంధించి బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్య తీసుకోలేదు. వారికి స్పీకర్ నోటీసులు ఇచ్చారా? వారు సమాధానాలు ఇచ్చారా? లేదా? అన్నదానిపైనా స్పష్టత లేదు.

## ఆస్తులు ఇడి జప్తు

>> మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ధావన్‌కు చెందిన రూ.4.5 కోట్ల విలువైన స్థిరాస్తిని, రూ.6.64 కోట్ల విలువైన రైనా మ్యూచువల్ ఫండ్స్‌ను జప్తు చేసేందుకు ఈడీ ఉత్తర్వు జారీ చేసింది. బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో మాజీ క్రికెటర్లు సురేష్ రైనా, శిఖర్ ధావన్‌లను ఇటీవల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ప్రశ్నించింది. దర్యాప్తు సమయంలో వారి వాంగ్మూలాలు నమోదు చేసింది. అక్రమ బెట్టింగ్ యాప్‌లకు సంబంధించిన పలు కేసులను ఈడీ ప్రస్తుతం దర్యాప్తు చేస్తున్నది. ఇలాంటి బెట్టింగ్ యాప్స్ చట్టవిరుద్ధం మాత్ర మే కాకుండా పెద్ద ఎత్తున మనీలాండరింగ్‌కు దోహదపడతాయని కేంద్ర దర్యాప్తు సంస్థ భావిస్తున్నది. ఈ యాప్‌లో లక్షలాది మంది వ్యక్తులు, పెట్టుబడిదారులను రూ.కోట్లు మోసం చేశాయని, పెద్ద మొత్తంలో పన్ను ఎగవేస్తున్నట్లుగా ఆరోపణలున్నాయి. బెట్టింగ్స్ యాప్స్‌కు మద్దతుగా పలువురు ప్రముఖ సినీతారలు, క్రికెటర్లు ప్రచారం నిర్వహించిన విషయం తెలిసిందే. బెట్టింగ్‌ను ప్రోత్స హిం చేలా ఇద్దరుమాజీ క్రికెటర్లతో ఎండార్స్‌మెంట్ ఒప్పందాలు కుదుర్చు కున్నట్లుగా ఈడీ దర్యాప్తులో తేలింది. ఈ ఇద్దరితో పాటు ఇదే బెట్టింగ్ యాప్స్ వ్యవ హారంలో గతంలో మాజీ క్రికెటర్లు యువరాజ్‌సింగ్,రాబిన్ ఉత ప్ప, నటీనటులు సోనుసూద్, ఊర్వశి రౌతే లా, మిమి చక్రవర్తి, అంకుష్ హజ్రాతో పాటు పలువురిని ప్రశ్నించిన విషయం తెలిసిందే.

## 3 రోజులు అప్రమత్తం

>> వదులుతూ మనల్ని బీఆర్ఎస్ సోషల్ మీడియా గందరగోళానికి గురి చేస్తుందని.. దీనిపై అంతా అప్రమత్తంగా ఉంటూ.. ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని ఆదేశాలు జారీ చేశారు. మనకు మిగిలింది మూడు రోజులే అని... మంత్రులు నాయకులు జాగ్రత్తలు పాటించి గంటకోసారి కౌంటర్ ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇదిలా ఉంటే.. జూబ్లీహిల్స్ ఉప ఉన్నికలు హీట్ పెంచుతున్నాయి. గెలుపు కోసం అధికార కాంగ్రెస్, విపక్ష బీఆర్ఎస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ చాలా శ్రమి స్తున్నాయి. మూడు పార్టీలు సర్వ శక్తులను ఒడ్డి ప్రచారం చేస్తున్నాయి. పోలింగ్‌కు కేవలం మూడు రోజుల వ్యవధి మాత్రమే మిగిలి ఉండడంతో ప్రచారంతో హోరెత్తిస్తున్నాయి. సిట్టింగ్ సీటును ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోరాదని బీఆర్ఎస్, ఉప ఎన్నికలో విజయం సాధించడం ద్వారా బీఆర్ఎస్, బీజేపీని దెబ్బకొట్టాలని సీఎం రేవంత్ రెడ్డి, సొంత పార్లమెంట్ నియోజకవర్గంలోని అసెంబ్లీ సెగ్మెంట్ కు జరుగుతున్న బై పోల్లో గెలిచి సత్తా చాటాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. ఇలా మూడు పార్టీల నేతలు ఎవరికి వారే తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. నవంబర్ 11న పోలింగ్ జరుగనుంది.

### వారం - వర్జ్యం

07-11-2025, శుక్రవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, కృష్ణ పక్షం
విదియ ఉ.11.07
రోహిణి రా.12.35, విశాఖ కార్తె
వర్జ్యం : తె.5.37-7.03
దు.ఉ.8.26-9.12, 2) మ.12.15-1.01
శుభసమయం : ఉ.5.30-6.30
రాహుకాలం - ఉ.10.30-12.00

### వార్తాఫలం

**మేషం:** ముఖ్యమైన వ్యవహారాలు సాఫీగా పూర్తి చేస్తారు. కొత్త పెట్టుబడులకు అనుకూల సమయం. ఆస్తి తగాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**వృషభం:** అందరిలోనూ ప్రత్యేక గుర్తింపు పొందుతారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**మిథునం:** రాజకీయ, పారిశ్రామిక రంగాల లోని వారికి అన్ని విధాలా ప్రోత్సాహం లభిస్తుంది. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**కర్కాటకం :** ఆస్తి వివాదాలు పరిష్కార మవుతాయి. మానసిక ప్రశాంతత పొందుతారు. ఇంటాబయటా మీదే పైచేయిగా ఉంటుంది.

**సింహం:** ఆరోగ్యం, వాహనాల విషయాలలో మెలుకువ పాటించండి. సన్నిహితుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు.

**కన్య:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. కోప తాపాలకు దూరంగా వుండండి. రాజకీయరంగాల లోని వారికి యోగ దాయకమైన కాలం.

**తుల :** కొన్ని అవకాశాలు లభిస్తాయి. వాటిని సద్విని యోగం చేసుకోండి. శ్రమకు తగిన ఫలితం ఉండదు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**వృశ్చికం:** పాత మిత్రులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు. వాహన సౌఖ్యం.ఆస్తి విషయంలో నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**ధనుస్సు:** దూరపు బంధువుల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. హోదాలు, ఉన్నత పదవుల్లో ఉన్నవారితో పరిచయాలు.

**మకరం:** ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఋణాలు తీరి ఉరటచెందుతారు. బంధువుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు.

**కుంభం:** భూములకు సంబంధించిన విషయా లలో నూతన నిప్పందాలు కుదురుతాయి. ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తిచేస్తారు.

**మీనం :** పదవులు, హోదాలు లభిస్తాయి. పొదుపు పథకాలు అవలంభిస్తారు. సంఘసేవా కార్య క్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## రైతు సంక్షేమానికి మార్కెటింగ్ ఇంటెలిజెన్స్ కేంద్రం

>> విస్తీర్ణం, దిగుబడుల విశ్లేషణ జరుగుతుంది. ఉపగ్రహ చిత్రాల ఆధారంగా వాతావరణ స్థితిగతులను విశ్లేషించి, వ్యవసాయ శాఖకు ముందస్తు సమాచారం అందిస్తారు. దీని ఆధారంగా పంటల క్యాలెండర్ రూపకల్పనకు సూచనలు చేస్తారు. తద్వారా విత్తనాల పంపిణీ, ఎరువుల లభ్యత, పంట కోత సమయాలు, తెగుళ్ల నివారణ వంటి అంశాలపై రైతులకు సకాలంలో మార్గనిర్దేశం చేయవచ్చు. పంట కోతల అనంతరం నిల్వ సదుపాయాలు, గ్రేడింగ్, ధరల వంటి కీలక సమాచారాన్ని కూడా ఈ కేంద్రం అందిస్తుంది.అంతేకాక వివిధ రాష్ట్రాలు, దేశాలు, విదేశాల్లో ఆయా ఉత్పత్తుల లభ్యత, సరఫరా, డిమాండ్‌ను ఎప్పటికప్పుడు అంచనా వేస్తారు. అదే సమయంలో రాష్ట్రంలోని అన్ని మార్కెట్ యార్డులు, రైతు బజార్లను ఈ ఇంటెలిజెన్స్ కేంద్రానికి అనుసంధానం చేస్తారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సహాయంతో గత పదేళ్ల ధరలతో సహా, ప్రస్తుత మార్కెట్ తీరుతెన్నులు, ధరల అంచనాను కలిగి ఉన్న సమగ్రమైన డేటాబ్యాంక్‌ను నిర్వహిస్తారు. మార్కెట్ యార్డులతో పాటు ఇనామ్, స్థానిక వ్యాపారుల ధరల సమాచారం కూడా ఇందులో నమోదవుతుంది. పంటల ధరలు, మార్కెటింగ్ వనరులపై స్థానిక భాషలో డిజిటల్ సమాచారాన్ని మొబైల్ యాప్‌లు, వాట్సప్ గ్రూపులు వంటి సాధనాల ద్వారా రైతులకు ఎప్పటికప్పుడు చేరవేస్తారు. వినియోగదారులు, కొనుగోలు ఏజెన్సీల ప్రాధాన్యతలు, నాణ్యతా ప్రమాణాలపై సర్వేలు నిర్వహించి డిమాండ్‌కు అనుగుణంగా రైతులను సన్నద్ధం చేస్తారు. ఈ కేంద్రం సంస్థాగత కొనుగోలుదారులతో సమన్వయం చేసుకుని, డిజిటల్ వేదికలు, వర్క్‌షాప్‌ల ద్వారా రైతులకు నేరుగా అనుసంధానత కల్పిస్తుంది.

## 'జూబ్లీ' ఉప ఎన్నికలో ఫోటో ఐడి తప్పనిసరి: సిఇఒ సుదర్శన్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్6:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఈనెల 11న జరగబోయే ఉపఎన్నికలో ఓటు వేయడానికి వచ్చే ప్రతి ఓటరు తప్పనిసరిగా ఫోటో గుర్తింపు కార్డు తీసుకురావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం, ప్రతి ఓటరు పోలింగ్ కేంద్రంలో ఓటు వేయడానికి ముందు తమ ఓటరు ఫోటో ఐడీ కార్డు(ఎపిక్) చూపించాలని అన్నారు. ఎపిక్ కార్డు లేని వారు 12 ఫోటోలు గుర్తింపు పత్రాలు.. ఆధార్ కార్డు, ఎంఎన్ఆర్ఇజిఎ ఉద్యోగ కార్డు, బ్యాంకు లేదా పోస్టాఫీస్ జారీ చేసిన ఫోటో ఉన్న పాస్‌బుక్, హెల్త్ ఇన్సూరెన్స్ స్మార్ట్ కార్డు (ఆయుష్మాన్ భారత్ కార్డు), డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డు, నేషనల్ పాప్యులేషన్ రిజిస్టర్ (ఎన్‌పిఆర్) కింద జారీ చేసిన స్మార్ట్ కార్డు, పాస్‌పోర్టు, ఫొటోతో ఉన్న పెన్షన్ పత్రం, ప్రభుత్వ, పిఎస్‌యు లేదా పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు జారీ చేసిన ఉద్యోగి గుర్తింపు కార్డు, ఎంపిలు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిల అధికార గుర్తింపు కార్డు, సామాజిక న్యాయశాఖ జారీ చేసిన వికలాంగుల యూనిక్ ఐడీ(యుడిఐడి) కార్డు, విదేశీ ఓటర్లు తమ భారత పాస్‌పోర్టులలో ఏదైనా ఒకటి చూపించవచ్చని తెలిపారు. ఓటరు సమాచారం స్లిప్‌లు పోలింగ్‌కు కనీసం ఐదు రోజుల ముందుగానే పంపిణీ చేస్తారని, అయితే అవి గుర్తింపు పత్రాలుగా ఉపయోగించరాదని వివరించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఓటర్లు తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో ధృవీకరించుకుని, చెల్లుబాటు అయ్యే ఫోటో ఐడీతో పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఈనెల 11న బాధ్యతగా తమ ఓటు వేయాలని సిఇఒ సుదర్శన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

## బియ్యాన్ని తరలించడానికి రూ.75వేలు లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టుబడిన అధికారి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్6:** ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) బియ్యాన్ని గోదాము నుండి ఆసిఫాబాద్‌లోని పౌర సరఫరాల గోదాముకు తరలించడానికి అనుమతి ఇవ్వడానికి రూ. 75,000 లంచం తీసుకుంటున్న పౌర సరఫరాల అధికారిని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు పట్టుకున్నారు.ఆసిఫాబాద్ జిల్లా పౌర సరఫరాల కార్యాలయ మేనేజర్ గురుబెల్లి వెంకటనర్సింహారావు, పీఏ (పొరుగు సేవల ఉద్యోగి) కొత్తగొల్ల మణికాంత్‌ను ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. పీడీఎస్ బియ్యాన్ని తన గోదాము నుండి ఆసిఫాబాద్‌లోని పౌర సరఫరాల గోదాముకు తరలించేందుకు అధికారులు తన నుండి రూ. 75,000 లంచం డిమాండ్ చేస్తున్నారని బాధితుడు ఒకరు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఏసీబీ అధికారులు వ్యూహం పన్ని వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

## కోర్టు తీర్పుతో కొలువులు కోల్పోయిన 45 మంది ప్రొఫెసర్లు


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్6:** తెలంగాణ యూనివర్సిటీలో 2012 నాటి నియామకాలు చెల్లవని హైకోర్టు తన తుది తీర్పులో స్పష్టం చేసింది. 2012లో జారీ చేసిన నోటిఫికేషన్‌పై తెలంగాణ హైకోర్టు విచారణ జరిపి.. ఈ తీర్పును వెలువరించింది. ఈ తాజా తీర్పు కారణంగా 45 మంది ప్రొఫెసర్లు.. తమ ఉద్యోగాలను కోల్పోయినట్లు అవుతుంది. అయితే కొత్త నోటిఫికేషన్లు జారీ చేసుకోవచ్చంటూ తెలంగాణ యూనివర్సిటీకి ఈ సందర్భంగా హైకోర్టు స్పష్టం చేసింది. 2012లో 91 పోస్టులకు తెలంగాణ యూనివర్సిటీ నోటిఫికేషన్ విడుదల చేసింది. 2012లో విడుదలైన సదరు నోటిఫికేషన్‌లో చేర్చాల్సిన పోస్టులు చేర్చక పోవడం.. అలాగే చేర్చకూడని పోస్టులు చేర్చారంటూ పలువురు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో దాఖలపై పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు సుదీర్ఘ విచారణ చేపట్టింది. గురువారం తన తుది తీర్పును హైకోర్టు వెలువరించింది. మరోవైపు.. సబ్జెక్టుల రోస్టర్ పాయింట్లు మారిపోయాయని ఈ సందర్భంగా హైకోర్టు దృష్టికి పిటిషనర్లు తీసుకు వెళ్లారు.

## వెండి, బంగారుబల్లుల తాపడాలు మార్పు

### దర్యాప్తు చేపట్టిన పోలీసులు!

**కంచి, (తమిళనాడు),నవంబరు 6:** తమిళనాడులోని 108 దివ్యక్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందిన కంచి వరదరాజ పెరుమాళ్ ఆలయం తీవ్ర వివాదంలో చిక్కుకుంది. భక్తులంతా అత్యంత పవిత్రమైనవిగా భావించే బంగారు, వెండి బల్లుల విగ్రహాల తాపడాలను మార్చినట్లు ఆరోపణలు రావడంతో ఈ వ్యవహారంపై ఆలయ అధికారులు, సిబ్బందిపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం ఆలయంలో పునరుద్ధరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో.. శ్రీరంగానికి చెందిన రంగరాజ నరసింహ అనే భక్తుడు ఈ మార్పిడిపై ఫిర్యాదు చేశారు. పురాతన బల్లుల తాపడాలను తొలగించి వాటి స్థానంలో కొత్త తాపడాలను అమర్చారని ఆరోపించారు. పురావస్తు, చారిత్రక విలువ కలిగిన ఈ విగ్రహాల విషయంలో జరిగిన అవకతవకలపై విగ్రహాల అక్రమ తరలింపు నిషేధ విభాగం పోలీసులు దృష్టి సారించారు. ఫిర్యాదు అందిన వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. ముఖ్యంగా ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈఓ) రాజ్యలక్ష్మిని పోలీసులు 8 గంటల పాటు విచారించారు. విగ్రహాల పునరుద్ధరణ పనుల వివరాలు, తాపడాల మార్పు గురించి ఆమె నుంచి సమాచారం సేకరించారు. అంతేకాకుండా ఆలయంలోని ఇతర కీలక సిబ్బందిని కూడా పోలీసులు ప్రశ్నించారు. ఈ కేసులో విచారణ కొనసాగుతోంది. అవసరమైనప్పుడు మళ్లీ విచారణకు రావాలని ఈవో, సిబ్బందిని ఆదేశించినట్లు తెలుస్తోంది.మకంచి వరదరాజస్వామి ఆలయంలోని బంగారు, వెండి బల్లులకు భక్తుల దృష్టిలో ఎంతో విశిష్టత ఉంది. ఈ బల్లులను తాకితే దోష నివారణ జరుగుతుందని భక్తులు బలంగా నమ్ముతారు. దీని వెనుక ఒక ఆసక్తికరమైన పురాణ గాథ కూడా ఉంది. గౌతమ మహర్షి వద్ద ఉన్న ఇద్దరు శిష్యులు అజాగ్రత్తగా కుండలో పడిన బల్లిని గమనించకుండా నీరు తెచ్చినందుకు, మహర్షి వారిని బల్లులుగా మారిపొమ్మని శపించారు. శాప విముక్తి కోసం ప్రార్థించగా వరదరాజ పెరుమాళ్ ఆలయంలోనే వారికి విముక్తి లభిస్తుందని మహర్షి ఉపశమనం చెప్పారు. బల్లుల రూపంలో స్వామిని ప్రార్థించిన వారికి కొన్నాళ్లకు మోక్షం లభించింది. మోక్షం పొందే సమయంలో వారి శరీరాలు సూర్యచంద్రుల సాక్షిగా అంటే బంగారం, వెండి బల్లుల బొమ్మలుగా మారాయి. ఆలయానికి వచ్చే భక్తులు ఆ బల్లులను తాకితే.. వారి దోషాలు తొలగిపోతాయని గౌతమ మహర్షి ఆదేశించినట్లు స్థల పురాణం చెబుతోంది.



గురువారం బఖ్తియార్పూర్‌లో సిఎం నితీష్, పాట్నాలో మాజీ సిఎంలు లాలూ, రబ్రీ దేవి, ఆర్జేడి సీనియర్ నేత తేజస్వీ యాదవ్ ఓటు వేసిన అనంతరం సిరాగుర్తును చూపిస్తున్న దృశ్యం

## బీహార్‌లో తొలి విడత ప్రశాంతం

>> పోలింగ్‌కేంద్రాల్లో తొలివిడత పోలింగ్‌ఝరిగింది. వీటిలో 36,733 గ్రామీణ ప్రాంతాల్లోనే ఉన్నాయి.

**చెదురుమదురు సంఘటనలు..**

డిప్యూటి సీఎం విజయ్‌కుమార్ సిన్హా పోటీచేస్తున్న లఖిసరాయ్ నియోజకవర్గంలో ఆయన కాన్వాయ్‌పై రాళ్లువిసిరారు. పేడ, ఇతర వ్యర్థాలను విసిరివేయడంతో దుండగులను కట్టడిచేసేందుకు పోలీసులు స్వల్ప లాఠీఛార్జిచేసారు. లఖిసరాయ్‌తోపాటు సారన్‌లలో కూడా కొద్దిపాటి ఘర్షణలు జరిగాయి.లఖిసరాయ్‌లోని పోలింగ్ బూత్‌లను ఆక్రమించుకునేందుకు ఆర్జేడి,కాంగ్రెస్ స్థానికనేతలే కుట్రలుచేసారని, అందుకనే తన కాన్వాయ్‌ను అడ్డుకున్నారని ఆరోపించారు. తొలివిడతకు సంబంధించి 143 ఫిర్యాదులు రాగా వాటిని సత్వరమే పరిష్కరించామని సిఇఒ వినోద్‌సింగ్ గునియాల్ తెలిపారు. మొదటి విడతపోలింగ్‌లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని తెలిపారు. కొన్ని స్టేషన్లలో పోలింగ్ బాయ్‌కాట్ ఫిర్యాదులు వచ్చాయని, బ్రహ్మపూర్ స్థానంలోని 56వ కేంద్రం, బుక్సర్‌జిల్లాలో165,166 కేంద్రాల్లోను జరిగితే వాటిని సర్దుబాటుచేసామని తెలిపారు. ఇక 1,2,5 కేంద్రాలు లఖిసరాయ్‌సమీపంలోని సూర్యాగ్రహ ప్రాంతంలో బహిష్కరించగా వెంటనే స్థానికులతో మాట్లాడి చర్యలు తీసుకున్నామని గునియాల్ తెలిపారు.

## టెన్త్ పరీక్షలు

>> సెలవులు రానున్నాయి. మార్చి 16న పరీక్షలు ప్రారంభిస్తే.. మార్చి 17, 18న పరీక్షలను నిర్వహించిన తరువాత మార్చి 19న ఉగాది పండుగ ఉంది.. ఆ తరువాత మార్చి 20న రంజాన్ వచ్చింది. మార్చి 21న రంజాన్ తరువాత రోజు కావడంతో సాధారణంగా సెలవు ఉంటుంది. మార్చి 22 ఆదివారం వస్తుంది. కాబట్టి పరీక్షలను ప్రారంభించిన తరువాత మధ్యలో వరుసగా నాలుగు రోజులపాటు సెలవులు వస్తే విద్యార్థులు పరీక్షలపై ఏకాగ్రతను కోల్పోతారనే అభిప్రాయం వ్యక్తమైనట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో మార్చి 23 నుంచి పరీక్షలను ప్రారంభిస్తే వరుసగా పరీక్షలను నిర్వహించాల్సి వస్తుంది. కానీ సాధారణంగా 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమైన తరువాత ఇంగ్లీష్ పరీక్షకు సెలవు వచ్చేలాగా చాలా కాలం నుంచి పరీక్షల టైమ్ టేబుల్‌ను సిద్ధం చేస్తున్నారు. అయితే మార్చి 23 నుంచి ప్రారంభిస్తే వరుసగా నాలుగు రోజులపాటు పరీక్షలను కొనసాగించాల్సి వస్తోంది. అంటే ఇంగ్లీష్‌తోపాటు, గణితం పరీక్షకు కూడా సెలవులు లేకుండానే కొనసాగించాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో పరీక్షలను మార్చి 25 నుంచి ప్రారంభిస్తే రెండు పరీక్షలు జరిగిన తరువాత ఇంగ్లీష్ పరీక్షకు శ్రీరామనవమి పండుగ సెలవు రానుంది. ఆ తరువాత ఇంగ్లీష్ పరీక్ష తరువాత ఆదివారం రానుంది. దీంతో గణితం పరీక్షకి కూడా ఒకరోజు సెలవు వచ్చే అవకాశం ఉంటుంది. కాబట్టి మార్చి 25 నుంచి 10వ తరగతి వార్షిక పరీక్షలను ప్రారంభించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. గత ఏడాదిలో మార్చి 21 నుంచి పరీక్షలను ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది వార్షిక పరీక్షలు మార్చి 25 నుంచి ప్రారంభించే అవకాశం లేకపోతే మార్చి 16 నుంచే ప్రారంభించే అవకాశం ఉంటుంది. అదీకాకపోతే మార్చి 23 నుంచి పరీక్షలను ప్రారంభించే అవకాశం లేకపోలేదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఎస్ఎస్‌సి వార్షిక పరీక్షల షెడ్యూల్‌కి ఉగాది, రంజాన్, శ్రీరామనవమి పండుగలు జరుపుకునే తేదిలపై ఆధారపడి ఉంది. ఆ పండగుల తేదిలు ఫైనల్ అయితే.. వాటినిబట్టి 10వ తరగతి వార్షిక పరీక్షల షెడ్యూల్ ఖరారు కానుంది. రాష్ట్రంలో ప్రతి ఏడాది ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులు కలిపి సుమారు 5 లక్షల నుంచి 5.20 లక్షల మంది 10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరవుతున్నారు.

## జూబ్లీహిల్స్‌లో బలగాలను దించండి

### కేంద్ర ఇసికి బిఆర్ఎస్ విజ్ఞప్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,నవంబర్6:** కాంగ్రెస్, మజ్లిస్ పార్టీలు కలిసి అల్లర్లు సృష్టించి రిగ్గింగ్‌కు పాల్పడే అవకాశం ఉన్నందున కేంద్ర బలగాలను దించాలని బీఆర్ఎస్ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఢిల్లీలోని సీఈసీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన రాజ్యసభ ఎంపీలు ఫిర్యాదు చేశారు. తెలంగాణలో హోంమంత్రిత్వ శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్ద ఉన్నందున, పోలీసులు ఎన్నికలలో పారదర్శకంగా వ్యవహరిస్తారనే నమ్మకం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. సిఎం, మంత్రులు ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని కూడా సీఈసీకి ఫిర్యాదు చేసింది. పోలింగ్ రోజున మజ్లిస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు అధికార పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కోసం ఓట్ల రిగ్గింగ్, దొంగ ఓట్లకు పాల్పడే అవకాశం ఉందని ఫిర్యాదులో ఆందోళన వ్యక్తం చేసింది. పోలింగ్ కేంద్రాల్లో రిగ్గింగ్‌కు పాల్పడే అవకాశం ఉన్నందున ప్రతి పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని, తక్షణమే కేంద్ర బలగాలను నియమించాలని కోరింది.


తెలంగాణ ప్రభుత్వం
ఫారం-7

భూసేకరణ అధికారి మరియు రెవిన్యూ డివిజనల్ అధికారి ఖమ్మం వారి రూఢీ ప్రకటన
(చూడుము సబ్ రూల్ 1 రూల్-25, సెక్షన్-19(1) చట్టము-30/2013)

District Gazette No. A3/48/2025 తేది: 30.10.2025
కలెక్టర్ ఫైల్ నెం.ఞ1/1027/2018 తేది: 29.10.2025
భూ.సే అధికారి ఫైల్ నెం. సి1/4690/2025 తేది: 27.10.2025

తెలంగాణ ప్రభుత్వం/జిల్లా కలెక్టర్ & జిల్లా మెజిస్ట్రేట్, ఖమ్మం ఆదేశానుసారం ఖమ్మం జిల్లా, ఖమ్మం (అర్బన్) మండలంలో బుర్హాన్ పురం గ్రామములో గల విస్తీర్ణం ఎ.00-09 కుంటలు (1089 చదరపు గజములు) ఈ దిగువ చూపిన భూమి, ప్రజా ప్రయోజనార్థం అనగా కొండపల్లి నుండి కాజీపేట వరకు 3వ రైల్వే లైన్ విద్యుద్దీకరణ కొరకు భూమి అవసరమై యున్నదని భావించినైనది.

కావున ఈ ప్రాజెక్ట్ క్రింద ఖమ్మం జిల్లా, ఖమ్మం (అర్బన్) మండలం, బుర్హాన్ పురం గ్రామములో భూమి విస్తీర్ణం ఎ.00-09 కుంటలు (1089 చదరపు గజములు) భూమి ఈ క్రింది అనుబంధంలో వివరించిన ప్రకారం పైన తెలిపిన ప్రాజెక్ట్ నిర్మాణమునకు అవసరమైనందున రూఢీ ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

షెడ్యూల్

గ్రామము: ఖమ్మం | మండలం : ఖమ్మం (అర్బన్) | జిల్లా : ఖమ్మం

| క్ర. సం. | యస్. డి. రికార్డు ప్రకారం సర్వే నెం. | భూమి విధం | భూమి రకం | భూ సేకరణ చేయు విస్తీర్ణం (చదరపు గజాలు) | భూమి పట్టాదారు/ తండ్రి పేరు లేదా భర్త పేరు | భూమి అనుభవదారు అనుభవదారు పేరు మరియు తండ్రి పేరు | ప్రదేశం పై ఉన్న చెట్లు/ కట్టడము/ ఇతరములు | హద్దులు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 1 | 278/1/2 | పట్టా | మెట్ట | 1089 | గండవరపు లక్ష్మి దయాకర్ తండ్రి: శివరామకృష్ణ జాగీర్ (జాక్‌పాట్) | గండవరపు లక్ష్మి దయాకర్ తండ్రి: శివరామకృష్ణ జాగీర్ (జాక్‌పాట్) | -- | తూ : రైల్వే లైన్ ప: స్వంత భూమి ఉ : సర్వే నెం. 281/2 Part ద : ఇండ్ల స్థలాలు |
| | మొత్తం విస్తీర్ణం | | | 1089 | | | | |

భూసేకరణ భూనిర్వాసితుల పునరావాసం మరియు పునరుద్ధరణ చట్టం-2013 (నెం.30/2013)లోని 15 ప్రకారం పై భూసేకరణ పై ఎటువంటి అభ్యంతరములు నమోదు కాలేదు. కావున రూఢీ ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది. భూసేకరణ కారణంగా ఎవరూ నిర్వాసితులు కానందున పునరావాసం కల్పించబడు విస్తీర్ణం శూన్యం.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో ఈ ఖనిజములు ప్రాజెక్ట్ నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పనివేళలలో కలెక్టర్ & జిల్లా మెజిస్ట్రేట్, ఖమ్మం మరియు భూసేకరణ అధికారి & రెవిన్యూ డివిజనల్ అధికారి, ఖమ్మం వారి కార్యాలయములో పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సం/-. భూసేకరణ అధికారి & రెవిన్యూ డివిజనల్ అధికారి, ఖమ్మం | సం/- అదనపు కలెక్టర్, ఖమ్మం | సం/-. జిల్లా కలెక్టర్, ఖమ్మం

DIPR RO.NO: 805/LA/PP/Advt/Pub/2025-26



# హ్యాపీయెస్ట్ సిటీ ముంబయి

**న్యూఢిల్లీ, నవంబరు 6:** ఆసియాలో హ్యాపీయెస్ట్ సిటీగా ముంబయి నిలిచింది. టైమ్ అవుట్ నిర్వహించిన తాజా సర్వేలో 'అత్యంత సంతోషకరమైన నగ రం'గా ముంబయి నగరం టైటిల్ గెలుచుకుంది. నగరవాసులు తమ పరిస రాలు, జీవనశైలి, తదితర అంశాలపై వివిధ నగరాల్లో 18వేల మందికిపైగా ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించింది.

ఈ సర్వేలో ప్రధానంగా సంస్కృతి, ఆహారం, నైట్ లైఫ్, జీవన నాణ్యతతో సహా పలు అంశాల ఆధా రంగా వచ్చిన అభిప్రాయాల మేరకు ఆయా నగరాలకు రేటింగ్ ఇచ్చారు. ముంబయిలో అభివృద్ధి చెందిన ఎంటర్‌టైన్‌మెంట్ ఇండస్ట్రీ, కెరీర్ అవకాశాలు, స్ట్రీట్ ఫుడ్ కల్చర్ తో ఈ గుర్తింపు లభించింది. టైమ్ అవుట్ ప్రకారం, 2025కి ఆసియా లోని టాప్-10 హ్యాపీయెస్ట్ సిటీస్‌ల్లో ముంబయి ప్రథమస్థానంలో ఉండగా, బీజింగ్, షాంఘై ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచాయి.

# ఇది మోడీ, షాల జంగిల్ రాజ్

## బీహార్ ఎన్నికల్లో ఓటు చోరీకి బిజెపి యత్నం

## బూత్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలి: ఎన్నికల ర్యాలీలో రాహుల్

**అరారియా(బీహార్), నవంబరు 6:** ఎన్నికల సంఘం, బిజెపి హర్యానాలో ఎలా ఓట్ చోరీ చేసిందో, బీహార్ ఎన్నికల్లోనూ ఓట్ చోరీ పాల్పడేందుకు బిజెపి ప్రయత్ని స్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆరోపించారు. వారు ఎక్కడ ఎన్నికల్లో పోటీ చేసినా, ఓట్లను దొంగలించడం ద్వారా ఎన్నికల్లో గెలుస్తున్నారు. బిజెపి, ఎన్నికల సంఘం హర్యానా ఎన్నికల్లో ఓట్ చోరీకి సంబంధించిన వందశాతం రుజువులతో నిన్నటి రోజు బహిర్గతం చేశామని ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ గుర్తుచేశారు. కావున, ఈసారి ఓట్ల దొంగతనాన్ని అనుమతించకూడదు, దీనికి వ్యతిరేకంగా యువత పోరాడాల్సి న అవసరం ఎంతైనా ఉందన్నారు. అరారియాలో నిర్వహించిన ఎన్నికల సభలో రాహుల్‌గాంధీ మాట్లాడుతూ... బిజెపి ప్రతి ఎన్నికల్లో ఓట్లు చోరీ చేసి గెలు స్తుందని విమర్శించారు. యువతకు ఉపాధి కల్పించకుండా మోడీ కోటీశ్వరుల కోసమే పనిచేస్తున్నారని ఆరోపించారు.

బీహార్ యువతను కార్మికులుగా మారుస్తున్నారని ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్‌పైనా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సిఎం నితీశ్‌ను ప్రధాని మోడీ రిమోట్ ద్వారా నియంత్రిస్తున్నారని రాహుల్ పునరుద్ఘాటించారు. "బీహార్ మళ్లీ అభివృద్ధి చెందాలి. ప్రపంచంలోని అత్యుత్తమ విశ్వవిద్యాలయాలు, ఆస్పత్రులను బీహార్‌లో స్థాపించబడాలి. బీహార్ పర్యాటక, పరిశ్రమలకు ప్రపంచ కేంద్రంగా మారాలి. కానీ ప్రధాని మోడీ, ముఖ్యమంనరతి నితీశ్ దీన్ని చేయలేరు.

ప్రధాని మోడీ రిమోట్ ద్వారా నియంత్రించ బడుతున్నందున నితీశ్ కుమార్ ఏమీ చేయలేదు. నితీశ్ కుమార్ ప్రభుత్వాన్ని నడపడం లేదు. దీనిని బీహార్, ఢిల్లీకి చెందిన అధికారులు, ప్రధానమంత్రి మోడీ, కేంద్ర హోంమంనరతి అమిత్ షా నిర్వహిస్తున్నారు" అని రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు గుప్పించారు.

అంతకు ముందు పూర్ణియాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో రాహుల్ మాట్లాడుతూ... దేశాన్ని జంగిల్ రాజ్యంగా మార్చారని ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై మండిపడ్డారు. నితీశ్‌కుమార్



బీహార్‌లోని జంగిల్ రాజ్ గురించి మాట్లాడుతున్నారని, కానీ ప్రధాని మోడీ, షా ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా అలాంటి పరిస్థితిని తెచ్చారని ఆరోపించారు.

ఇడి, సిబిఐ, ఐటీ దాడులతో పాటు నిరుద్యోగం, విద్వేషాలు రెచ్చగొట్టి దేశంలో జంగిల్ రాజ్‌ను సృష్టించారని విమర్శించారు. బీహార్‌తో పాటు దేశ ప్రజల మధ్య ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విద్వేషాన్ని రెచ్చగొడుతున్నారని అన్నారు.

### పారదర్శకంగా ఎన్నికల నిర్వహిస్తే ఎన్‌డిఎకు ఓటమే: ప్రియాంకగాంధీ

బీహార్‌లో పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తే ఎన్‌డిఏ కూటమి పరాజయం పాలవుతుందని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి, వయనాడ్ ఎంపి ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. ఈస్ట్ చంపారణ్‌లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ప్రియాంక మాట్లాడుతూ, హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ చోరీతో బిజెపి గెలిచిందని, రాహుల్ గాంధీ ఆరోపణలను సమర్థించారు. బీహార్‌లో ఇటీవల ఎస్‌ఐఆర్ పేరుతో ఎన్నికల సంఘం దాదాపు 65 లక్షల ఓట్లను తొలగించిందని ప్రియాంక ఆరోపించారు. ఈ ఎన్నికల్లో ఓట్ల దొంగతనానికి తావివ్వకుండా మహా కూటమి బూత్ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రచారంలో ప్రజాస్పందన చూస్తే, మహాకూటమి ఖచ్చితంగా విజయం సాధించి, అధికారంలోకి వస్తుందనే ధీమా కనపడుతోందన్నారు.

# గాంధీ ఆస్పత్రిని సందర్శించిన హక్కుల కమిషన్

## ఎమర్జెన్సీ, పీడియాట్రిక్ వార్డులను పరిశీలించిన కమిషన్ చైర్మన్

## రోగులకు అందే వైద్యం భేష్: డాక్టర్లకు కితాబు



గాంధీ ఆస్పత్రిని సందర్శించిన మానవ హక్కుల కమిషన్ సభ్యులు

**హైదరాబాద్ (సికింద్రాబాద్), నవంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ గురువారం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రిని సందర్శించింది. ఈ సందర్భంగా కమిషన్ ఛైర్మన్ డా. జస్టిస్ షమీమ్‌అఖ్తర్, సభ్యులు (జుడీ షియల్) శివాది ప్రవీణ, సభ్యులు (నాన్ జుడీషియల్) డా. బి కిషోర్ (ఐఎఎస్ రిటైర్డ్) పాల్గొన్నారు. కమిషన్ కార్యదర్శి, సిఇఇ ఎవెన్ కాంతివెస్లీ (ఐఎఎస్), డిప్యూటీ రిజిస్ట్రార్ బివిఎ విజయ్, ప్రజాసంబం ధాధికారి పి.శ్రీనివాస్ రావు, డిఎస్పీ రాములు తదితరులు వెంట ఉన్నారు. సూపరింటెం డెంట్ డా. వాణి, గాంధీ మెడికల్ కాలేజ్ ప్రిన్సి పాల్ డాక్టర్ కె ఇందిర ఇతర వైద్యులు, చిలకల గూడ ఎస్‌హెచ్‌ఒ అనుదీప్, ఎసిపి శశాంక్‌రెడ్డి కమిషన్ బృందాన్ని ఆహ్వా నిం చారు. కమిషన్ అధికా రులు ముందుగా ఎమ ర్జెన్సీ వార్డును పరిశీ లించి, విధుల్లో ఉన్న వైద్యులతో మాట్లాడారు. అనంతరం జెరియాట్రిక్ (వయోవృద్ధులు), పీడియాట్రిక్ (పిల్లలు), పీడియాట్రిక్ సర్జరీ విభాగాలతోపాటు ఇతర విభాగాలను సందర్శించి సంబంధిత రికార్డులను పరిశీలించారు.

ఈ సంద ర్భంగా సంబంధిత వైద్యులు, రోగులతో కమిషన్ చైర్మన్ మాట్లాడి వారికి అందుతున్న వైద్యాన్ని, వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. తరువాత సూపరిం టెండెంట్ ఛాంబర్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఛైర్మన్ డా. జస్టిస్ షమీమ్‌అఖ్తర్ గాంధీఆస్పత్రి సేవలపై సంతృప్తి వ్యక్తంచేశారు. ముఖ్యంగా పీడియాట్రిక్ సర్జరీ విభాగంలో జరుగుతున్న సేవలను ప్రశంసిస్తూ వైద్యులు, సిబ్బంది కృషిని అభినందించారు.

నిత్యం వేలాదిమంది పేషెంట్లు, వారి సహాయకులు ఆసుపత్రికి వస్తుంటారని ఈ క్రమంలో కొంత ఇబ్బంది కలిగేది సహజమేమని అన్నారు. ఇది ప్రైవేటు కార్పొరేట్ ఆస్పత్రిలాగా కాదని, నిత్యం ఎంతమంది పేషెంట్లు వచ్చినా కాదన కుండా ఇక్కడ డాక్టర్లు ఎంతో ఓపికతో వైద్యం చేయడం గొప్ప విషయమని, రాష్ట్రంలో ఇలాంటి ఆస్పత్రి ఉండటం గ్రేట్ అని అన్నారు.

# నౌకాదళ గస్తీలో మరో ముందడుగు

## అత్యాధునిక ఐఎన్‌ఎస్ ఇక్షక్ జలప్రవేశం

**కోచి, నవంబరు 6:** నౌకాదళ గస్తీకోసంప్రత్యేకంగా తయారుచేసిన ఐఎన్‌ఎస్ ఇక్షక్ గురువారం కేరళ నావల్‌బేస్‌నుంచి కార్యకలాపాలుప్రారంభించింది. కేరళ తీరంలో బేస్‌గా పనిచేస్తుంది. అధునాతన హైడ్రోగ్రాఫిక్ సర్వే వాహికగా ఈ నౌక రూపొం దింది. కోస్తాప్రాంతం, డీప్ వాటర్స్, ఓడరేవులు, హార్బర్లు మిలిటరీ, వాణిజ్య అవస రాలకు కూడా ఈ నౌక ఉపయోగపడుతుంది. గార్డెన్‌రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజనీర్స్ కోల్‌కత్తాసంస్థ 80శాతం స్వదేశీ ముడివనరులతోనే ఈ నౌకను నిర్మించింది. ఈ నౌకా నిర్మాణంతో భారత్ ఓడల తయారీలో కూడా ఆత్మనిర్భర్ భారత్‌గా నిలుస్తుంద నిపించింది. హై రిజొల్యూ షన్ మల్టీ బీమ్ ఎకొ సౌండర్లు, ఆటానమస్ అండర్‌వాట్ వెహికల్, రిమోట్ ఆపరేటివ్ వెహికల్‌గాను పనిచేస్తుంది.



10వేల మీటర్ల లోతు వరకూ కూడా సర్వే నిర్వ హించగలదు. సర్వేతో పాటే అవసర సమ యాల్లో ఈ నౌకను 40 పడకల ఆసుపత్రిగా కూడా పనిచేస్తుంది. మానవతా సాయం అందించే సమయాల్లో అత్యవసర పరిస్థితికి అనుగుణంగా 40 పడకల ఆసుపత్రిగా మారుతుంది. ఈ ఐఎన్‌ఎస్ ఇక్షక్‌లో మహిళా అధికారులు, నావికుల కోసం కూడా ప్రత్యేక వసతులు ఏర్పాటుచేసారు.

# 180 కి.మీ. వేగంతో వందేభారత్ స్లీపర్

## ట్రయల్ రన్ విజయవంతం

**న్యూఢిల్లీ, నవంబరు 6:** వందేభారత్ రైలు భారత్‌లో ఇప్పటికే పరుగులు పెడుతుండగా, తాజాగా వందేభారత్ స్లీపర్ రైలును కేంద్రం అందుబాటు లోకి తీసుకొస్తోంది. గంటకు 180 కిలోమీటర్ల వేగంతో ఈ వందేభారత్ స్లీపర్ రైలును రూపొందించగా, ఇటీవల ట్రయల్ రన్ నిర్వ హించగా, విజయ వంతమైంది. ఇందుకు సంబంధించిన వీడియోను వెస్ట్రన్ సెంట్రల్ రైల్వే (డబ్ల్యూ సిఆర్) సోషల్ మీడియాలో షేర్ చేసింది. ట్రయల్ రన్‌లో ఈ రైలు గంటకు 180 కిలోమీటర్ల వేగాన్ని అందుకుని అబ్బురపరిచింది. సవాయి మాధోపూర్- కోటా- నాగ్దా సెక్షన్‌లో ఈ ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ రైల్వే ఉద్యోగి లోకో పైలట్ క్యాబిన్‌లో ఒక వీడియో తీశారు. స్పీడోమీటర్ ముందు మూడు నీటి గ్లాసులను ఉంచి, రైలు వేగాన్ని రికార్డ్ చేశారు. స్పీడో మీటర్ ముల్లు గంటకు 180 కి.మీ వేగాన్ని సూచిస్తున్న ప్పటికీ, గ్లాసుల్లోని నీరు చుక్క కూడా కింద పడకపోవడం ఆశ్చర్యానికి గురిచేసింది. రైలు ఎంత స్థిరంగా ఉందో ఈ 27 సెకన్ల వీడియో స్పష్టంగా చూపిస్తోంది.ప్రస్తుతం ఈ ట్రయల్ రన్ వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. రైలు వేగానికి, దాని స్థిరత్వానికి నెటిజన్లు ఫిదా అవుతున్నారు. ఈ విజయ వంతమైన పరీక్షతో, త్వరలోనే వందే భారత్ స్లీపర్ రైళ్లు ప్రయాణికులకు అందుబాటులోకి తెస్తున్నట్లు కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.



# శిల్పాశెట్టి దంపతుల కేసులో నలుగురికి సమన్లు




**ముంబయి, నవంబరు 6:** ఓ వ్యాపారవేత్తను రూ.60 కోట్ల మేరకు మోసం కేసులో బాలీవుడ్ స్టార్ నటి శిల్పాశెట్టి, ఆమె భర్త, వ్యాపారవేత్త రాజ్‌కుంద్రా నిందితులుగా ఉన్న కేసులు కీలక వ్యక్తులను ఆర్థికనేరాల దర్యాప్తు బృందం గుర్తించింది. నిధుల మళ్లింపులో వీరే కీలకమని భావిస్తోంది. రాజ్ కుంద్రా కంపెనీ బెస్ట్ డీల్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ఉన్నత స్థాయిలో ఉన్న నలుగురు ఉద్యోగులకు ముంబై పోలీసు ఆర్థిక నేరాల విభాగం సమన్లు పంపింది. వీరిలో ఒకరు ఇప్పటికే దర్యాప్తు బృందం ముందు విచారణకు హాజరైనట్లు తెలిసింది. సదరు ఉద్యోగిని ప్రశ్నించిన అధికారులు స్టేట్‌మెంట్ కూడా రికార్డు చేసినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మిగతా ముగ్గురు ఉద్యోగులు త్వరలోనే విచారణకు హాజరు కానున్నట్లు పేర్కొన్నాయి. శిల్పా శెట్టి దంపతులు రూ.60 కోట్ల మోసానికి పాల్పడినట్లు ముంబై వ్యాపారవేత్త దీపక్ కొఠారీ ఇటీవలే ముంబై పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. తన కంపెనీ 2015 నుంచి 2023 వరకు రుణం, పెట్టుబడి రూపంలో రూ.60.4 కోట్లను ఈ దంపతులకు ఇచ్చిందని తెలిపారు. ఈ సొమ్మును వీరు తమ వ్యక్తిగత అవసరాలకు వాడుకున్నారని ఆరోపించారు. రాజేశ్ ఆర్య అనే వ్యక్తి ద్వారా తాను శిల్పారాజ్ దంపతులను కలిసినట్లు పిర్యాదులో పేర్కొన్నారు. ఆ సమయంలో వారు 'బెస్ట్ డీల్ టీవీ ప్రైవేట్ లిమిటెడ్' అనే హోమ్ షాపింగ్ కంపెనీలో డైరెక్టర్లుగా ఉన్నట్లు తెలిపారు. ఈ కేసులోని బెస్ట్‌డీల్ టీవీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రస్తుతం మూతపడింది. దీపక్ కొఠారీ ఫిర్యాదు ఆధారంగా ముంబై పోలీసులు ప్రాథమిక విచారణ నిర్వహించి, మోసం, నమ్మకద్రోహం తదితర సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. మోసం మొత్తం రూ. 10 కోట్లకు పైగా ఉండటంతో, కేసును జుహు పోలీస్ స్టేషన్ నుంచి ఆర్థిక నేరాల విభాగానికి బదిలీ చేశారు. ప్రస్తుతం కేసు విచారణ దశలో ఉంది. కేసు విచారణ సమయంలో దేశం విడిచిపోకుండా ఉండేందుకు శిల్పా దంపతులపై ఆర్థిక నేరాల విభాగం అధికారులు ఇటీవలే లుకౌట్ నోటీసులు కూడా జారీ చేసిన విషయం తెలిసిందే. అంతేకాదు రాజ్ కుంద్రా, శిల్పాశెట్టిని కూడా అధికారులు విచారించారు.


**దక్షిణ విద్యుత్ పంపిణీ కంపెనీ ఆఫ్ తెలంగాణ లిమిటెడ్**
6-1-50, కార్పొరేట్ కార్యాలయం, మింట్ కాంపౌండ్, హైదరాబాద్-500 063
**సంక్షిప్త టెండర్ ప్రకటన**
టెండర్ ప్రకటన నం.12/2025-26 of SE/Civil/Corporate Office/Mint Compound/Hyd, తేది: 06.11.2025
క్రింది పనులకు దిగువ సంతకందారునిచే టెండర్లు ఆహ్వానించబడుతున్నవి: 1) టెండర్ ప్రత్యేక వివరణ నం.25/2025-26-గౌరవనీయ డిప్యూటీ ముఖ్యమంత్రి యొక్క క్యాంప్ ఆఫీస్‌లో ఆగష్టు 2025 టు మార్చి 2026 కాలానికి డిప్యుటేషన్ ప్రాతిపదికపై 2 నం.ల వ్యక్తులను డ్రైవర్‌లుగా నియామకం. 2) టెండర్ ప్రత్యేక వివరణ నం.26/2025-26-HRD వింగ్ కొరకు హైదరాబాద్, మింట్ కాంపౌండ్, TGSPDCL కార్పొరేట్ ఆఫీస్, A-బ్లాక్, 2వ అంతస్తులోని నియామకాలు మరియు MPP సెక్షన్‌ల యొక్క మార్చునే డాక్యుమెంట్ నిర్వహణ మరియు స్టోరేజ్ అవసరాల క్రమబద్దీకరణ కొరకు కొత్త రికార్డ్ రూమ్ స్థాపించుట. 3) టెండర్ ప్రత్యేక వివరణ నం.27/2025-26-B-బ్లాక్, 1వ అంతస్తులో ప్రదర్శనా శాలలో ఫాల్స్ సీలింగ్ మరమ్మతు పనుల నిర్వర్తించుట, హైదరాబాద్, మింట్ కాంపౌండ్, TGSPDCL కార్పొరేట్ ఆఫీస్‌లో పలురకాల విద్యుత్ పనులు మరియు కుర్చీ మరమ్మతులు, లాక్ మరమ్మతులు నిర్వర్తించుట. సవివర ప్రత్యేక వివరణలు, అర్హతా ప్రమాణం మరియు ఇతర నియమాలు మరియు నిబంధనలు వగైరాలు, తదుపరి వివరాల కొరకు వెబ్‌సైట్ www.tgsouthernpower.com నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. దయచేసి SE/సివిల్/కార్పొరేట్ ఆఫీస్/TGSPDCL/హైదరాబాద్ వారిని సంప్రదించండి. టెండర్ స్వీకరణకు చివరి తేది: 15.11.2025 మరియు టెండర్ తెరచు తేది: 17.11.2025. ఫోన్ నం.8712468186, ఫ్యాక్స్ నం.23431006.
DIPR.No.10288-PP/CL/Advt/1/2025-26, తేది: 06.11.2025 సం/- సూపరింటెండింగ్ ఇంజనీర్/సివిల్/TGSPDCL



**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL -II**
AT: TRIVENI COMPLEX, 1ST FLOO& ABIDS, HYDERABAD
O. A. NO. 734 OF 2025
BETWEEN:
Axis Bank Ltd., ... Applicant
And
Devarapalli Kodanda Ramireddy ...Defendants
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
Devarapalli Kodanda Ramireddy S/o. Kodanda Rami Reddy
Aged about 36 years, Occ: Business R/o. Plot No.-57, 1st Floor Kousthabham Res Alind Employees Colony, Hyderabad - 500032.
Also at: Devarapalli Kodanda Ramireddy, R/o. Banglore Donne Biryani House, Vinayak Nagar Gachibowli, Hyderabad - 500033.
...Defendant/s
Please take the summons in the above O.A. No. 734/2025 filed by the applicant for recovery of money of ₹ 22,98,971.00/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to 09/12/2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to showcause on 09/12/2025 at 10.30 a.m. at Debts recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabd - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day 30th of October, 2025.
(By Order of the Court)
Signature of the Officier Authorised to issue Summons



**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL -II**
AT: TRIVENI COMPLEX, 1ST FLOOR, ABIDS, HYDERABAD
O. A. NO. 733 OF 2025
BETWEEN:
Axis Bank Ltd., ... Applicant
And
Mr. Mohammed Aleemuddin ...Defendants
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
Mr. Mohammed Aleemuddin, S/o. Mohammed Nizamuddin
Aged about 61 years, Occ: Business, R/o. H.No. 10-2-318/1/A/5, flat No. 201 & 202, Keys Raahat Manzil Indira Nagar, Asifnagar, Near Loyala High School, Hyderabad - 500057
Also at: Mohammed Aleemuddin, R/o. NAF Enterprises D No. 11 3 933 2 6 1st Floor, Opp Priya Taikies Mallepally, Hyderabad -500001
...Defendant/s
Please take the summons in the above O.A. No. 733/2025 filed by the applicant for recovery of money of ₹ 36,20,807.38/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to 08/12/2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to showcause on 08/12/2025 at 10.30 a.m. at Debts recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabd - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day 31st of October, 2025.
(By Order of the Court)
Signature of the Officier Authorised to issue Summons



**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL -II**
AT: TRIVENI COMPLEX, 1ST FLOO& ABIDS, HYDERABAD
O. A. NO. 735 OF 2025
BETWEEN:
Axis Bank Ltd., ... Applicant
And
Raya Rao Sai Abhishek ...Defendants
SUMMONS BY WAY OF PAPER PUBLICATION
To,
1. Raya Rao Sai Abhishek S/o. Raya Rao Raghu Rama Rao, Aged about 33 years, Occ: Business, R/o. Villa 111 Vasantha City Hafeezpet, Kondapur Near Hafeezpet MMTS Railway Station, Hyderabad - 500084. Also at: Raya Rao Sai Abhishek, R/o. NCRY PTS Innovation Pvt. Ltd. 410 & 412 IV Floor Block 2 White House Towers, Kundhan BaghM, Hyderabad - 500016
Also at: Raya Rao Sai Abhishek, R/o. H.No. 2.7.26 Excise Colony, Hanamkonda, Warangal - 506001
...Defendant/s
Please take the summons in the above O.A. No. 735/2025 filed by the applicant for recovery of money of ₹ 1,10,17,527.00/- against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in "VAARTHA" daily newspaper and posted the matter to 10/12/2025.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:
(i) to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to showcause on 10/12/2025 at 10.30 a.m. at Debts recovery Tribunal-II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabd - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day 30th of October, 2025.
(By Order of the Court)
Signature of the Officier Authorised to issue Summons



**తెలంగాణ ప్రభుత్వం**
**రెవిన్యూ (LA) విభాగం**
**ఫారం-సి**
**ప్రకటన**
(చట్టం యొక్క సెక్షన్-11 క్రింద ఎక్కడ 10ఎ మినహాయింపు ఇవ్వబడిందో) (నిబంధన 6/12 చూడండి)
గెజిట్ నెం. GHMC-48 తేది: 29.10.2025
నెం. C/717/2025 తేది: 29.10.2025
ఇది ఇలా ఉండగా తెలంగాణ ప్రభుత్వం/స్పెషల్ కలెక్టర్ (LA) & కమిషనర్ GHMC వారు, రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, కంచ గచ్చిబౌలి గ్రామంలో మొత్తం 4770.80 చ.గ. భూమి ప్రజా ప్రయోజనం నిమిత్తం అనగా H-CITI ప్రతిపాదిత 65.0M & 36.0M వెడల్పు రోడ్ క్రింద IIT జంక్షన్ వద్ద మల్టీ లెవెల్ ఫ్లైఓవర్/గ్రేడ్ సెపరేటర్‌ల యొక్క నిర్మాణానికి అవసరమై ఉన్నదని భావించారు. అందువలన కంచగచ్చిబౌలి గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లాలోని పై సదరు ప్రాజెక్ట్ కొరకు ప్రామాణిక కొలత యొక్క 4770.80చ.గ. ఎక్కువ లేదా తక్కువ కొలత భూమి ప్రకటించబడింది. దాని సవివర వివరణ సేకరణ కొరకు ప్రతిపాదించబడినది ఈ క్రింది విధంగా ఉంది.

| క్ర. నం. | సర్వే నం. | టైటిల్ యొక్క రకం | భూమి యొక్క రకం | విస్తీర్ణం చ.గ. | ఆసక్తి గల వ్యక్తి యొక్క పేరు మరియు చిరునామా | సరిహద్దులు: ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | చెట్లు: రకాలు | సంఖ్య | నిర్మాణములు: రకం | ప్లింత్ ఏరియా |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 26 | - | - | 347.33 | M/s. TGSPDCL | | | | | - | - | - | - |
| 2 | 26 | - | - | 1267.44 | TCS | | | | | - | - | - | - |
| 3 | 124 &125 | - | - | 711.22 | M/s. TGHB వైస్ ఛైర్మన్ మరియు గౌరవనీయ ఛైర్మన్ | | | | | - | - | - | - |
| 4 | - | - | - | 92.44 | శ్రీ [illegible] H.No.20 HIG యొక్క భాగం | | | | | - | - | - | - |
| 5 | - | - | - | 66.22 | శ్రీమతి [illegible] H.No.4-20 ప్లాట్ నం. 20 HIG యొక్క భాగం | | | | | - | - | - | - |
| 6 | - | - | - | 66.88 | శ్రీ M.A. మజీద్ & ఇతరులు ప్లాట్ నం.29 | | | | | - | - | - | - |
| 7 | - | - | - | 31.11 | శ్రీ G శ్రీనివాస్ గౌడ్ ప్లాట్ నం.28 | | | | | - | - | - | - |
| 8 | - | - | - | 57.44 | M/s. వంశీరామ్ బిల్డర్స్ మేనేజింగ్ పార్ట్నర్ బి.సుబ్బారెడ్డి ప్లాట్ నం.21చే ప్రాతినిధ్యం | | | | | - | - | - | - |
| 9 | - | - | - | 61.00 | M/s. సంధ్య హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ దాని మేనేజింగ్ పార్ట్నర్ సర్నాల శ్రీధర్ చే ప్రాతినిధ్యం ప్లాట్ నం.20 | | | | | - | - | - | - |
| 10 | - | - | - | 12.88 | M/s వంశీరామ్ బిల్డర్స్ మేనేజింగ్ పార్ట్నర్ బి.సుబ్బారెడ్డి ప్లాట్ నం.13చే ప్రాతినిధ్యం | స్కెచ్ ప్రకారం | | | | - | - | - | - |
| 11 | - | - | - | 395.88 | M/s. సంధ్యా హోటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ దాని మేనేజింగ్ పార్ట్నర్ సర్నాల శ్రీధర్‌చే ప్రాతినిధ్యం ప్లాట్ నం.156 | | | | | - | - | - | - |
| 12 | - | - | - | 316.66 | శ్రీ [illegible] సదాశివరావు ప్లాట్ నం.157 | | | | | - | - | - | - |
| 13 | 124 | - | - | 333.44 | M/s. ఒడిని ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ దాని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి జయలక్ష్మి సరన్నాల కొరకు మరియు శ్రీ రాజారావు దుగ్గిరాల చే ప్రాతినిధ్యం బిట్ నం.1 | | | | | - | - | - | - |
| 14 | 124 | - | - | 380.33 | M/s. JLS హాస్పిటల్ ప్రైవేట్ లిమిటెడ్ దాని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి జయలక్ష్మి సరనాల కొరకు మరియు శ్రీ రాజారావు దుగ్గిరాల చే ప్రాతినిధ్యం | | | | | - | - | - | - |
| 15 | 124 | - | - | 356.66 | M/s. ప్రైసెస్ రెమిడీస్ ప్రైవేట్ లిమిటెడ్ దాని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి జయలక్ష్మి సరనాల మరియు శ్రీమతి సంధ్యా సరనాలచే ప్రాతినిధ్యం బిట్ నం.1 | | | | | - | - | - | - |
| 16 | 124 | - | - | 110.66 | M/s. గృహా ప్రోపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్ దాని మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి సంధ్యా సరనాల కొరకు మరియు శ్రీమతి దుగ్గిరాల నీలిమ చే ప్రాతినిధ్యం బిట్ నం.1 | | | | | - | - | - | - |
| 17 | 93 | - | - | 81.66 | శ్రీ ఫిరోజ్ అలీ జివానీ ప్లాట్ నం.11, సర్వే నం.93లో దక్షిణ భాగం | | | | | - | - | - | - |
| 18 | 93 | - | - | 81.55 | శ్రీ అఫ్జన్ ఫిరోజ్ భాయ్ జివానీ మరియు ఇతరులు ఇం.నం. 2-29/1/11, ప్లాట్ నం.11 ఉత్తరం వైపు భాగం | | | | | - | - | - | - |
| | | | మొత్తం | 4770.8 | | | | | | | | | |

భూసేకరణ, పునరావాసం మరియు పునరాశ్రయ చట్టం, 2016 (తెలంగాణ సవరణ) (చట్టం నం.21 ఆఫ్ 2017)లో పారదర్శకత మరియు సరైన నష్టపరిహారం హక్కు ద్వారా సవరించబడిన విధంగా భూసేకరణ, పునరావాసం మరియు పునరాశ్రయ చట్టం, 2013 (సెంట్రల్ యాక్ట్ నం.30/2013)లో పారదర్శకత మరియు సరైన నష్టపరిహార హక్కు యొక్క సెక్షన్-11 (1) యొక్క ఏర్పాట్ల క్రింద దీనికి సంబంధించిన వారందరికీ ఈ నోటిఫికేషన్ ఇవ్వబడినది.
భూమి ప్లాన్‌ను స్పెషల్ కలెక్టర్ (LA) & కమిషనర్, GHMC హైదరాబాద్ వారి కార్యాలయంలో ఏదైనా పని రోజున కార్యాలయ వేళల్లో తనిఖీ చేసుకొనవచ్చును. సదరు చట్టం యొక్క సెక్షన్ 12లో నిర్దిష్టపరచిన మరియు ఏర్పాటు చేసిన విధంగా తమ పనిని తగిన విధంగా నిర్వర్తించుట కొరకు అవసరమైన అన్ని ఇతర చర్యలను చేపట్టుటకు & సబ్-సాయిల్ లోనికి బోరు వేయుట లేదా త్రవ్వుట, ఏదైనా ఎత్తు పల్లాలు సరిచేయుట, భూమి సర్వే మరియు దానిలోనికి ప్రవేశించుటకు స్పెషల్ డిప్యూటీ కలెక్టరు, భూసేకరణ, GHMC, హైదరాబాద్ వారికి మరియు వారి సిబ్బందికి అనగా అధీకృత అధికారికి తెలంగాణ ప్రభుత్వం/స్పెషల్ కలెక్టరు (LA) & కమిషనర్, GHMC, హైదరాబాద్-కం-తగిన అధికారికి వారు అధికారాన్ని ఇచ్చి ఉన్నారు.
చట్టం యొక్క సెక్షన్ 11(4) క్రింద, స్పెషల్ కలెక్టరు (LA) & కమిషనర్, GHMC, యొక్క ముందస్తు ఆమోదం లేకుండా సదరు ప్రకటన ప్రచురణ తేదీ నుండి సదరు భూమిపై ఏవైనా హక్కులను సృష్టించుట లేదా భూమి లావాదేవీలు అనగా అమ్మకం/కొనుగోలు వగైరాలను కారణమగుట లేదా ఏవైన లావాదేవీలను ఏ వ్యక్తి చేయరాదు.
స్పెషల్ కలెక్టర్ (LA) & కమిషనర్, GHMC, హైదరాబాద్/అధీకృత అధికారి సమక్షమునకు సెక్షన్ 15 క్రింద ఏర్పాటు చేసిన విధంగా ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 60 (అరవై రోజులు)లోగా నష్టపరిహార సంప్రదింపుల ద్వారా సెటిల్‌మెంటు కొరకు ప్రభావిత/ఆసక్తి గల వ్యక్తులందరూ ఏవైనా క్లెయిములు మరియు ఏదైనా భూమి విషయంలో అభ్యంతరాలను ఫైల్ చేయవచ్చును.
సం/-. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, LA, GHMC, హైదరాబాద్
సం/-. స్పెషల్ కలెక్టర్ (LA) & కమిషనర్ GHMC, హైదరాబాద్
DIPR RO.NO: 801/LA/PP/Advt/Agency/2025-26



**pnb Housing Finance Limited** Ghar Ki Baat
అనుబంధం-IV-A - స్థిరాస్తి/లు యొక్క ఇ-వేలం బహిరంగ విక్రయ ప్రకటన
www.pnbhousing.com
B.O. బంజారాహిల్స్: 4వ అంతస్తు, హార్లేడేవిడ్‌సన్ షోరూమ్ పైన, రోడ్ నం.2, బంజారాహిల్స్, హైదరాబాద్

| రుణ ఖాతా నెం./రుణగ్రహీత పేరు/సహ-రుణగ్రహీతలు/హామీదారు/చట్టబద్ధ వారసులు (A) | డిమాండ్ మొత్తం & తేది (B) | స్వాధీనత యొక్క స్వభావం (C) | తనఖా పెట్టబడిన ఆస్తి వివరణ (D) |
|---|---|---|---|
| NHL/HYD/0324/1238840, తడకమల్ల కాశీనాథ్, పుష్పలత తడకమల్ల/రోహిత్ చంద్ర తడకమల్ల/ శ్రీ నటరాజ్ ట్రేడింగ్ కో. B.O: బంజారాహిల్స్; HOU/HYD/0721/897631, తడకమల్ల రోహిత్ చంద్ర, తడకమల్ల కాశీనాథ్ / శ్రీ నటరాజ్ ట్రేడింగ్ కో. B.O: బంజారాహిల్స్ | రూ. 19157381. 20 & 08.11.24 | భౌతికంగా స్వాధీనం | ఫ్లాట్ నం.42, 43 ... నం.76 77 80 81 ... తెలంగాణ-509311, ఇండియా. |

[illegible]
www.bankeauction.com ... 9948562888/7428193765/9392320800 ...
ప్రదేశము: హైదరాబాద్, తేది: 06.11.2025

వార్త


గొప్ప మనస్సుగలవారు ఆశయాల గురించి చర్చిస్తారు. మామూలు మనస్సున్నవారు సంఘటనలను గురించి చర్చిస్తారు. సంకుచిత మనస్సులు మనుషుల వ్యక్తిగత జీవితాలు, లోటుపాట్లు గురించి చర్చిస్తారు.

-ఐ.జాన్సన్

# పటిష్టమైన విత్తన చట్టమెప్పుడు?


బాధపడడమే తప్ప బాధించడం తెలియని అన్నదాతల్లో ఇటీవల కాలంలో సహనం, ఓర్పు సన్నగిల్లి ఆందోళనల బాటలుపడుతున్నారు. తమ కెంతటి నష్టం జరిగినా ఎవ్వరు, ఎంతగా మోసగించినా తమలో తాము కుళ్లికుళ్లి మనసులో బాధపడి, చివరకు ప్రాణత్యాగం చేయడానికి అయినా సిద్ధపడతారు తప్ప తమను దగా చేసినవారిపై కక్ష కట్టి దాడులు చేసేందుకు సాహసించకపోయేవారు. పంటలకు గిట్టుబాటు ధర రాకపోయినా, దళారుల హస్తలాఘవంతో కోలుకోలేని దగాకు గురవుతున్నా తమ కర్మకు తామే బాధపడుతూ మౌనరోదనతో ఇంటి ముఖం పట్టేవారు. కానీ ఇటీవల కాలంలో రోడ్లపైకి రావడం, ధర్నాలు,నిరసనలు లాంటి కార్యక్రమాలు తెలిపేందుకుస్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు. అవి అక్కడక్కడ అప్పటికప్పుడు జరుగుతున్నాయే తప్ప సంఘటితంగా జరుగుతున్న సందర్భాలు లేవని చెప్పొచ్చు. ఆరుగాలం అష్టకష్టాలు పడి తెచ్చిన పంటలను అమ్ముకోవడంలో వారుపడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. దేశంలో చూసినా అధికశాతం మార్కెట్ యార్డుల్లో దళారులే రాజ్యం. కొలతల్లో మోసం, ధరలను నిర్ణయించడంలో దగా, ఒక్కటేమిటి ఎక్కడ వీలైతే అక్కడ చేతివాటం ప్రదర్శించేందుకు దళారులు నిత్యం పొంచి ఉంటూనే ఉంటున్నారు. రైతులు మోసాలకు గురవుతూనే ఉన్నారు. మోసపోయేవారు ఉన్నంతకాలం మోసం చేసేవారు ఉంటారన్నట్టే ఈదళారీ వ్యవస్థ ఉన్నంత కాలం రైతులకు ఈ బాధలు తప్పవు. విత్తే దగ్గర నుంచి విక్రయించేవరకు అన్ని స్థాయిల్లో దగా జరుగుతున్నది. దీనిని నిరోధించేందుకు పాలకులుఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నా ఆశించినఫలితాలు కన్పించడం లేదు. వ్యవసాయానికి మూలం విత్తనాలు.ఆ విత్తనాలే నకిలీవో, నాసిరకం అయితే రైతులు కుప్పకూలిపోతారు. నకిలీ, నాసిరకం విత్తనాలు సరఫరా చేసి రైతులను నిలువునా మోసం చేసినవారిని ఏ పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తి లేదని, పిడి చట్టాన్ని ప్రయోగించి కటకటలా వెనక్కి పంపేందుకు వెనుకాడమని హెచ్చరికల మీద హెచ్చరికలు పాలకులు చేస్తున్నా ఈ నకిలీ విత్తన వ్యాపారులు అవేమీ పట్టించుకునే పరిస్థితుల్లో లేవు. యేడాది యేడాదికి నకిలీ విత్తనాల వ్యాపారం దేశవ్యాప్తంగా ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో అంతకంతకు పెరిగిపోతున్నది. అంతర్జాతీయ మార్కెట్లను దృష్టిలో ఉంచుకొని పత్తికి మంచి ధర వస్తుందనే అంచనాలతో ప్రభుత్వాలు కూడా పత్తి సాగును ప్రోత్సహిస్తున్నాయి. డిమాండ్‌ను ఆసరాగా తీసుకొని రకరకాల విత్తనాలు భారీ ఎత్తున సరఫరా అవుతున్నాయి. రసీదులు, బిల్లులు ఎలాంటి ఆధారాలు లేకుండా వేలాది క్వింటాళ్ల కూరగాయల విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి వివిధ మార్గాల ద్వారా తెలుగు రాష్ట్రాలకు చేరుకుంటున్నాయి. వీటికి రైతులు అడిగిన ఎలాంటి రసీదులు కానీ, ఆధారాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఈ వ్యాపారం బాహాటంగా జరుగుతున్నా, అధికారులకు అందరికి తెలిసినా, మౌనంగా ఉండిపోతున్నారు. రైతులు ఎవరైనా ఫిర్యాదు చేసినప్పుడు అన్నదాతలనే సముదాయించి రాజీమార్గాలను అన్వేషిస్తున్నారే తప్ప నిర్దిష్టమైన చర్యలవైపు అడుగులు వేయలేకపోతున్నారు. ఎక్కడో మారుమూల గ్రామాల్లో ఈ నకిలీ వ్యాపారం జరగడం లేదు. అన్ని నగరాల్లో, పట్టణాల్లోనూ బాహాటంగానే జరుగుతున్నాయి. ఈ ఖరీఫ్‌లో కూడా పెద్దఎత్తున నాసిరకం కూరగాయల విత్తనాల కొని రైతులు మోసపోయారు. రాబోయే రబీలో పరిస్థితి ఎలా ఉంటుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనికితోడు కృత్రిమ డిమాండ్‌ను సృష్టించి ఇష్టానుసారంగా రేట్లు పెంచుతున్నారు. ప్రభుత్వపరంగా ఎన్ని చర్యలు తీసుకుంటున్నా విత్తనాల కొరత దృష్ట్యా ఈ నాసిరకం విత్తనాల వ్యాపారంపై ఆధారపడక తప్పడం లేదు. ఈ వ్యాపారాన్నిఅడ్డుకునేందుకు గత రెండు,మూడు దశాబ్దాలుగా పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. పోలీసులన్నా, చట్టాలన్నా, వ్యవసాయ అధికారు లన్నా పాలకులు చేసే హెచ్చరికలు అన్నా భయభక్తులు లేకుండాపోయాయి. ఎందుకు ఇతర కారణాల కంటే విత్తన చట్టమే రైతుల కంటే దళారులకే ప్రయోజనకరంగా ఉండడం వల్లనే ఈ పరిస్థితి దాపురిస్తున్నది. కొత్త పటిష్టమైన చట్టం కావాలని ఏనాటి నుంచో రైతులు కోరుతున్నా కార్యరూపం దాల్చడం లేదు. మనదేశంలో విత్తన చట్టం 1966 నాటిది. 1983లో విత్తన నియంత్రణ ఉత్తర్వులను అప్పటి కేంద్రప్రభుత్వం జారీ చేసింది. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు 1986లో మరొక చట్టాన్ని తీసుకువచ్చారు. ఇక నకిలీ,నాసిరకం విత్తనాలు పెద్ద ఎత్తున మార్కెట్లో వస్తున్న విషయాన్ని గుర్తించి ధృవీకరణ ప్రాధాన్యాన్ని గుర్తించిన పాలకులు 2016లో విత్తన సేంద్రీయ ధృవీకరణ ప్రాధికార సంస్థను ఏర్పాటుచేశారు. విత్తన పంటలను మూడు నుంచి నాలుగుసార్లు తనిఖీ చేయాలనే నిబంధనను విధించారు. పంట కోత తర్వాత పరిశ్రమల్లో శుద్ధి చేసిన విత్తనాలను, నమూనాలను తీసి ప్రయోగశాలలో నాణ్యతను పరిశీలించాలి. నాణ్యమైనవిగా తేలిన తర్వాత వాటికి ధృవీకరణ పత్రం ఇచ్చి విడుదల చేయాలి. కానీ ఈ ప్రక్రియ అంతా సక్రమంగా జరగడం లేదనే విషయం తెలియందికాదు. మనదేశానికి సేద్యమే జీవనాధారమన్న వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకొని ఆ మేరకు పాలకులు అడుగులు వేయాలి. ముందుగా అన్నదాతలను దగాచేస్తున్న ఈనకిలీ,నాసిరకం వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలి. రైతుల సంక్షేమమే తమ ధ్యేయమని వాచావాత్సల్యం చూపడం కావాల్సింది చేతల్లో చూపాలి.

> చీకటిలో ఉన్నప్పుడు తచ్చాడి వెలుగు కోసం ప్రయత్నించాలి గాని, ఎవరో వెలుగును ప్రసాదిస్తారని ఉన్న చోటనే ఉండకూడదు.



జి.ముర్రే

> దుష్టులకు బలం హింస, రాజులకు రక్షించడమే బలం, గుణవంతులకు సహనమే బలం.



హెచ్. లాంగ్‌ఫెలో

## ప్రజావాక్కు



### మద్యనిషేధంపై అవగాహన పెంచాలి

**భారతదేశం** వంటి విభిన్న సాంస్కృతిక దేశంలో మద్యం వినియోగం ఎప్పటి నుంచో సామాజిక, ఆరోగ్య, ఆర్థిక సమస్యలకు మూలమై ఉంది. మద్యం తాగడం వ్యక్తిగత నిర్ణయమని కొందరు అంటారు,కానీ దానిప్రభావం సమాజంపైతీవ్రమైనది. గృహహింస, రోడ్డుప్రమాదాలు, ఆరోగ్య సమస్యలు, పేదరికం మద్యాసక్తి వల్లే పెరుగుతున్నాయి. మద్యం వ్యసనం మన సమాజాన్ని నిశ్శబ్దంగా కరిగిస్తున్న రుగ్మత. ప్రతి సంవత్సరం వేలాది మంది కాలేయ వ్యాధులు, గుండె సంబంధిత సమస్యలతో మరణిస్తున్నారు. కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయి, పిల్లలు విద్యకు దూరమవుతున్నారు. అయినా మద్యం విక్రయాల ద్వారా వచ్చే ఆదాయం కారణంగా ప్రభుత్వాలు పూర్తిగా నిషేధించడంలో వెనుకడుగు వేస్తుంటాయి. కానీ ఆర్థిక లాభం కన్నా ప్రజల ఆరోగ్యం, సామాజిక శాంతి ముఖ్యమైనవి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఆర్భాటపు ప్రచారం

**జిఎస్టీ** తెచ్చి గత పదకొండేళ్ల నుంచి ప్రజల నుంచి పన్నుల రూపంలో 200 కోట్ల రూపాయలకు పైగా వసూలు చేసినకేంద్రసర్కార్ ఏకారణంచేతనో హఠాత్తుగా వస్తువుల మీద పన్నులు తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ప్రకటన వెలువడిన మరుసటి రోజు నుంచే ధరలన్నీ తగ్గిపోయినట్టు ప్రజలు తగ్గిన ధరలకే పెద్దఎత్తున నిత్యావసరాలు, మందులు కొనుగోలు చేస్తూ సంతోష పడుతున్నారని వారి మొహాలలో ఆనందపు వెలుగులు విరజిమ్ముతున్నాయని ప్రభుత్వం ప్రచారం చేయడం మొదలుపెట్టింది. అయితే ధరలు తగ్గిన మాట నిజమేనని కాని కొత్త సరుకు వచ్చే వరకు పాత ధరలకే విక్రయాలు చేస్తున్నారు.

- ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### బస్‌పాస్‌ల జారీ వేళలు మార్చాలి

**బస్సు పాస్‌లు**ఇచ్చే సమయపాలన ఉదయం 6 గంటలకు ప్రారంభం చేసి రాత్రి 9 గంటల వరకు ఇవ్వాలి. నిత్యం బస్సులలో ప్రయాణం చేసే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, కూలీలకు ఉపయోగం ఉండే సమయం ఉండాలి.వీరుప్రయాణం చేసేసమయంలోకౌంటర్ మూసి ఉండడం జరుగుతుంది. సమయ పాలన సరి చేయాలి.

- ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్ జిల్లా

### జాగ్రత్తే జీవరక్షణ

**మన దేశంలో** రోడ్డు ప్రమాదాల సంఖ్య, వాటి కారణంగా జరుగుతున్న ప్రాణనష్టం ఇటీవల మరింత విపరీతంగా మారింది. చిన్న తప్పిదం, ఒక క్షణిక నిర్లక్ష్యం కూడా ఒక కుటుంబం జీవితాన్ని మార్చివేయగలదు. రోడ్డు ప్రమాదాలు సాధారణంగా ఒక్కొక్క కారణం వల్లనే కాకుండా పలు అంశాల సమ్మేళనంతో కలిగే భయంకర పరిణామాలు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం, భారతదేశంలో రోడ్డుప్రమాదాలు సంవత్సరం నుంచి సంవత్సరం పెరుగుతున్నాయి. 2022 సంవత్సరంలో దేశవ్యాప్తంగా 1,68,491మంది ప్రాణాలు కోల్పోయారు. 2024 నాటికి ఈ సంఖ్య మరింత పెరిగి సుమారు 1,80,000మందికు చేరింది. ఈ సంఖ్యలు రోడ్డు ప్రమాదాలు ఒకజాతీయ సమస్యగా మారుతున్నాయని స్పష్టంగా చెబుతున్నాయి. రాష్ట్రాల వారీగా చూస్తే ఉత్తరప్రదేశ్‌లో 24,118మంది,తమిళనాడులో 2025 జనవరిలోనే 1,295 మంది రోడ్డు ప్రమాదాలలో చనిపోయారు. తెలంగాణలో కూడా ప్రతీ సంవత్సరం వందలాది మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

### మంచి వారికే టికెట్

**జూబ్లీహిల్స్** ఉప ఎన్నికలో అధికార కాంగ్రెస్ గెలవకుంటే ఆ పార్టీపై విమర్శలు తారాస్థాయికి చేరుకుంటాయి. కె.టిఆర్ తన నోటికి మరింత పదును పెడతారు. ఉప ఎన్నికలో తన పార్టీని గెలిపించుకోలేకపోయిన అసమర్థుడు రేవంత్‌రెడ్డి అని ఇదేకాదు మరో పదిస్థానాలకు కూడా త్వరలో ఉప ఎన్నికలు జరుగుతాయని ఆ స్థానాల్లో కూడా ఇవే ఫలితాలు వస్తాయని ఓటమికి నైతిక బాధ్యత వహించి ముఖ్యమంత్రి తన పదవికి రాజీనామా చేయాలని కెటిఆర్ అనకుండా ఉండరు. అలా జరగకుండా ఉండాలంటే ప్రజల్లో మంచి వాడని పేరున్న వాడిని, నియోజక సమస్యలు క్షుణంగా తెలిసి ఉన్న వారికి తప్పక గెలుస్తారనే అభ్యర్థినే ఎంపిక చేసి రంగంలోకి దించాలి.

-మిథునం, హైదరాబాద్

### నివారణ చర్యలు చేపట్టాలి

**రోడ్డు ప్రమాదాల** నివారణకు సత్వరమే రోడ్లపై గుంతలు పూడ్చాలి, వాహనాలకు స్పీడ్ లిమిట్ ఏర్పాటు చేయాలి. మూల మలుపుల దగ్గర సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. రోడ్ల విస్తరణ చేపట్టాలి. బస్సుల్లో కూడా సీటు బెల్టులు ఏర్పాటు చెయ్యాలి. అన్నిబస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఉండాలి.

-పుట్లూరి రాం నర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

**మనవి** ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# డిజిటల్ మోసాలకు అప్రమత్తతే ఆయుధం

*సైబర్ మోసగాళ్లపై కఠిన మైన శిక్షలు విధిస్తూ, వారి ఆర్థిక లావాదేవీలను తక్షణం ఫ్రీజ్ చేసే చట్టపరమైన విధానాలు రూపొందించాలి. సిబిఐ, సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీలు కలిసి విభిన్న రాష్ట్రాల్లో జరి గిన కేసులను సమగ్రంగా దర్యాప్తు చేయాలి. చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. మోసానికి గురైన వెంటనే డయల్ 1930 లేదా 100 కు సమాచారం ఇవ్వాలి.గుర్తు తెలియని లింకులు క్లిక్ చేయకూడదు.వాట్సాప్ లేదా మెయిల్ ద్వారా వచ్చిన తెలియని ఫైళ్లను తెరవకూడదు. సాంకేతిక సదుపాయా లు ఎంత పెరిగినా, మనజాగ్రత్తే చివరి రక్షక కవచం. డిజిటల్ అప్రమత్తత అనే ఈ సంస్కృతి ప్రతి ఇంటి నుంచి మొదలవ్వాలి. సైబర్ నేరాలు యుద్ధం మాదిరిగా మారు తున్నాయి. కానీ ఆయుధం అవసరం లేదు. అవగాహన, అప్రమత్తత, ధైర్యం చాలు. ప్రజలు తమ వ్యక్తిగత సమా చారం కాపాడుకుంటే, ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరిస్తే, ఈ మోసాలు ముగుస్తాయి. డిజిటల్ మోసాలపై అప్రమత్తతే అసలైన రక్షణ.*



మేకిరి దామోదర్

సైబర్ నేరాలు రూపాంతరం చెంది డిజిటల్ అరెస్ట్ పేరుతో దోపిడీలు తారాస్థాయికి చేరాయి. ఎంతగా అంటే? ఉన్నతవిద్యావంతులు, వ్యాపారవేత్తలు, ప్రజాప్రతినిధులు, చివరికి బ్యాంకు అధికారులు సైతం వారి వలలో పడి డబ్బులు కోల్పోయి విలవిలాడుతున్నారు. నేరగాళ్ల వ్యక్తిగత సమాచారాన్ని దొంగిలించి, మానసికంగా బెదిరిస్తూ బురిడీ కొడుతున్నారు. ఈ విధంగా డిజిటల్ అరెస్టుల ఘటనలు నానాటికి పెరుగుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో సైబర్ నేరాలపై ప్రజాచైతన్యం, అవగాహన పెరగాలి. పోలీసులు ఎప్పుడూ వీడియో కాల్స్‌లో అరెస్టులు చేయరని, డబ్బులు బదిలీ చేయమని బెదిరించరని ప్రతి ఒక్కరూ గ్రహించాలి. ఎప్పటి కప్పుడు అప్రమత్తంగా ఉండటం అత్యవసరం. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సైబర్ నేరాలపై ఉక్కు పాదం మోపాలి. అప్రమత్తతే ప్రజా ఆయుధం. మన దేశంలో జరుగుతున్న సైబర్ నేరాలు డిజిటల్ అరెస్టుల మోసాల తీవ్రత పరిశీలిస్తే ఆధునిక టెక్నాలజీ మూలంగా డిజిటల్ యుగం మన జీవితంలో సౌలభ్యాన్ని తెచ్చింది. కానీ అదే సాంకేతికత ఇప్పుడు మోసాలకు, ఆర్థిక నష్టాలకు కారణమవుతోంది. వాస్తవంగా ఆధునిక టెక్నాలజీ సామాన్యుడి ప్రగతికి, జీవన విధానం మెరుగుదలకు తోడ్పడితేనే దానికి సార్థకత. ప్రస్తుతం దీనికి విరుద్ధంగా టెక్నాలజీని వాడుకొంటూ నేరాలకు పాల్పడుతున్నారు. అలా సైబర్ నేరాల కొత్త రూపమే డిజిటల్ అరెస్టులు. మనసులనూ, మనీని కూడా కబళిస్తోంది. ఇలాంటి మోసాల నుంచి మనం రక్షించుకునే ఆయుధం ఒక్కటే అప్రమత్తత. ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా సైబర్ నేరాలు భయానకర స్థాయికి చేరాయి. ముఖ్యంగా డిజిటల్ అరెస్ట్ పేరిట జరుగుతున్న మోసాలు వేగంగా విస్తరిస్తున్నాయి. ఖాకీ బట్టలు వేసుకొని వీడియో కాల్స్ చేస్తూ, మీరు ఉగ్రవాదులతో సంబంధం కలిగారు, మాదకద్రవ్యాల కేసులో పేరు వచ్చింది, మనీలాండరింగ్‌లో పాలుపంచుకున్నారు అంటూ భయపెట్టేముఠాలు పౌరుల బ్యాంకు ఖాతాలను ఖాళీ చేస్తున్నాయి. జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టులకు డిజిటల్ అరెస్టులపై




2022లో డిజిటల్ అరెస్ట్ మోసాలపై39,925 ఫిర్యాదులు నమోదైతే,2024లో అలాంటివి 1.23 లక్షలకు పెరిగాయి. బాధితులు కోల్పోయిన సొమ్ము విలువ రెండు సంవత్సరాల్లో 21 రెట్లు పెరిగింది. ఈ ఏడాది మొదటి రెండు నెలల్లోనే 17,718 కేసులు నమోదవడం చూస్తుంటే, నేరగాళ్లు ఎంతగా చెలరేగిపోతున్నారో అర్థం చేసుకోవచ్చు. ఉన్నత విద్యావంతులు, వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, బ్యాంక్ అధికారులు కూడా ఈ వలలో చిక్కుతున్నారు. నకిలీ గుర్తింపులు, ఫోర్జరీ పత్రాలు, వాయిస్ క్లోనింగ్, సాంకేతిక నైపుణ్యంతో ఈ ముఠాలు నేరాలను కొత్త రూపంలో తీవ్ర స్థాయికి తీసుకెళ్తున్నాయి. బాధితులు ఆర్థిక నష్టంతో పాటు మానసికంగా కూడా కృంగిపోతున్నారు. ప్రత్యేకించి పెన్షనర్లు పెద్దగా ప్రభావితమవుతున్నారు. లైఫ్ సర్టిఫికెట్, పింఛన్ వెరిఫికేషన్ పేరిట వివరాలు సేకరించి మోసాలు చేస్తున్నారు. టెక్నాలజీ అవగాహన తక్కువగా ఉండటంతో వారు సులభంగా వలలో పడుతున్నారు. ఈ డిజిటల్ మోసాలపై ప్రధాన ఆయుధం అప్రమత్తత. ప్రభుత్వం, పోలీసులు, ప్రజలు ముగ్గురి సమన్వయం ద్వారానే మూలాలు గుర్తించి దీన్ని సమూలంగా అరికట్టవచ్చు. టీవీ, రేడియో, సోషల్ మీడియా ద్వారా డిజిటల్ అరెస్టులు చట్టంలో లేవు అనే సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలి. అపరిచిత నంబర్ల నుంచి వచ్చే కాల్స్, వీడియో కాల్స్, ఓటిపిలు, ఆధార్ వివరాలు పంచకూడదు. బ్యాంకులు, ప్రభుత్వాల సమన్వయంతో బ్యాంకులు తమ వినియోగదారులకు కాలానుగుణంగా సైబర్ సేఫ్టీ అలర్ట్స్ పంపాలి. ప్రభుత్వ సంస్థలు ప్రజా స్థాయిలో సైబర్ అవగాహన శిబిరాలు నిర్వహించాలి. సైబర్ మోసగాళ్లపై కఠినమైన శిక్షలు విధిస్తూ, వారి ఆర్థిక లావాదేవీలను తక్షణం ఫ్రీజ్ చేసే చట్టపరమైన విధానాలు రూపొందించాలి. సిబిఐ, సైబర్ సెక్యూరిటీ ఏజెన్సీలు కలిసి విభిన్న రాష్ట్రాల్లో జరిగిన కేసులను సమగ్రంగా దర్యాప్తు చేయాలి. చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. మోసానికి గురైన వెంటనే డయల్ 1930 లేదా 100 కు సమాచారం ఇవ్వాలి.గుర్తు తెలియని లింకులు క్లిక్ చేయకూడదు.వాట్సాప్ లేదా మెయిల్ ద్వారా వచ్చిన తెలియని ఫైళ్లను తెరవకూడదు. సాంకేతిక సదుపాయాలు ఎంత పెరిగినా, మనజాగ్రత్తే చివరి రక్షక కవచం. డిజిటల్ అప్రమత్తత అనే ఈ సంస్కృతి ప్రతి ఇంటి నుంచి మొదలవ్వాలి. సైబర్ నేరాలు యుద్ధం మాదిరిగా మారుతున్నాయి. కానీ ఆయుధం అవసరం లేదు. అవగాహన, అప్రమత్తత, ధైర్యం చాలు. ప్రజలు తమ వ్యక్తిగత సమాచారం కాపాడుకుంటే, ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరిస్తే, ఈ మోసాలు ముగుస్తాయి. డిజిటల్ మోసాలపై అప్రమత్తతే అసలైన రక్షణ. •

# ఆడపిల్లలపై అరాచకాలను ఆపలేమా?

బి. మధుసూదనరెడ్డి

ఈ మధ్య కాలంలో అన్నెం పున్నెం ఎరుగని బాలికలపై అత్యాచారాల పరంపర నిరాటంకంగా కొనసాగిపోతుండటం ఈ ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ,తీవ్ర కళంకం వంటిది. మొన్నటికీ మొన్న తిరుపతి జిల్లాలో మూడున్నరేళ్ళ బాలికపై అత్యాచార ఘటనను మరువక ముందే సోమవారం నాడు మరో మైనర్ బాలికపై ఓ అత్యంత దారుణమైన ఘట్టం చోటు చేసుకోవడం అనేది ఎంతైనా తీవ్ర ఆందోళన కలిగించే విషయం. తిరుపతి జిల్లా యర్రావారిపాలెం మండలం యల్లమంద దళితవాడకు చెందిన జెడ్పి హైస్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న 14 ఏళ్ల బాలిక పాఠశాల ముగిసిన తరువాత ఇంటికి నడుచుకుంటూ బయలుదేరిన సందర్భంలో వెనుక వైపునుంచి పల్సర్ బైక్ పై వచ్చిన ఇద్దరు దుండగులు బాలికను అడ్డగించడమే కాదు ఆ బాలికను పొట్టపై కాలితో తన్ని, అపై చాకుతో దాడి చేసి మత్తు మందు కలిపిన నీటిని ఆ బాలికతో తాగించి ఆ తర్వాత ముళ్లపొదల్లోకి తీసుకెళ్లి ఆ బాలికపై లైంగిక దాడికి పాల్పడటం అనేది ఎంతటి దుర్మార్గపు, కిరాతక చర్యో తలుచుకుంటేనే ప్రతి మానవతావాది హృదయం తరుక్కుపోతుంది. వారి గుండెలు జలదరిస్తాయి అనే మాట ఎవ్వరూ కాదనలేని నగ్న సత్యం. అయితే ఈ ఘోర ఉన్మాద ఘటన జరిగిన విషయం ఏమి తెలియని ఆబాలిక తండ్రి పాఠశాల వదిలి సాయంత్రం అవుతున్నా తమకూతురు ఇంటికి రాకపోవడంతో అతను కంగారుపడి ఆ బాలిక కోసం పాఠశాల అంతా గాలించి ఎక్కడా లేకపోవడంతో వెతకడం ప్రారంభించి చివరకు గ్రామానికి సమీపంలోని ముళ్లపొదల్లోంచి మూలుగు వినిపించడంతోనే ఏదో కీడు తమ బాలికకు జరిగిందని అనుమానించి తక్షణమే లోనికి వెళ్ళి చూసేసరికి ఆ బాలిక తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలో ఉండటాన్ని చూసి ఆ బాలిక తండ్రి అత్యంత తీవ్రంగా చలించిపోయిన తీరుతెన్నులు,ఓ తండ్రిగా ఆయన పడిన ఆవేదన,ఆ బాలికకు ఎదురైనా కడు దయనీయ పరిస్థితి మరే ఆడపిల్ల తండ్రికి కూడా రాకూడదు అనే మాటలో ఎంతో వాస్తవం దాగి వుంది.అదేమాదిరి అన్నెం పున్నెం ఎరుగని ఆ బాలికపై ఏ మాత్రం జాలి,దయ,కరుణ అనేవి



ఏ మాత్రం చూపకుండా అత్యంత అమానుషంగా, రాక్షసత్వంతో ఓ క్రూర మృగం కంటే హీనంగా వ్యవహరించిన ఆ ఇద్దరు నరరూప రాక్షసులను,కామాందులను తక్షణమే అరెస్టు చేసి అత్యంత కఠినంగా శిక్షించాల్సిన గురుతర బాధ్యత అటు పోలీసు డిపార్ట్మెంట్ వారిపై,ఇటు న్యాయ శాఖ వారి భుజస్కందాలపై ఎంతైనా వుంది. ఏదిఏమైనా మన కేంద్ర ప్రభుత్వం వారు, న్యాయ శాఖ వారు మైనర్ బాలికలపై నిత్యం జరుగుతున్న ఇలాంటి అమానుష అత్యాచార ఘటనలకు,లైంగిక దాడులకు ఎలాగైనా చెక్ పెట్టడానికి, చరమ గీతం పాడేందుకు ఎన్ని కఠినమైన చట్టాలు అమలులోకి తెస్తున్నా అవి బూడిదలో పోసిన పన్నీరుగా మారిపోతుండటం ఈ యావత్ సమాజానికి సంబంధించి చాలా బాధాకరమైన విషయం. ఇలా జరుగడానికి ప్రధాన కారణం చట్టాలలో వున్న బలహీనతలు, లొసుగులే. ఎందుకంటే వీటిని ఆధారంగా చేసుకొని రేపిస్టులు తమకున్న రాజకీయ పలుకుబడి, పరపతి, డబ్బును ఉపయోగించి తమకు పడే శిక్షల నుంచి తప్పించుకొని యధేచ్ఛగా బయటపడుతుండటం కూడా ఇలాంటి క్రూర లైంగిక దాడులు పదే పదే జరుగడానికి కారణభూతమవుతున్నాయి అనే మాట అక్షర సత్యం. ఏమైనా ఇప్పటికైనా మన కేంద్ర ప్రభుత్వం వారు, పోలీసు, న్యాయశాఖ వారు మరింతగా అప్రమత్తంగా, అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరించి బాలికలపై లైంగిక దాడులకు పాల్పడే వారిలో ఏ ఒక్కరూ కూడా చట్టం నుంచి తప్పించుకోకుండా వారికి కఠిన కారాగార శిక్షలు అమలు అయ్యేలా అత్యంత చిత్తశుద్ధితో,ఎనలేని అంకితభావంతో వారు అవిరళ కృషి చేయాల్సిన సమయం ఆసన్నమైంది. అలా చేయకపోతే మాత్రం ఆడపిల్లలను కన్న ప్రతి తల్లిదండ్రులు కూడా బడి ఈడు వచ్చిన తమ బాలికలను పాఠశాలలకు పంపించాలంటేనే తీవ్ర భయాందోళనకు గురయ్యే పరిస్థితులు ఉత్పన్నం అవ్వడం తథ్యం అనే మాట సత్య దూరం కాదు.ఎందుకంటే బాలికలపై ఇలాంటి కిరాతక, పైశాచిక చర్యలు పదే పదే జరగడం మూలాన ఆంధ్రప్రదేశ్ రాష్టంలోని యావత్తు ప్రజలు ఇది ప్రజాస్వామ్యమా? లేక ఆరాచకస్వామ్యమా? అని తమలో తాము ప్రశ్నించుకుంటారు అనడంలో ఎలాంటి సందేహానికి తావు లేదు. మానవత్వం వర్ధిల్లాలి! రాక్షసత్వం నశించాలి!. •

# జీవిత పాఠాలను నేర్పుతున్న పేదరికం

డా. చిటికెన కిరణ్‌కుమార్

పేదరికం అనేది మనుష్య జీవితంలోని కఠినమైనసత్యం. అది ఒకరికి బాధగా, మరొకరికి బోధగా మారుతుంది. కానీ నిజంగా పేదరికం వెనుక దాగి ఉన్న గౌరవాన్ని గమనించగలిగితే,మనం జీవన విలువను మరో కోణంలో చూడగలుగుతాము. పేదరికం అనేది కేవలం ఆర్థిక లోపం కాదు, అది మనిషి మనసు ఏ స్థాయిలో సహనం, కృషి, నిబద్ధత చూపుతుందో పరీక్షించే దశ. ఆ పరీక్షను గెలిచినవాడు సంపద లేకపోయినా గొప్పవాడే. పేదరికం మనిషి జీవితంలో కొన్నిసార్లు గురువులా మారుతుంది.అది కష్టాన్ని నేర్పుతుంది, విలువను తెలియజేస్తుంది. ఆకలిని తట్టుకోవడం ద్వారా తృప్తి విలువ తెలుస్తుంది. అవసరాన్ని అర్థం చేసుకోవడం ద్వారా ఇతరుల బాధ కూడా మనసుకుతాకుతుంది. పేదరికం మనిషి మనసులో దయ అనే విత్తనాన్ని నాటుతుంది. ధనం లేకున్నా హృదయం ధనవంతమైపోయే అద్భుత శక్తిఅదే. మన గ్రామీణ జీవితంలో ఇలాంటి పేదరికపు గౌరవం తరచూ కనిపిస్తుంది. రోజంతా పొలంలో పని చేసి రాత్రి ఒక తృప్తి భోజనం చేసిన రైతు, కష్టంతో చదివి కుటుంబాన్ని నిలబెట్టిన విద్యార్థి, దుస్తులు చిరిగినా మనసు సజ్జనతతో నిండిన అమ్మాయి వీరంతా పేదరికంలో జీవిస్తూ గౌరవాన్ని కాపాడిన మనుషులు. వాళ్ల వద్ద విలాసం లేదు కానీ విలువ ఉంది. వాళ్లు ఎవరికి హాని చేయకుండా, ఎవరి హక్కు దోచుకోకుండా జీవిస్తారు. అది నిజమైన గౌరవం. ధనం ఉన్నవాడి దగ్గర గర్వం ఉంటే, పేదరికంలో ఉన్నవాడి దగ్గర గౌరవం ఉంటుంది. పేద మనిషి తల వంచకపోవడం అంటే అతనిలో ఉన్న ఆత్మగౌరవం. ఆకలిని తట్టుకుంటాడు కానీ అబద్ధం చెప్పడాన్ని తట్టుకోడు. కష్టంతో సంపాదించిన రొట్టె అతనికి మధురమైనది, ఎందుకంటే దానిలో అతని గౌరవం దాగి ఉంటుంది. దానం కోరడం కంటే శ్రమతో సంపాదించడం అతనికి ఆనందం. పేదరికం మనిషి మనసుని బలంగా చేస్తుంది. అది జీవితాన్ని అర్థం చేసుకునే పాఠం. ద్రవ్య సంపద లేకున్నా పేదమనిషి హృదయంలో మానవత్వం, నిబద్ధత, సహనం వంటి విలువలు మెదులుతాయి. అవే అతని అసలైన సంపద. ఈ ప్రపంచంలో పేదరికం తొలగిపోవాలని మనంకోరుకుంటాం, కానీ దాని ద్వారా పుట్టిన ఆత్మగౌరవం మాత్రం ఎప్పటికీ నిలిచి ఉండాలి. పేదరికం మనిషిని విలువైన అనుభవాలతో నింపుతుంది. ఎవరిపై ఆధారపడకుండా నిలబడటం, ప్రతి కూలతలోనూ మనసును నిలబెట్టుకోవడం, తక్కువలో సంతోషం కనుగొనడం ఇవి పేదరికం నేర్పిన పాఠాలు. దానికి గురైనవారే ఇతరుల కష్టాన్ని సులభంగా అర్థం చేసుకుంటారు. ధనవంతుడికి కావాల్సినది విలాసం అయితే, పేదవాడికి కావాల్సినది గౌరవం. ఆ గౌరవం అతనికి జీవితానుభవం ఇచ్చిన బహుమతి. ఒక తల్లి తన పిల్లలకు అరిటాకులో భోజనం పెట్టినప్పుడు, అది ప్రేమతో కలిసిన పేదరికపు సౌందర్యం. ఒక తండ్రి పగలంతా కష్టపడి ఇంటి ముందర చిరునవ్వుతో నిలబడినప్పుడు,అది గౌరవం. పేదరికం ఇలాంటి ప్రశాంతమైన గౌరవాన్ని కలిగిస్తుంది. ఈ గౌరవం నోట చెప్పలేనిది, అది కేవలం మనసులో అనుభూతి చెందవలసినది. పేదరికం అంటే కొంతమంది దురదృష్టంగా భావిస్తారు.కానీ నిజానికి అది మనిషి మానసిక సంపదనుపెంచే శక్తి. అది మనసును చైతన్యపరుస్తుంది. మనం కలలకోసం పోరాడటానికి ప్రేరణ ఇస్తుంది. ధనవంతుడు సుఖంతో



ఉండవచ్చు కానీ పేదవాడు ఆశతో జీవిస్తాడు. ఆ ఆశేఅతని జీవితాన్ని ముందుకు నడిపిస్తుంది. మన సంస్కృతిలో పేదరికం ఎప్పుడూ అవమానంగా చూడబడలేదు. పేదవాడికీ గౌరవం ఉండాలి అనే భావన మన పూర్వీకుల తాత్వికతలో ఉంది. పేదరికం అనేది మనిషిని మట్టిలో కలిపే కాదు,నేల వాసన నేర్పే అనుభవం. ఒక పేదవాడు కూడా సత్యంకోసం నిలబడి, తన కృషితో గెలవగలడని మన సాహిత్యం ఎన్నోసార్లు చూపింది.సంపద ఉన్నవాడి చేతిలో అధికారం ఉండొచ్చు కానీ పేదవాడి చేతిలో జీవన బలమే ఉంటుంది. ఆ బలం అతనికి అంతరాత్మ ఇచ్చిన శక్తి. రోజూ పోరాటం చేసే జీవితం అతనికి ధైర్యం నేర్పుతుంది. పేదరికం కారణంగా వచ్చే కన్నీటి చుక్కలు కూడా గౌరవంతో తడుస్తాయి. ఆ కన్నీరు అవమానానికి కాదు, ఆత్మగౌరవానికి సూచన. పేదరికంలో పుట్టినవారు పెద్దవారై ధనవంతులైనా, వారి మనసులో ఆ గౌరవపు విత్తనం నాటుకుపోయి ఉంటుంది. వాళ్లు చిన్నపుడు కష్టాన్ని చూసినందునే, తర్వాత ఇతరుల కష్టాన్ని తగ్గించే ప్రయత్నం చేస్తారు. పేదరికం ఇస్తే తాత్కాలిక బాధ కానీ జీవితాంతం నిలిచే విలువ.ఒక పేద విద్యార్థి రాత్రంతా దీపం వెలిగించి చదివి విజయాన్ని అందుకుంటాడు. ఒక కూలి కాళ్ల మీద నిలబడి పిల్లల భవిష్యత్తు తీర్చుతాడు. ఒక పేద కవి తన ఆకలి బాధల్లో కూడా మానవత్వం గురించి రాస్తాడు. వీళ్లందరిలో పేదరికం ఉంది, కానీ దాని వెనుక గౌరవం మరింత వెలుగుతుంది. ఆ గౌరవమే మన సమాజానికి స్ఫూర్తి. సంపదను కొలవడానికి మనం గణాంకాలు వాడతాం, కానీ గౌరవాన్ని కొలవడానికి గుండె కావాలి. పేదరికం వెనుక ఉన్న గౌరవం అటువంటి హృదయాలతోనే కనిపిస్తుంది. అది కష్టాన్ని గౌరవంగా మార్చే మానసిక శక్తి. దానిని పొందినవాడు ఎప్పటికీ దాన్ని కోల్పోడు. ప్రపంచం మొత్తం పేదరికం తొలగించాలని కోరుకుంటున్నా, మనం దాని వెనుక ఉన్న మానవత్వాన్ని కూడా గుర్తుంచుకోవాలి. దయ, సహనం, శ్రమ ఈ మూడు పేదరికం నేర్పిన వరాలు. ఈ విలువలు ఉన్నచోటే సమాజం స్థిరంగా ఉంటుంది.చివరికి పేదరికం మనిషిని నేర్పిన ముఖ్యమైన పాఠం ఇదే. గౌరవం అనేది డబ్బుతో కొనలేనిది. అది మన కర్మలో, మన ఆలోచనలో, మన మనసులో ఉంటుంది. మనం పేదవారైనా, మన గౌరవాన్ని కాపాడుకుంటే మనం జీవితంలో ఓడిపోలేదు. పేదరికం తాత్కాలికం, కానీ గౌరవం శాశ్వతం. అదే మనిషి సొంత వెలుగు. పేదరికం మనిషి జీవితంలో ఒక అద్దం లాంటిది. అందులో మనిషి తన అసలు రూపాన్ని చూసుకుంటాడు. ఆ అద్దం ముందు అహంకారం నిలవదు. స్వార్థం నిలవదు. పేదరికం మనసును మలుస్తుంది. హృదయాన్ని వినమ్రతతో నింపుతుంది. కానీ ఆ వినమ్రత వెనుక దాగి ఉన్నది అసలైన గౌరవమే. ఆ గౌరవం మాటల్లో కాకుండా జీవన విధానంలో ప్రతిబింబిస్తుంది. మన సమాజంలో చాలామంది పేదవారే కానీ వారి మనసులు సంపన్నంగా ఉంటాయి. తాము తిన్నా తినకపోయినా ఇతరులకు పంచే స్వభావం వారిలో సహజం. ఆ దానం ధనంతో కాకుండా హృదయంతో జరుగుతుంది. ఒక పేద తల్లి పొలంలో కష్టపడి సంపాదించిన కొద్దిపాటి అన్నం పక్కింటి ఆకలిగొన్న పిల్లకు ఇస్తే అది గౌరవానికి నిదర్శనం. ఆమె ఇవ్వగలిగింది తక్కువైనా, ఆమె మనసు ఇచ్చింది ఎక్కువ. ఆ తేడానే పేదరికంలోనూ సౌందర్యం. పేదరికం అనేది మనిషి మనసును వాస్తవానికి దగ్గర చేస్తుంది. ధనం ఉన్నవారు ప్రపంచాన్ని చూడగలరేమో కానీ పేదవాడు జీవితం లోతును అనుభవిస్తాడు. ఒక కూలి చెమటతో కూడిన ప్రతి చుక్కలో గౌరవం ఉంటుంది. ఆ చెమటనే అతని పతకం.ఆ చెమట వాసనే అతని విజయగాథ.పేదరికం మనిషిని కష్టపడే శీలంతో నింపుతుంది. పేదవాడు ఎప్పుడూ ఎదగాలనే తపనలో ఉంటాడు. కానీ ఆ తపనలో అతను ఎవరిహక్కును లాక్కోవాలనుకోడు.మన కవులు, కళాకారులు, రైతులు,కార్మికులు వీళ్లంతా జీవితంలో పేదరికాన్నిచూసినవారే.కానీ ఆ పేదరికమే వారి సృజనాత్మకతకు ప్రేరణ అయింది. ఆకలి తెలుసుకున్నవాడే పరమానందాన్ని అర్థం చేసుకుంటాడు. కన్నీరు తుడిచినవాడే చిరునవ్వు విలువ తెలుసుకుంటాడు. పేదరికం ఇచ్చిన ఈ అనుభవమే మానవత్వాన్ని గొప్పదనం వైపు నడిపిస్తుంది. •

## ఇక న్యూయార్క్ ప్రజలు
# ఫ్లోరిడాకు పారిపోవాల్సిందే

### మమ్దానీ మేయర్ కావడంపై ట్రంప్ వ్యాఖ్యలు

### కమ్యూనిస్టును ఎంచుకున్న ఫలితం ప్రజలే చూస్తారని విమర్శ



**వాషింగ్టన్, నవంబరు 6:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సవాలు చేసి మరీ 34 ఏళ్ల భారత సంతతి యువకుడు జోహ్రాన్ మమ్దానీ న్యూయార్క్ మేయర్‌గా విజయం సాధించారు. దీనిపై ట్రంప్ స్పందించారు. విజయం తర్వాత మమ్దానీ ఇచ్చిన ప్రసంగం ఆవేశపూరితంగా ఉందని వ్యాఖ్యానించారు. ఈ కొత్త మేయర్ కమ్యూనిస్ట్ భావజాలం కలిగిన వ్యక్తి అని మరోసారి విమర్శించిన ఆయన.. న్యూయార్క్ నగరం కమ్యూనిస్టు క్యూబా, సోషలిస్టు వెనిజులా వలే మారుతుందని విమర్శలు గుప్పించారు. ఈ నగర ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. 'గత యేడాది నవంబరు 5న ఏర్పడిన ప్రభుత్వం (అధ్యక్షుడిగా తన విజయాన్ని ఉద్దేశించి) సార్వభౌమత్వాన్ని పునరుద్ధరించింది. ముందురోజు రాత్రి న్యూయార్క్‌లో ఆ సార్వభౌమత్వాన్ని కొద్దిమేర కోల్పోయాం. అయితే మేం దానిని జాగ్రత్తగా చూసుకుంటాం' అని ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామి నగరంలో అమెరికా నగరంలో అమెరికా బిజినెస్ ఫోరంలో ట్రంప్ మాట్లాడారు. ఇదిలా ఉంటే.. మమ్దానీ విజయంలో అత్యంత కీలకమైన హామీ ఉచిత సిటీబస్సు ప్రయాణాలు. దీంతోపాటు నగరంలో అద్దెలను స్థిరీకరిస్తానని, యూనివర్సల్ చైల్డ్ కేర్ అమలు, 2030 నాటికి కనీస వేతనాల పెంపు, కార్పొరేట్లు, సంపన్నులపై పన్ను పెంచి చిరుద్యోగుల జీవన వ్యయాలను తగ్గిస్తానని ప్రచారంలో పేర్కొని ఓటర్లను ఆకర్షించిన సంగతి తెలిసిందే. వీటిని ఉద్దేశించి ట్రంప్ మాట్లాడారు. 'డెమొక్రాట్లు అమెరికాకు ఏం చేయాలని అనుకుంటున్నారో మీరు చూడాలనుకుంటే.. న్యూయార్క్ ఎన్నికల ఫలితాలను గమనించండి. అక్కడ ఆ పార్టీ కమ్యూనిస్టును మేయర్‌గా ఎంచుకుంది. ఇక్కడి కమ్యూనిజం ప్రభావంతో పారిపోయే వారికి మయామి ఒక ఆశ్రయ స్థానంగా మారనుంది' అని వ్యాఖ్యలు చేశారు. కాగా.. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లోనే ట్రంప్‌నకు ప్రతికూల ఫలితాలు వచ్చాయి. ఆయన పార్టీకి చెందిన అభ్యర్థులను పలు రాష్ట్రాల ప్రజలు తిరస్కరించారు. ఇటీవల వర్జీనియా, న్యూజెర్సీల్లో నిర్వహించిన పోల్‌లోనూ దేశంలో నెలకొన్న తాజా పరిణామాలపై ప్రతి 10 మందిలో ఆరుగురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తేలింది. కేవలం మూడులో ఒకవంతు మాత్రమే ప్రస్తుత పాలనపై సంతృప్తిగా ఉన్నామని చెప్పారు. ఈ ఎన్నికల ఫలితాలపై 'బిగ్ బ్యూటిఫుల్' బడ్జెట్ బిల్లు సహా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు వంటి ట్రంప్ ప్రభుత్వ విధానాలు ప్రభావం చూపాయనే వాదన వినిపిస్తోంది.



# భాగల్పూర్ ఊచకోత మరకలను తుడిచేయలేం

**భాగల్పూర్(బీహార్), నవంబరు 6:** బీహార్‌ను కుల, మత ప్రాతిపదికన కాంగ్రెస్, ఆర్జేడీ పార్టీలు విభజించాయి... భాగల్పూర్ ఊచకోత మరకలను కాంగ్రెస్ ఎప్పటికీ కడగలేదని అంటూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర ఆరోపణలు చేశారు. గురువారం భాగల్పూర్ ఎన్నికల సభలో ప్రధాని మాట్లాడుతూ... "బీహార్‌ను ఆర్జేడీ కుల అల్లర్లలో ముంచింది. కాంగ్రెస్ మత ఘర్షణలను ప్రేరేపించింది. సిక్కుల హత్యల మరకను చెరిపివేయలేనట్లే, భాగల్పూర్ ఊచకోత మరకను కాంగ్రెస్ రికార్డు నుండి ఎప్పటికీ తొలగించలేము" అని అన్నారు. ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలు అనుసరిస్తున్న ఓట్ల రాజకీయాలు బీహార్ యువతను వలసల్లోకి నెట్టాయని ఆరోపణలు గుప్పించారు. విధ్వంస రాజకీయాలను ఆదరించే వారికి బీహార్ అభివృద్ధి నచ్చదు, వారి దుష్పరిపాలన కారణంగా, బీహార్ యువత వలసల శాపాన్ని అనుభవించాల్సి వచ్చింది. బీహార్ యువత బీహార్‌లో పనిచేసి బీహార్‌కు కీర్తిని తీసుకురావాలని ఎన్‌డీఏ నిశ్చయించుకుందన్నారు. కాంగ్రెస్, ఆర్జేడీ కూటమిలో కూడా ఐక్యంగా లేవన్నారు. వారికి అధికారంతో సంబంధం లేదు, అయినప్పటికీ వారిలో ఒకరినొకరు తక్కువ చేసుకోవడంలో బిజీగా ఉన్నారని ఎద్దేవా చేశారు. ఆర్జేడీ నాయకుల పోస్టర్లున్నాయి, అందులో ఒక్క కాంగ్రెస్ నాయకుడికైనా చూస్తున్నారా అంటూ సభికులను ప్రధాని మోదీ ప్రశ్నించారు. మరోవైపు కాంగ్రెస్ ర్యాలీలలో ఆర్జేడీ నాయకుల పేర్లు ఉండటం లేదు. ఒకరి నీడకు ఒకరు భయపడేంత అంతరాలతనం ఉంది. అందుకే ఆర్జేడీ చేసిన ప్రకటనలపై కాంగ్రెస్ నాయకులు మౌనంగా ఉన్నారని మోదీ విమర్శలు గుప్పించారు. అంతకు ముందు అరారియాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోదీ మహాకూటమిని లక్ష్యంగా చేసుకుని ఆరోపణలు గుప్పించారు. 15 ఏళ్ల ఆర్జేడీ జంగిల్ రాజ్ వల్ల రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు. జంగిల్ రాజ్ కాలంలో ఎన్ని ఎక్స్‌ప్రెస్ వేలు, వంతెనలు, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు, టూరిస్ట్ సర్క్యూట్‌లు నిర్మించారు అంటే వచ్చే సమాధానం సున్నా అని మోదీ విమర్శించారు. 1990 నుంచి 2005 వరకు సాగిన జంగిల్ రాజ్ వల్ల యావత్ బీహార్ రాష్ట్రం నాశనమైందన్నారు. ప్రభుత్వాన్ని నడుపుతున్నామనే పేరుతో ఖజానాను ఆర్జేడీ లూటీ చేసిందని ఆరోపించారు. "పెద్దసంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓట్లు వేస్తున్న ప్రజలకు నా అభినందనలు. అందరూ తప్పకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలి. మళ్లీ తప్పకుండా ఎన్‌డీఏ కూటమే గెలుస్తుంది. రాష్ట్ర ప్రజలంతా ఇదే అనుకుంటున్నారు. రాష్ట్ర ప్రజల స్వప్నాలు, లక్ష్యాలను సాకారం చేయడమే మోదీ పని. ఇది మోదీ గ్యారంటీ అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

- వాళ్లదంతా విభజన రాజకీయం
- కాంగ్రెస్-ఆర్జేడీలపై మోదీ ఫైర్
- మళ్లీ ఎన్‌డీఏదే విజయమన్న ప్రధాని



## కర్ణాటక సీఎం సిద్దరామయ్యకు ఎదురు దెబ్బ..

### అప్పీల్‌కు హైకోర్టు తిరస్కృతి

**బెంగళూరు, నవంబర్ 6:** కర్ణాటక హైకోర్టులో సిద్ధరామయ్య సర్కార్‌కు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. ప్రభుత్వ సంస్థల్లో ప్రైవేట్ సంస్థల కార్యకలాపాలను పరిమితం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులపై గతంలో హైకోర్టు ధార్వాడ్ సింగిల్ జడ్జి బెంచ్ స్టే ఇచ్చింది. సింగిల్ జడ్జి నిర్ణయాన్ని ప్రభుత్వం సవాల్ చేసింది. స్టే విషయంలో అదే బెంచ్‌కు వెళ్లాలని న్యాయమూర్తులు ఎస్‌జి పండిట్, గీతా కేబీలతో కూడిన డివిజన్ బెంచ్ ప్రభుత్వానికి సూచించింది. అయితే, సిద్ధరామయ్య ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వ ప్రాంగణాల్లో ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకూడదని నిర్వహించే ముందు ప్రైవేట్ సంస్థలు పరిపాలనా అనుమతి తీసుకోవాలని స్పష్టం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఏదైనా కార్యక్రమం, ఊరేగింపు నిబంధనల ప్రకారం చట్టవిరుద్ధమని పేర్కొంది.

# డ్రగ్స్‌కోసం దక్షిణాదివైపు చూపు!

## ఎల్టీటీఈతో డి గ్యాంగ్ సంప్రదింపులు

**న్యూఢిల్లీ, నవంబరు 6:** దేశంలో అండర్‌వరల్డ్ కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా ఉన్న దావూద్ ఇబ్రహీం సిండికేట్ (డీగ్యాంగ్) ఇప్పుడు తన డ్రగ్స్ వ్యాపారాన్ని దక్షిణ భారతదేశానికి విస్తరించేందుకు భారీ కుట్రలుస్తోంది. ఉత్తరాది రాష్ట్రాలైన మహారాష్ట్ర, గుజరాత్‌లలో కార్యకలాపాలు దెబ్బతినడంతో దక్షిణాది మార్కెట్‌పై కన్నేసింది. ఇందుకోసం ఒకప్పటి శ్రీలంక మిలిటెంట్ సంస్థ లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్‌టీటీఈ) నెట్‌వర్క్‌ను వాడుకునేందుకు ప్రయత్నిస్తోందని భారత నిఘా వర్గాలు గుర్తించాయి. ఈ రెండు ప్రమాదకర శక్తులు చేతులు కలపడం దేశ భద్రతకు పెను సవాల్‌గా మారనుందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిఘా వర్గాలు సేకరించిన సమాచారం ప్రకారం, డీగ్యాంగ్ సభ్యులు శ్రీలంక, భారత్‌లోని మాజీ ఎల్‌టీటీఈ కార్యకర్తలు, సానుభూతిపరులతో సంప్రదింపులు జరుపుతున్నారు. డ్రగ్స్ రవాణాకు అనువైన మార్గాలను గుర్తించి, వ్యాపారాన్ని నడిపించేందుకు వారి సహాయం కోరుతున్నారు. శ్రీలంక సైన్యం చేతిలో దారుణంగా దెబ్బతిని, నిధుల కొరతతో బలహీనపడిన ఎల్‌టీటీఈకి ఇది ఒక అవకాశంగా కనిపిస్తోంది. డీగ్యాంగ్‌తో పొత్తు ద్వారా వచ్చే డబ్బుతో మళ్లీ పుంజుకోవాలని, కొత్తగా సభ్యులను చేర్చుకుని, ఆయుధాలు సమకూర్చుకోవాలని ఎల్‌టీటీఈ భావిస్తున్నట్లు జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఏ) సైతం తన దర్యాప్తులో గుర్తించింది. ఈ కలయిక ఇరు వర్గాలకూ ప్రయోజనకరంగా ఉంది. డీగ్యాంగ్‌కు డబ్బు, వనరులు ఉన్నాయి. కానీ, దక్షిణాదిలోని భూ, సముద్ర మార్గాలపై వారికి పట్టు లేదు. మరోవైపు ఎల్‌టీటీఈకి ఈ ప్రాంతంపై పూర్తి అవగాహన ఉంది. వారి నెట్‌వర్క్, అనుభవం డీ గ్యాంగ్‌కు డ్రగ్స్ రవాణాలో కీలకం కానున్నాయి. గతంలో పాక్ జలసంధి మీదుగా జరిగే డ్రగ్స్ దందా మొత్తం ఎల్‌టీటీఈ నియంత్రణలోనే ఉండేది. 1980ల నుంచే ఈ వ్యాపారంలో ఉన్న ఎల్‌టీటీఈ, శ్రీలంకను అంతర్జాతీయ డ్రగ్స్ రవాణాకు కేంద్రంగా మార్చింది. సుమారు మూడేళ్ల క్రితం కూడా ఎల్‌టీటీఈ సభ్యులు శ్రీలంక నుంచి భారత్‌కు ఆయుధాలు, డ్రగ్స్



స్మగ్లింగ్ చేస్తూ లక్షద్వీప్ వద్ద అధికారులకు పట్టుబడ్డారు. ఇప్పుడు డీగ్యాంగ్‌తో జతకట్టడం ద్వారా వారి కార్యకలాపాలు మరింత పెరిగే ప్రమాదం ఉంది. ఎల్‌టీటీఈ పునరుజ్జీవం ప్రస్తుత పరిస్థితుల్లో కష్టమేనని అధికారులు భావిస్తున్నప్పటికీ, డీగ్యాంగ్ దక్షిణాది మార్కెట్‌ను చేజిక్కించుకోవడం మాత్రం అతిపెద్ద ముప్పుగా పరిగణిస్తున్నారు. డీగ్యాంగ్, ఎల్‌టీటీఈల ఈ కొత్త బంధం భద్రతా సంస్థలకు పెను తలనొప్పిగా మారింది.

# బిగ్‌టికెట్ డ్రాలో పావుకిలో బంగారం విజేత!

**దుబాయి, నవంబరు 6:** యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో నివసిస్తున్న ఓ ప్రవాస భారతీయుడిని అదృష్టం వరించింది. దుబాయ్‌లో నిర్వహించిన ప్రఖ్యాత బిగ్ టికెట్ ఈడ్రాలో ఏకంగా పావు కిలో బంగారం గెలుచుకున్నారు. దీంతో ఆయన ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. కేరళకు చెందిన నితిన్ కున్నత్ రాజ్, ఉపాధి నిమిత్తం 2016 నుంచి దుబాయ్‌లో నివసిస్తున్నారు. ఇటీవల ఆయన తన స్నేహితులతో కలిసి కొనుగోలు చేసిన టికెట్‌కు ఈ జాక్‌పాట్ తగిలింది. డ్రా నిర్వాహకులు నితిన్‌కు ఫోన్ చేసి విషయం చెప్పగా, ఆయన తొలుత నమ్మలేదు. ఎవరో సరదాకి చేస్తున్నారని భావించారు. అయితే, వారు టికెట్ నంబర్ 35 1853 సహా పూర్తి వివరాలు చెప్పడంతో ఆశ్చర్యపోయారు. ఈ డ్రాలో ఆయన 24 క్యారెట్ల స్వచ్ఛత కలిగిన 250 గ్రాముల బంగారు కడ్డీని గెలుచుకున్నారు. భారత కరెన్సీలో దీని విలువ సుమారు రూ. 30 లక్షల వరకు ఉంటుందని అంచనా. ఈ టికెట్‌ను తాను మరో 10 మంది స్నేహితులతో కలిసి వేర్వేరు పేర్లతో కొనుగోలు చేశానని నితిన్ తెలిపారు. గెలుచుకున్న ఈ బహుమతిని వారందరితో పంచుకుంటానని స్పష్టం చేశారు. తన జీవితంలో ఇలాంటి అదృష్టం వరించడం ఇదే మొదటిసారని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. కాగా, ఇటీవల ఇదే బిగ్ టికెట్ సిరీస్ 280 డ్రాలో మరో ప్రవాస భారతీయుడైన శరవణన్ వెంకటాచలం 25 మిలియన్ల దిర్హామ్‌లు అంటే మన కరెన్సీలో సుమారు రూ. 60.42 కోట్లు గెలుచుకున్నారు. భారతీయులు తరచూ ఈ డ్రాలో విజేతలుగా నిలుస్తుండటం గమనార్హం.

# భారత్, పాక్ యుద్ధం ఆపింది నేనే

## ఏడుకాదు, 8 జెట్లు కూలిపోయాయి: మయామి బిజినెస్ ఫోరంలో అధ్యక్షుడు ట్రంప్

**మయామి(యుఎస్‌ఎ), నవంబరు 6:** భారత్, పాకిస్థాన్ మధ్య యుద్ధాన్ని తానే ఆపానని, తనవల్లే ఇరు దేశాల మధ్య శాంతి నెలకొందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి వ్యాఖ్యానించారు. వాణిజ్య ఒప్పందాలను రద్దు చేస్తానని బెదిరించడంతోనే అణుశక్తి దేశాలైన భారత్, పాక్‌లు వెనక్కి తగ్గాయని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఆ ఘర్షణలో కూల్చేసిన ఫైటర్ జెట్ల సంఖ్య ఏడు కాదని, ఎనిమిది అని కొత్త లెక్క చెప్పారు. మయామిలో జరిగిన అమెరికా బిజినెస్ ఫోరంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తాను అధ్యక్షుడయ్యాక ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది ఘర్షణలను ఆపేశానని, అందులో భారత్‌పాక్ వివాదం కూడా ఒకటని ట్రంప్ చెప్పుకొచ్చారు. నేను భారత్, పాకిస్థాన్‌లతో వాణిజ్య ఒప్పందాలపై చర్చలు జరుపుతున్నాను. అదే సమయంలో వారు యుద్ధానికి సిద్ధమవుతున్నారని ఓ పత్రికలో చదివాను. ఏడు విమానాలు కూల్చివేశారని, ఎనిమిదోది తీవ్రంగా దెబ్బతిందని తెలిసింది. అంటే దాదాపు 8 విమానాలు కూలిపోయాయి. ఇది యుద్ధమే అని గ్రహించాను. మీరు శాంతికి అంగీకరించకపోతే మీతో ఎలాంటి వాణిజ్య ఒప్పందాలు చేసుకోబోనని ఇరు దేశాలకు స్పష్టం చేశానని ట్రంప్ వివరించారు. తమ దేశాల వివాదానికి, వాణిజ్యానికి సంబంధం లేదని తొలుత ఇరు దేశాలు వాదించాయని ట్రంప్ తెలిపారు. మీవి అణ్వస్త్ర దేశాలు. ఒకరితో ఒకరు యుద్ధం చేసుకుంటే మీతో నేను వ్యాపారం చేయను అని కరాఖండిగా చెప్పాను. ఆ మరుసటి రోజే ఇరు దేశాలు శాంతికి అంగీకరించాయని నాకు ఫోన్ వచ్చింది. అప్పుడు నేను 'థాంక్యూ, ఇప్పుడు వ్యాపారం చేద్దాం' అన్నాను. ఇదంతా సుంకాల వల్లే సాధ్యమైంది" అని ట్రంప్ చెప్పగానే సభికులు హర్షధ్వానాలు చేశారు. అయితే, ట్రంప్ వాదనను భారత్ తీవ్రంగా ఖండించింది. అమెరికా ఎలాంటి మధ్యవర్తిత్వం వహించలేదని స్పష్టం చేసింది. జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు 26 మంది పౌరులను చంపినందుకు ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిందని గుర్తుచేసింది.

# ఉద్రిక్తతలు మళ్లీ రాజేస్తున్న పాక్ రక్షణ మంత్రి వ్యాఖ్యలు!



**ఇస్లామాబాద్,నవంబరు 6:**, ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ మధ్య శాంతి స్థాపనే లక్ష్యంగా ఇస్తాంబుల్‌లో చర్చలు ఆరంభానికి ముందు పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలు రెండుదేశాలమధ్య ఉద్రిక్తతలను మళ్లీ రాజేస్తున్నాయి. తాలిబన్ ప్రభుత్వంతో యుద్ధం తప్పదని, అదే ఏకైక మార్గమని హెచ్చరించడం కలకలం రేపుతోంది. ఈ వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరగా, శాంతి యత్నాలపై నీలినీడలు కమ్ముకున్నాయి. టెలివిజన్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్లతో సైనిక ఘర్షణే పరిష్కారమా?' అని విలేకరి అడిగిన ప్రశ్నకు అవును, యుద్ధం జరుగుతుందని ఖ్వాజా ఆసిఫ్ బదులిచ్చారు. సరిహద్దుల్లో వారాలుగా కొనసాగుతున్న భీకర దాడులు, డ్రోన్ దాడులకు ముగింపు పలకాలని టర్కీ, ఖతార్ మధ్యవర్తిత్వంతో నేటి నుంచి చర్చలు జరగనుండగా ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఉగ్రవాదులకు కాబూల్ ఆశ్రయం ఇస్తోందని, సరిహద్దులు దాటి దాడులకు పాల్పడుతున్నా తాలిబన్లు పట్టించుకోవడం లేదని ఆసిఫ్ ఆరోపించారు. మరోవైపు, పాకిస్థాన్ తమ పౌరులపై డ్రోన్ దాడులకు పాల్పడుతోందని, ఐసిస్ ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్నా మౌనంగా ఉందని ఆఫ్ఘనిస్థాన్ ఆరోపిస్తోంది. గత నెల దోహాలో కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని కాపాడేందుకు ఇస్తాంబుల్‌లో ఈ చర్చలు నిర్వహిస్తున్నారు. అక్టోబర్ 30న జరిగిన గత విడత చర్చలు వాడీవేడిగా ముగిసినా, కాల్పుల విరమణను పొడిగించేందుకు ఇరుపక్షాలు అంగీకరించాయి. తాజా చర్చల్లో ఆఫ్ఘన్ బృందానికి ఇంటెలిజెన్స్ చీఫ్ అబ్దుల్ హక్ వాసిఖ్, పాక్ బృందానికి జాతీయ భద్రతా సలహాదారు, ఐఎస్ఐ చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ ముహమ్మద్ అసిమ్ నేతృత్వం వహిస్తున్నారు. భద్రతాపరమైన అంశాలకే ఇస్లామాబాద్ ప్రాధాన్యత నిస్తున్నట్లు దీని ద్వారా స్పష్టమవుతోంది. ఈ ఘర్షణల వల్ల ఇరు దేశాల మధ్య వాణిజ్యం పూర్తిగా స్తంభించిపోయింది. పాకిస్థాన్ వాణిజ్య మార్గాలను మూసివేయడంతో, ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన 8,000 కంటైనర్లు పాక్‌లో చిక్కుకుపోయాయని, మరో 4,000 దేశంలోకి ప్రవేశించడానికి వేచి ఉన్నాయని ఆఫ్ఘనిస్థాన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ వెల్లడించింది.

# నగదు బదలీలతో రాష్ట్రాల్లో పెరుగుతున్న ఆర్థికలోటు!

**న్యూఢిల్లీ, నవంబరు 6:** మహిళలను లక్ష్యంగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న నగదు బదిలీ పథకాలు (యూసీటీ) వాటి ఆర్థిక వ్యవస్థలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని తాజా అధ్యయనం ఒకటి తేల్చింది. ఈ పథకాల వల్ల మిగులు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాలు సైతం రెవెన్యూ లోటులోకి జారిపోతున్నాయని 'పీఆర్‌ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్' అనే సంస్థ తన నివేదికలో హెచ్చరించింది. కేవలం మూడేళ్ల క్రితం రెండు రాష్ట్రాలకే పరిమితమైన ఇలాంటి పథకాలు, ఇప్పుడు దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలకు విస్తరించాయని ఈ నివేదిక పేర్కొంది. ఈ 12 రాష్ట్రాలు తమ ప్రస్తుత బడ్జెట్‌లో ఈ పథకాల అమలు కోసం ఏకంగా రూ.1.68 లక్షల కోట్లు (1.68 ట్రిలియన్లు) వెచ్చిస్తున్నాయని తెలిపింది. ఇది రాష్ట్రాల ఖజానాపై మోయలేని భారంగా మారుతోందని విశ్లేషించింది. ఈ పథకాలను అమలు చేస్తున్న రాష్ట్రాల్లో ఆరు రాష్ట్రాలు ఇప్పటికే ఈ ఆర్థిక సంవత్సరంలో రెవెన్యూ లోటును నమోదు చేశాయని పీఆర్‌ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ తన నివేదికలో స్పష్టం చేసింది. నగదు బదిలీ పథకాల విస్తృతి రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థకు పెను సవాల్‌గా మారిందనడానికి ఇదే బలమైన నిదర్శనమని వ్యాఖ్యానించింది.

# మిస్‌వరల్డ్‌పోటీల్లో హైడ్రామా

## వాకౌట్‌చేసిన మిస్ మెక్సికోభామ

**బ్యాంకాక్, నవంబరు 6:** థాయ్‌లాండ్ లో 74వ విశ్వసుందరి పోటీల్లో హైడ్రామా చోటుచేసుకుంది. ఆతిథ్య దేశానికి చెందిన ఓ అధికారికి, మెక్సికో భామకు మధ్య చోటుచేసుకున్న వాగ్వాదం బహిరంగ క్షమాపణలు చెప్పుకునే వరకు వెళ్లింది. ఈ వివాదం మొత్తం ఫేస్‌బుక్‌లో లైవ్‌స్ట్రీమ్ కావడంతో నెట్టింట్లో వైరల్‌గా మారింది. మిస్ యూనివర్స్ పోటీల్లో పాల్గొన్న మిస్ మెక్సికో ఫాతిమా బోష్ ఒక షూట్‌కు హాజరుకాలేదు. మిస్ యూనివర్స్ థాయ్‌లాండ్ నేషనల్ డైరెక్టర్, మిస్ యూనివర్స్ ఆర్గనైజేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నవాత్ ఆమె గైర్హాజరుపై ప్రశ్నించారు. తెలివితక్కువ మనిషి అనే అర్థం వచ్చేలా ఆమెను నిందించారు. దాంతో ఆమె ఎదురుతిరిగారు. మీరు మమ్మల్ని గౌరవించినట్లే మేం మిమ్మల్ని గౌరవిస్తాం. ఇక్కడ నేను నా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నా. నా దేశ సంస్థతో మీకు ఏదైనా సమస్య ఉంటే అందులోకి నన్ను లాగకండి' అని తీవ్రంగా స్పందించారు. 'ముందుగా నా మాట విని, ఆ తర్వాత వాదించండి' అంటూ నవాత్ బదులిచ్చారు. ఆ విధంగా ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం ఫాతిమాతోపాటు మరికొన్ని దేశాలకు చెందిన కంటెస్టెంట్‌లు వేదిక నుంచి వాకౌట్ చేశారు. తర్వాత ఆమె బయటకు వచ్చి తన అసహనాన్ని వెళ్లగక్కారు. ఈ వ్యవహారం ఫేస్‌బుక్‌లో లైవ్ స్ట్రీమింగ్ అయింది. నవాత్‌పై విమర్శలు వ్యక్తం కావడంతో ఆ డైరెక్టర్ క్షమాపణలు చెప్పాల్సి వచ్చింది.

# సంక్షిప్తంగా..

## క్రమశిక్షణ గల సైనికుడిని : డికె



**బెంగళూరు, నవంబరు 6:** కర్ణాటకలో గత కొద్దికాలంగా ముఖ్యమంత్రి మార్పుపై పెద్దయెత్తున ప్రచారం జరుగుతున్నది. త్వరలోనే డికె శివకుమార్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తారని పెద్దయెత్తున వార్తలు వచ్చాయి. నవంబరులో విప్లవం పేరుతో వస్తున్న ఊహాగానాలను కర్ణాటక డిప్యూటీ ముఖ్యమంత్రి డికె శివకుమార్ తోసిపుచ్చారు. నవంబరు, డిసెంబరులో విప్లవం ఉండదని.. 2028లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పుడు మాత్రమే జరుగుతుందన్నారు. తాను పార్టీకి క్రమశిక్షణ కలిగిన సైనికుడినని.. సిఎం సిద్ధరామయ్యతో కలిసి పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉంటానన్నారు, ఇటీవల సిఎం మార్పు జరిగే అవకాశం ఉందని.. దీన్ని కొందరు నవంబరు విప్లవం అంటూ వ్యాఖ్యానించారు. దీనిపై శివకుమార్ స్పందిస్తూ.. తాను ఎవరినీ కలవబోవడం లేదని.. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణపై ఎలాంటి చర్చ జరుగలేదన్నారు.

## ముంబయి మోనోరైలుకు ప్రమాదం!

**ముంబయి, నవంబరు 6:** ముంబైలో కొత్తగా కొనుగోలు చేసిన మోనోరైలుకు ప్రమాదం జరిగింది. వడాలా డిపోలో నిన్న ఉదయం ట్రయల్ రన్ నిర్వహిస్తుండగా, ఒక ఖాళీ కోచ్ పట్టాలు తప్పి ట్రాక్ బీమ్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో ట్రైన్ కెప్టెన్ సహా ముగ్గురు సిబ్బంది గాయపడ్డారు. ప్రమాద సమయంలో రైలులో ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఉదయం 9 గంటల ప్రాంతంలో వడాలా డిపో నుంచి సిగ్నలింగ్ ట్రయల్స్ కోసం కొత్త రైలును బయటకు తీశారు. ట్రాక్ క్రాసోవర్ పాయింట్ వద్దకు రాగానే మొదటి కోచ్ అదుపుతప్పి పట్టాల నుంచి పక్కకు జరిగి, సమీపంలోని స్తంభాన్ని ఢీకొట్టింది.



దీంతో కోచ్ ముందు భాగం గాల్లోకి లేవగా, వెనుక భాగం ఒకవైపునకు ఒరిగిపోయింది. ఈ ప్రమాదంలో బోగీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. చిన్న సంఘటనగా అభివర్ణించిన నిర్వాహక సంస్థ మహా ముంబై మెట్రో ఆపరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎంఎంఎంవోసీఎల్), ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని తెలిపింది.

## జమ్ము నుంచి శ్రీనగర్‌కు నేరుగా రైల్వే కనెక్టివిటీ!

**జమ్ము, నవంబరు 6:** జమ్మూ కశ్మీర్ రైల్వే కనెక్టివిటీలో ఈ ఏడాది చివరి నాటికి జమ్మూ నుంచి శ్రీనగర్‌కు నేరుగా రైలు సర్వీసు ప్రారంభమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇందుకు సంబంధించిన పనులను ఈ నెల 30 లోగా పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు రైల్వే అధికారులు వెల్లడించారు. ఈ సర్వీసు అందుబాటులోకి వస్తే, దేశంలోని ఇతర ప్రాంతాలతో కశ్మీర్ లోయకు రైలు మార్గం ద్వారా ప్రత్యక్ష సంబంధం ఏర్పడుతుంది. ప్రస్తుతం రియాసి జిల్లాలోని కాట్రా పట్టణం నుంచి కశ్మీర్‌కు వందే భారత్ రైలు నడుస్తోంది. అయితే, జమ్మూ నుంచి నేరుగా శ్రీనగర్‌కు రైలును నడపాలనే లక్ష్యంతో నార్తర్న్ రైల్వే పనులను వేగవంతం చేసింది. జమ్మూ డివిజన్‌లో ఆపరేషనల్, పునరాభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నారు. గతంలో ఆకస్మిక వరదల కారణంగా పనుల్లో కొంత జాప్యం జరిగిందన్నారు.


# పిఒకెలో 'జెన్‌జీ' ఆందోళనలు ఉధృతం - షరీఫ్‌ప్రభుత్వానికి కొత్త తలనొప్పి

**ముజఫరాబాద్, నవంబరు 6:** పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ పీవోకే లో పరిస్థితులు మరోసారి ఉద్రిక్తంగా మారాయి. గత నెలలో పన్నులు, సబ్సిడీల కోసం జరిగిన హింసాత్మక ఆందోళనలు సద్దుమణగక ముందే ఇప్పుడు విద్యార్థులు రోడ్డెక్కారు. విద్యా సంస్కరణలు, అధిక ఫీజులకు వ్యతిరేకంగా 'జెన్‌జీ'యువతరం ప్రారంభించిన ఈ నిరసనలు హింసాత్మకంగా మారడంతో స్థానికంగా తీవ్ర గందరగోళం నెలకొంది. ముజఫరాబాద్‌లోని విశ్వవిద్యాలయాల్లో ఈ నిరసనలు ప్రారంభమయ్యాయి. సెమిస్టర్ ఫీజుల పేరుతో ప్రతి 34 నెలలకు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని యూనివర్సిటీ విద్యార్థులు ఆరోపిస్తున్నారు. మరోవైపు, ఇంటర్మీడియట్ విద్యార్థులు కూడా ఈ ఆందోళనల్లో పాల్గొన్నారు. కొత్తగా ప్రవేశపెట్టిన డిజిటల్ అసెస్‌మెంట్ సిస్టమ్ (ఈమార్కింగ్) వల్లే అక్టోబర్ 30న విడుదలైన మొదటి సంవత్సరం ఫలితాల్లో తమకు ఊహించిన దానికంటే తక్కువ మార్కులు వచ్చాయని వారు మండిపడుతున్నారు. కొందరైతే పరీక్షలకు హాజరుకాని విద్యార్థులు కూడా పాస్ అయ్యారని ఆరోపించడం గమనార్హం. శాంతియుతంగా జరుగుతున్న ఈ నిరసనలు ఇటీవల హింసాత్మకంగా మారాయి. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై గుర్తుతెలియని వ్యక్తి కాల్పులు జరపడంతో పరిస్థితి అదుపుతప్పింది. ఆగ్రహించిన విద్యార్థులు టైర్లకు నిప్పుపెట్టి, విధ్వంసానికి పాల్పడ్డారు. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ



పరిణామాలు ఇటీవల నేపాల్, బంగ్లాదేశ్‌లలో జరిగిన విద్యార్థి ఉద్యమాలను గుర్తుచేస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో విద్యార్థుల ఆందోళనలతోనే షేక్ హసీనా ప్రభుత్వం కుప్పకూలింది.

## భారత్ ట్రావెల్ ఇన్‌ఫ్లుయెన్సర్ అమెరికాలో మృతి



వాషింగ్టన్, నవంబర్6: భారత్‌కు చెందిన ప్రముఖ ట్రావెల్ ఇన్‌ఫ్లుయెన్సర్, ఫొటోగ్రాఫర్ అనునయ్ సూద్ (32) మృతి చెందారు. ఆయన కుటుంబసభ్యులు ఇన్‌స్టా పోస్ట్‌లో వెల్లడించారు. దీంతో ఆయన అభిమానులు, ఫాలోవర్లు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అనునయ్ మృతికి గల కారణాలు తెలియరాలేదు. అయితే చివరిసారిగా ఆయన లాస్‌వేగాస్ నుంచి సోషల్ మీడియా పోస్ట్ చేశారు. దీంతో అమెరికాలోనే మృతి చెందినట్లు తెలుస్తోంది. నోయిడాకు చెందిన అనునయ్ సూద్ దుబాయ్ కేంద్రంగా ట్రావెల్ ఫొటోగ్రాఫర్‌గా పేరు తెచ్చుకున్నారు. ఇప్పటి వరకు 46 దేశాల్లో పర్యటించినట్లు తన ఇన్‌స్టా బయోలో పేర్కొన్నారు. ఆయన ఇన్‌స్టా ఖాతాకు 14 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. యూట్యూబ్‌లో 3.80 లక్షల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. సినిమాటిక్ తరహాలో రీల్స్, కొత్త కొత్త ప్రదేశాల్లో పర్యటనలకు సంబంధించిన వీడియోలతో మంచి గుర్తింపు సాధించారు. 2022, 2023, 2024లో వరుసగా మూడుసార్లు ఫోర్బ్స్ ఇండియా టాప్ 100 డిజిటల్ స్టార్స్ జాబితాలో చోటు దక్కించుకున్నారు.



## రెస్క్యూ ఆపరేషన్లలో సిబ్బంది పనితీరు అభినందనీయం

### టిజిఎస్పీని సమీక్షించిన డిజిపి శివధర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 6:** తెలంగాణ స్పెషల్ పోలీస్(టీజీఎస్పి)విభాగం పని తీరును డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి గురువారం సమీక్షించారు. టిజిఎస్పి ప్రధాన కార్యాలయమైన శౌర్య భవన్ లో టిజిఎస్పీ అడిషనల్ డిజిపి సంజయ్‌కుమార్ జైన్, అన్ని బెటాలియన్స్ కమాండెంట్స్‌తో సమీక్షా సమావేశం నిర్వహించారు. బెటాలియన్స్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, ఎస్డీఆర్ఎఫ్ బృందాల పనితీరు, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ శిక్షణ, ఆర్టీసీ, కస్టమ్స్, టీఎస్ జెన్కో గార్డ్స్, నాసిన్ హావల్దర్స్, వంటి విభా గాలకు శిక్షణ అందిస్తున్న బెటాలి యన్స్ సిబ్బంది గురించి వాకబు చేశారు. కొత్తగా ఏర్పాటు చేయబోతున్న రెండు నూతన బెటాలియన్స్ గురించి, కోహెడ నందు నూతనంగా నిర్మిస్తున్న ఫైరింగ్ రేంజ్ గురించి అడిగి తెలుసుకున్నారు. టిజిఎస్పీ, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు చేసిన రెస్క్యూ ఆపరేషన్స్ వారి పనితీరును అభినందించారు. గ్రేహౌండ్స్, ఆక్టోపస్ వంటి వివిధ విభాగాల్లో టిజిఎస్పీ సిబ్బంది కీలకపాత్రను ప్రశంసిస్తూ, తెలంగాణలో శాంతి భద్రత లను కాపాడడంలో వారి సేవలను అభినందించారు. అదేవిధంగా ఎస్డీ ఆర్ఎఫ్ బృందాలకు ఆర్ఎఫ్ శిక్షణ గురించి సమీక్షించారు.



మీడియాతో మాట్లాడుతున్న ఎసిబి డిఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి

## కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి దాడులు

**హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్), నవంబరు 6, ప్రభాతవార్త:** కుత్బుల్లాపూర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో లంచాలు ఎక్కువ తీసుకొంటున్నారని, పనులలో జాప్యం చేస్తున్నారని ఆరోపణలతో ఎసిబి డిఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఆకస్మిక తనిఖీలు చేసారు. అధికారులు కార్యాలయంలోకి వచ్చినప్పుడు డాక్యు మెంటరీ రైటర్లు ఎక్కువగా ఉండటంతో అందరినీ విచారించారు. ఒక సాక్షి వద్ద రూ.10,000 దొరికాయి. అతని లావాదేవీలు విచారిస్తున్నామని ఇప్పటివరకు ఎలాంటి నగదు దొరకలేదని, రిజిస్ట్రేషన్‌లు కొనసాగుతున్నాయని ఎసిబి డిఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

## రేపటి నుంచి ఎంఇడి, ఎంపిఇడి మొదటి విడత కౌన్సెలింగ్

### 11 వరకు రిజిస్ట్రేషన్లకు అవకాశం

### 12, 13 తేదీల్లో వెబ్‌ఆప్షన్లు

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పీజీ కాలేజీల్లో ఎంఈడీతోపాటు ఎంపిఈడీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన సిపిజిఈటీ-2025లో అర్హత పొందిన వారికి ఆయా కోర్సుల్లో అడ్మిషన్ల కోసం రేపటి నుంచి కౌన్సెలింగ్‌ను ప్రారంభించనున్నారు. ఈ నెల 8 నుంచి 11 వరకు సిపిగెట్‌లో అర్హత సాధించిన వారు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ కమ్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసుకోవాలని కన్వీనర్ ప్రొఫెసర్ ఐ పాండురంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్‌ను పూర్తి చేసి ఈ నెల 12న కౌన్సెలింగ్‌కి అర్హులైన వారి వివరాలను ప్రకటిస్తారు. అర్హులైన వారు ఈ నెల 12, 13 తేదిల్లో వెబ్ ఆప్షన్లను ఇవ్వాల్సి ఉంటుంది. ఈ నెల 14న వెబ్ ఆప్షన్లకి ఎడిట్ సౌకర్యం కల్పించారు. ఈ నెల 16న మొదటి విడతలో సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. సీట్లు పొందిన వారు ఈ నెల 18న కాలేజీల్లో చేరాలని కన్వీనర్ పాండురంగారెడ్డి సూచించారు.



రిజర్వేషన్ల కోసం ఆందోళన చేస్తున్న మాజీ ఎంపి వి.హనుమంతరావు, బిసి జెఎసి కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణ తదితరులు

## అన్ని పార్టీలు బిసి రిజర్వేషన్లకు మద్దతు పలకాలి: విహెచ్

**హైదరాబాద్, నవంబరు 6 ప్రభాతవార్త:** పార్టీలపరంగా కాకుండా రాజ్యాంగ పరంగా బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని పిసిసి మాజీ అధ్యక్షుడు,మాజీ ఎంపి వి.హనుమంతరావు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్ అంబర్‌పేట చౌరస్తాల్లో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ జేఏసీ కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణ తదితరులతో కలిసి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విహెచ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం రిజర్వేషన్లు ఆమోదిస్తే కేంద్ర ప్రభుత్వం ఆపడం ఎంతవరకు సమంజ సమని ప్రశ్నించారు. అందరూ ఎంపీ, మంత్రులతో కలిసి చలో ఢిల్లీ కార్య క్రమాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. రిజర్వేషన్ల ద్వారా అన్ని కుల సంఘాల వారికి సమన్యాయం జరుగుతుందని ఉద్ఘాటించారు. నాడు ఇందిరాగాంధీ పాలనలో అన్ని కులాల పరిపాలన జరిగిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా అన్ని పార్టీలు కలిసి బీసీ రిజర్వేషన్ల సాధనకు మద్దతు పలకాలని విహెచ్ కోరారు. తొమ్మిదో షెడ్యూల్‌లో చేర్చి బీసీలకు 42 రాజకీయ రిజర్వేషన్లు కల్పించే బాధ్యత కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు,బీసీ జేఏసీ కోఆర్డినేటర్ గుజ్జ కృష్ణ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రాజకీయ రిజర్వేషన్ల కోసం అన్ని రాజకీయ పార్టీలు పార్లమెంటును వేదికగా చేసుకొని కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేయాలని, ఈ దేశంలో మెజార్టీ ప్రజలైన బీసీలకు న్యాయం చేయా లని కోరారు, ఈ కార్యక్రమంలో బిసి సంఘాల నేతలు కుల్కచర్ల శ్రీనివాస్ ముది రాజ్, తాటికొండ విక్రమ్‌గౌడ్, కనకాల శ్యామ్ కుర్మ, శేఖర్ సగర, కే.మురళీ కృష్ణ, పిట్ల శ్రీధర్, దిటి మల్లయ్య, జాజుల లింగంగౌడ్, వీరస్వామి, నంద గోపాల్, సదానందం, మాదేశి రాజేందర్, నరసింహ నాయక్, తారకేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య వ్యవస్థపై నమ్మకం మరింత పెంచాలి

### నాణ్యమైన సేవలందించేలా పని చేయాలి

### కొత్తగా వైద్య శాఖకు కేటాయించిన గ్రూప్-1 అధికారులతో మంత్రి దామోదర రాజనర్సింహ

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజల నమ్మ కాన్ని మరింత పెంచేలాగా, ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే విధంగా పని చేయాలని హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు అలకేట్ అయిన గ్రూప్-1 అధికా రులకు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సూచించారు. గురువారం సెక్రటేరియట్‌లో హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు అలకేట్ అయిన గ్రూప్-1 అధికారులు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారందరికీ శుభాకంక్షలు తెలిపారు.

ఆరోగ్య శాఖలో పనిచేసే అవకాశం దక్కడం అదృష్టమని, అనారోగ్యంతో ఆపదలో ఉన్న ఎంతోమందికి సేవచేసే అవకాశం ఈ డిపార్ట్‌మెంట్‌లో ఉంటుందన్నారు. ప్రభుత్వ హాస్పిటళ్లకు అత్యంత పేద ప్రజలు వస్తుంటారని, వారిని అప్యాయంగా ప్రేమగా చూసుకునే బాధ్యత ఈ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరిపై ఉంటుం దన్నారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని మరింత పెంచేలా, నాణ్యమైన వైద్య సేవలు అందించే విధంగా పని చేయాలని కొత్త ఆఫీసర్లకు మంత్రి సూచించారు. హాస్పిటళ్ల పనితీరు, ఆరోగ్య రంగంలో టెక్నాలజీ, గ్రామీణ ప్రాంత ప్రజల చెంతకు స్పెషాలిటీ వైద్య సేవలు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను అధికారులకు మంత్రి వివరించారు. ఒకప్పటిలాగా ఇప్పుడు అంటువ్యాధుల సమస్య లేదని, వాటి స్థానంలో లైఫ్ స్టైల్ డిసీజెస్(నాన్ కమ్యునికెబుల్ డిసీజెస్) సమస్య పెరిగిందని.. ఈ పరిస్థితిని అవగాహన చేసుకోవాలని మంత్రి కొత్తగా నియమితులైన వారికి సూచించారు. ప్రతి జిల్లాలోనూ డే కేర్ కేన్సర్ సెంటర్స్, ఎన్‌సీడీ క్లినిక్స్ ఏర్పాటు చేశామని, వాటి ద్వారా ఎన్‌సీడీ పేషెంట్లకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. వైద్య రంగంలో ఆధునికత, టెక్నాలజీ జోడించి వైద్య సేవలు మెరుగుపర్చే దిశగా కొత్తగా వచ్చిన ఆఫీసర్లు ఆలోచన చేయాలని మంత్రి సూచించారు.

# అప్పుల్లో తెలంగాణ అగ్రస్థానం

### విద్యుత్ సబ్సిడీ, నీటిపారుదలకే సింహభాగం

### కీలక రంగాల పట్ల నిర్లక్ష్యం

### స్పష్టం చేసిన స్టేట్ ఆఫ్ ఫైనాన్స్ రిపోర్టు

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** గ్యారంటీ అప్పులు చేయడంలో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో ఉంది. ఇది ప్రమాదకరమైన ఆర్థిక నిర్వహణ అని పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ తన నివేదిక స్టేట్ ఆఫ్ ఫైనాన్స్‌లో హెచ్చరించింది. దేశంలో మరే రాష్ట్రం ఇంతటి భారీ గ్యారెంటీలను ఇవ్వలేదని తప్పుపట్టింది. గ్యారంటీ అప్పులు జీఎస్‌డీపీలో ఏకంగా 15.1 శాతానికి చేరాయని వెల్లడించింది. ఇందులో సింహభాగం 37 శాతం ఒక్క నీటిపారుదల రంగానికే పోతుండటం సరికాదని అభిప్రాయపడింది. రాష్ట్ర బడ్జెట్ అంచనాలకు, వాస్తవ రాబడులకు మధ్య ఏమాత్రం పొంతన లేదని వివరించింది. నిధులన్నీ సంక్షేమం, సబ్సిడీలకే పోతున్నాయని తెలిపింది. అయితే ఇదే సమయంలో భవిష్యత్‌కు కీలకమైన విద్య, వైద్య రంగాలను గాలికి వదిలేసిందని వ్యాఖ్యానించింది. బడ్జెట్ అంచనాలు ఏకంగా 21 శాతం వల్ల ఆర్థిక క్రమశిక్షణా రాహిత్యాన్ని సూచిస్తోందని పేర్కొంది. ఈ గ్యారెంటీలకు తోడు, ఈ ఏడాది మార్చి నాటికి అధికారికంగా చేసిన అప్పులు సైతం జీఎస్‌డీపీలో 26 శాతానికి చేరాయి. ఇది ఫిజికల్ రెస్పాన్సిబిలిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ (ఎఫ్‌ఆర్‌బిఎం) నిర్దేశించిన 20 శాతం పరిమితి కంటే చాలా ఎక్కువ కావడం విశేషం. బడ్జెట్ వెలుపల రాష్ట్రం చేసే అప్పులు 2024-25లో 2,697 కోట్లుగా ఉన్నాయి. రాష్ట్ర ఖజానాలో సబ్సిడీలకు పెద్ద పీట వేస్తున్న నేపథ్యంలో కీలకమైన మౌలిక రంగాలకు తీరని అన్యాయం జరుగుతోంది. రెవెన్యూ ఆదాయంలో 14 శాతం సబ్సిడీలకే పోతోందని, ఇందులో సింహభాగం కరెంట్ సబ్సిడీల కింద 76 శాతం వ్యయం అవుతోందని అభ్యంతరం వ్యక్తం చేసింది.

## తుఫాన్‌తో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### పత్తి రైతుల సంఘం

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త :** మొంథా తుపాన్ ప్రభావంతో రాష్ట్రంలో పంట నష్టపోయిన పత్తి రైతులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థికంగా ఆదుకోవాలని పత్తి రైతుల సంఘం రాష్ట్ర కో కన్వీనర్ చెల్పూరి రాము డిమాండ్ చేశారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో పత్తి తోటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో వర్షం ప్రభావంతో పత్తి పంట దెబ్బతిని రైతులు భారీగా నష్టపోయారన్నారు. చేతికందివచ్చిన పత్తి నీటి పాలై పెట్టుబడులు కూడా రాని పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే పంట నష్టంపై సర్వే నిర్వహించాలన్నారు. పత్తికి మద్దతు ధర పెంచాలన్నారు. రైతులు ఎంతో కష్టపడి పత్తిపంట సాగు చేస్తే చేతికి వచ్చే సమయంలో తుఫాన్ వచ్చి రైతులు నష్ట పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి పంటను నష్ట పోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఎకరాకు 50 వేల రూపాయల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

## తెలుగు వర్సిటీ సాహితీ పురస్కారాలకు సూచనల ఆహ్వానం : రిజిస్ట్రార్ హనుమంతరావు

**హైదరాబాద్ (నాంపల్లి), నవంబరు 6, ప్రభాతవార్త :** తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో ఉత్తమ రచనల్ని ప్రోత్స హించడానికి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వ విద్యాలయం ప్రతీయేటా సాహితీ పురస్కారాలను ప్రదానం చేస్తుంది. ఈమేరకు 2024, 2025 సంవత్సరాలకు ప్రదానం చేసే సాహితీ పురస్కారాల ఎంపికకు తెలంగాణ రాష్ట్రవ్యాప్త పాఠకులు, రచయితల నుండి విశ్వవిద్యాలయం సూచనలు కోరుతోందని రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు అన్నారు. వివిధ ప్రక్రియల్లో 2021 జనవరి నుండి 2024 డిసెంబరు మధ్యకాలంలో తొలి సారిగా ప్రచురణ పొందిన గ్రంథాల్లో పాఠకులు ఉత్తమంగా భావించిన గ్రంథాలను పరిగణనలోకి తీసుకోవడ జరుగుతుంది. రచయిత మరణించినప్పటికీ వారి రచనలు ఆయా మధ్యకాలంలో ప్రచురణ పొందివుంటే సూచించవచ్చు నన్నారు. వచన కవిత, పద్యకవిత, బాలసాహిత్యం, నవల, కథానికల సంపుటి, నాటకం/నాటికల సంపుటి, సాహిత్య విమర్శ, అనువాద సాహిత్యం, వచన రచన, రచయిత్రి ఉత్తమ గ్రంథం అనే 10 ప్రక్రియల్లో అన్నింటికిగానీ, కొన్నింటికిగానీ తమకు నచ్చిన గ్రంథాలను పురస్కారాలకు సూచించవచ్చును. సూచనలో ప్రక్రియ పేరు, గ్రంథం పేరు, రచయిత పేరు, చిరునామా, పేజీల సంఖ్య, ప్రచురణ సంవత్సరం, ప్రచురణకర్త పేరు తప్పక పేర్కొనాలి. రచయితలు కూడా తమ గ్రంథాలను స్వయంగా సూచించుకోవచ్చు. అనువాద సాహిత్య విభాగానికి తప్ప మిగతా విభాగాలకి అనువాదాలు, అనుసరణలు ఆమోదింపబడవు. వచన రచన ప్రక్రియలో సామాజిక, ఆర్థిక, తాత్త్విక, వైజ్ఞానిక, స్వీయచరిత్ర, దేశ చరిత్ర, సంస్కృతి, కళలకు సంబంధించిన గ్రంథాలు సూచించవచ్చును. అన్ని ప్రక్రియల్లో ప్రామాణికమైన మౌలిక గ్రంథాలనే సూచించాలి. కవితా సంపుటాలైతే కనీసం 60 పేజీలు, మిగతా ప్రక్రియల్లో గ్రంథాలు 96 పేజీలకు తగ్గరాదు. బాలసాహిత్యం, నాటకం ప్రక్రియల్లో పుటల పరిమితిలేదు. పాఠకులు/రచయితలు తమ దంఖాస్తు లను రిజిస్ట్రార్, సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వ విద్యాలయం, బాచుపల్లి ప్రాంగణం, సాయినగర్ రోడ్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, హైదరాబాద్-500118 చిరు నామాకు 25-11-2025 తేదీలోగా పంపవలసి ఉంటుందని రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంతరావు తెలిపారు.

## 8, 9 తేదీల్లో పౌరహక్కుల సంఘం రాష్ట్ర మహాసభలు

### హైదరాబాద్‌లో ఏర్పాట్లు

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర మహాసభలు ఈ నెల 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్నాయి. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రెండు రోజులపాటు తెలంగాణ రాష్ట్ర 3వ మహాసభలను నిర్వహించడానికి సంఘం ఏర్పాట్లు చేసింది. ఆపరేషన్ కగార్‌ను వ్యతిరేకిద్ధాం, జీవించే హక్కును కాపాడుకుందామనే నినాదంతో మహాసభలను నిర్వహించనున్నారు. మొదటి రోజైన శనివారం నాలుగు సెషన్‌లలో మహాసభలను నిర్వహించనున్నారు. రెండో రోజైన ఆదివారం అంతర్గత సమావేశాన్ని నిర్వహించనున్నట్టు నిర్వాహకులు ప్రకటించారు. గత ఐదు దశాబ్దాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోనూ బలమైన పౌరహక్కుల ఉద్యమాన్ని నిర్మిస్తూ ముందుకుసాగుతుందని తెలిపారు. సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న ఉద్యమం తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొంటూనే ప్రజలతో కలిసి హక్కుల ఉద్యమాన్ని నిర్మించడంలో ముందు వరుసలో ఉన్నది. నక్సల్బరీ, శ్రీకాకుళ సాయుధ రైతాంగం ఉద్యమంపై కొనసాగిన అణచివేత, నిర్బంధాన్ని ప్రశ్నిస్తూ 1973లో ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం శ్రీశ్రీ అధ్యక్షతన ఆవిర్భవించింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21లో పేర్కొన్న జీవించే హక్కు స్ఫూర్తిని ఎన్‌కౌంటర్ పేరుతో కార్యకర్తలను హతం చేస్తున్న స్థితిని ఆనాటి నుంచి నేటి వరకు వ్యతిరేకిస్తూనే పౌర హక్కుల సంఘం ఉద్యమాన్ని నిర్వహిస్తుంది. వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి మావోయిస్టు పార్టీని భూస్థాపితం చేస్తామని స్వయంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా పలు సందర్భాల్లో బహిరంగ వ్యాఖ్యలు చేశారు. దీన్ని సాధించేందుకు మావోయిస్టు పార్టీలోని నేతలనే కోవర్టులుగా మార్చుకుని వేల కోట్ల రూపాయలను అణచివేత కార్యకలాపాలకు కుమ్మరిస్తున్నారు. ఇందిరాగాంధీ మొదలు మోడీ వరకు ప్రాథమిక హక్కుల అణచివేతే తప్ప ప్రజాస్వామికంగా పరిపాలనకు ఈ దేశ ప్రజలు నోచుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేసింది.

## 4 కోట్ల విలువైన సొంత భూమిని వ్యవసాయ శాఖకు రిజిస్ట్రేషన్!

### పండిట్ నెహ్రూ బాటలో

### రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** దేశం కోసం నాడు జవహర్‌లాల్ నెహ్రూ తన ఇంటిని స్వాతంత్ర సమరం కోసం ఇచ్చాడంటే.. నేడు తెలంగాణలో రాష్ట్ర అభివృద్ధి కోసం రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి అత్యంత విలువైన భూమిని అందజేసి స్వర్గీయ పండిట్ నెహ్రూ ఆదర్శాలను ఆచరణలో పెట్టడానికి తన వంతు ప్రయత్నం చేశారు. కోదండరెడ్డి ఇచ్చినమాట ప్రకారం తన సొంత భూ మిని ప్రభుత్వానికి రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి రిజిస్ట్రేషన్ చేశారు. గురువారం ఇబ్రహీం పట్నం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అధికారికంగా వ్యవసాయ శాఖకు రిజిస్ట్రేషన్ చేశారు. రెండు నెలల క్రితమే సొంత గ్రామమైన యాచారం గ్రామంలోని 4 కోట్ల విలువచేసే 2వేల గజాల స్థలాన్ని, అందులోని భవనాన్ని వ్యవసాయ శాఖకు రాసివ్వనున్నట్లు ప్రకటిం చారు. యాచారం మండలంలోని రైతులు పండించే ఉత్పత్తుల నిల్వ, ఇతర వ్యవసాయ పరికరాలు, పనిముట్లు పెట్టుకోడానికి ఎంతో ఉపయోగకరంగా వుంది. ఇక శాశ్వతంగా రైతులకు ఉపయోగకరంగా ఉండాలంటే ప్రభుత్వానికి రాసిస్తే బాగుంటందనే ఆలోచనతో రైతు కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గతంలోనే ఈ విషయాన్ని స్వయంగా వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కలిసి వివరించారు. అయితే దానికి సంబంధించి అధికారికంగా రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగిసింది. ఇబ్రహీంపట్నం సబ్‌రిజిస్ట్రార్ హర్షన్ ఆధ్వర్యంలో రిజిస్ట్రే షన్ జరిగింది. ఈ ప్రక్రియలో వ్యవసాయ శాఖ తరపున రంగారెడ్డి జిల్లా వ్యవ సాయ అధికారి ఉషా, ఎడిఎ సుజాత, ఎఒ రవినాథ్, కమిషన్ అధికారి హరివెంకటప్రసాద్ పాల్గొన్నారు.



## బిజెపి, బిఆర్ఎస్ అబద్ధాలను జూబ్లీహిల్స్ ప్రజలు నమ్మరు

### మాజీ ఎంపి వి.హనుమంతరావు

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** బిజెపి బిఆర్ఎస్ రెండు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలు జూబ్లీ హిల్స్ ప్రజలు నమ్మరని మాజీ ఎంపి వి హనుమంతరావు ధీమా వ్యక్తంచేశారు. గాంధీభవన్‌లో గురువారం విలేఖరులతో మాట్లాడతూ బిజెపి, బిఆర్ఎస్ పార్టీ ఆరోపణలు కాంగ్రెస్ ప్రభుత్వం పైనే చేస్తున్నారనీ, గత పదేళ్లగా రాష్ట్రంలో, కేంద్రంలో ఉన్న రెండు పార్టీలు ఏమైనా అభివృద్ధి చేసి ఉంటే వాటిని చెప్పండని హితవు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం అభివృద్ధి కోసం 100 కోట్లు ఇస్తామని ప్రకటించారని గుర్తుచేశారు. బిఆర్ఎస్, బిజెపి రెండుపార్టీలు కూడా ప్రజలను మోసం చేస్తున్నా యనీ ఆరు గ్యారెంటీలు అన్ని అమలు చేసి తెలంగాణ ప్రజల కళ్ళలో ఆనందం నింపిన పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని ఆయన అన్నారు. రెండు పార్టీలు అధికారంలోకి వస్తే ఏమి చేస్తారో చెప్పాలి. మాటలు గారడి తప్ప చేసింది ఏమీ లేదు అని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ కు గెలిపిస్తే నియోజకవర్గం ను అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు.

రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ అన్ని సమస్య లను పరిష్కరిస్తామని తెలిపారు. మైనార్టీలకు క్యాబినెట్లో అవకాశం ఇవ్వలేదని ప్రతిపక్షాలు విమర్శలు చేశాయని ఆవేదన చెందారు మొహమ్మద్ అజారుద్దీన్‌కు మంత్రి మండలిలో అవకాశం కల్పిస్తే ప్రభుత్వం పైన విమర్శలు చేస్తున్నారని తెలిపారు. సన్నబియ్యం, డబుల్‌బెడ్ ఇల్లు, మహిళలకు ఫ్రీ బస్, నిరుద్యో గులకు 60 వేలపైగా ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేన రేంద్రమోదీ తన పాలనలో ఏమి చేశారో అర్థం కావడం లేదని అన్నారు. మహిళలకు 2500 రూపాయలు ఎన్నికలు తరువాత నుండి ఇవ్వబోతున్నామని అన్నారు స్పోర్ట్స్ సిటీ గా తెలంగాణ ను భారతదేశం లో మొదటి రాష్ట్రం గా రేవంత్ రెడ్డి మార్చబోతున్నారని తెలిపారు. మహిళల క్రికెట్ క్రీడాకారులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అభినందనలు తెలుపుతూ వారిని సన్మానించే కార్యక్రమాలు అతి త్వరలో చెయ్యబోతున్నా మని వివరించారు. పి జే ఆర్ చేసిన సేవలు ప్రజలు మర్చిపోరని అన్నారు. ముస్లింలు మైనార్టీలు నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు కోసం పోరాడే పార్టీ కాంగ్రెస్ పార్టీ, కులాలు, మతాలు, బడుగుబలహీన అన్నివర్గాల ప్రజలకు మద్దతు తెలిపే పార్టీ కాంగ్రెస్ అన్నారు.

## జూబ్లీహిల్స్ ప్రజలకు ఉచితంగా 17,647 మె.ట. సన్నబియ్యం

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదరబాద్,నవంబరు 6,ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జూబ్లీహిల్స్ ప్రజలకు 17647.920మె.ట. సన్నబియ్యం ఉచితంగా ఇస్తున్నామని పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో బిఆర్ఎస్ దొడ్డుబియ్యం 13879 మె.టమాత్రమే ఇచ్చేవారని వారికంటే 4వేల మె.ట. అధికంగా సన్నబియ్యం ఇస్తున్నామని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో రూ.58.32కోట్లు ఖర్చుచేస్తే ఇప్పుడు రూ. 94.52 కోట్లు సన్నబియ్యం ఇవ్వడం వల్ల ఖర్చు చేస్తున్నామని తెలిపారు. జూబ్లీహిల్స్‌లో గతంలో 47680 రేషన్‌కార్డులు ఉంటే వాటి సంఖ్య 14230కి పెంచి ఇప్పుడు 61910 కుటుంబాలకు రేషన్ బియ్యం ఇస్తున్నామని తెలిపారు. 2,39,886 మంది లబ్దిదారులు రేషన్ బియ్యం తింటున్నారని ఆయన తెలిపారు.




## నకిలీ సర్వేలతో ప్రజలను మభ్యపెడుతున్న బిఆర్ఎస్

### ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**హైదరబాద్,నవంబరు 6,ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీ ప్రజల్లో స్పందన బలం తగ్గిపోవడంతో ఫేక్ సర్వేలు చేపిస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఎమ్మెల్సీ బల్మూరి వెంకటర్ అన్నారు. గాంధీభవన్‌లో గురువారం విలేఖరులతో మాట్లాడుతూ బోగస్ సంస్థలకు డబ్బులు ఇచ్చి ఫేక్ సర్వేలతో కేడీ అండ్ కంపెనీ ఎన్నికలు ప్రచార సభల్లో వాడుకుంటున్నారని ఆరోపించారు. గత 10 ఏళ్ల లో తెలంగాణ ను దోచుకున్న బిఆర్ఎస్ పార్టీని ఎవరు నమ్మడం లేదని అన్నారు. జూబ్లీహిల్స్ కు పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఎన్ని కోట్లు నిధులు ఇచ్చారు, అభివృద్ధి ఏమి చేశారో బిఆర్ఎస్ పార్టీ బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రెండు ఏళ్లలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని నెరవేర్చమని అన్నారు. కెటిఆర్ మున్సిపల్ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఏ అభివృద్ధి పనులు చేశారో చెప్పాలని కోరారు. పదేళ్ల అధికారంలో బిఆర్ఎస్ పార్టీ చిన్న చిన్న సమస్యలు కూడా పరిష్కరించలేదని ఆవేదన చెందారు. మాగంటి గోపీనాథ్ మరణం తరువాత అసెంబ్లీలో సంతాపం తెలిపితే కెటిఆర్ఆ సభ హాజరు కాలేదు. నేడు మీ కుటుంబ లబ్ధి కోసం మాగంటి గోపీనాథ్ సతీమణిని ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 30,000 మెజార్టీ తో విజయ ఢంకా మోగించబోతున్నారు. బిఆర్ఎస్, బిజెపి రెండు దొంగ పార్టీలు వారిని నమ్మొద్దు. పదేళ్లలో బిఆర్ఎస్ పార్టీ చెయ్యని అభివృద్ధిని నేడు వాటినే సమస్యలుగా చూపిస్తున్నారు.

## విద్యుత్ అధికారుల ప్రజా బాట

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** ఎస్పీడీసీఎల్ పరిధిలో విద్యుత్ అధికారులు ప్రజా బాట చేపడుతున్నారు. సంస్థ పరిధిలోని నల్గొండ, మెదక్, మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉమ్మడి జిల్లాల్లో ప్రతి మంగళ, గురు మరియు శని వారాల్లో ఉన్నతాధికారుల నుండి కిందిస్థాయి సిబ్బంది వరకూ క్షేత్ర స్థాయిలో తనిఖీలు, వినియోగదారుల నుండి సలహాలు, ఫిర్యాదులు స్వీకరిస్తారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని సిఎండి కార్యాలయం గురువారం ఒక ప్రకటనలో వీటి వివరాలను వెల్లడించింది. ఆయా రోజుల్లో ఉదయం 8 నుండి 10.30 వరకు జరగనుందని తెలిందీ. ప్రజా బాటలో విద్యుత్ అధికారులు ఎల్టీ, 11 కేవీ/ 33 కేవీ లైన్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్, ఎబి స్విచ్ వంటి విద్యుత్ పరికరాలు పరిశీలించి, సమస్యలుంటే వాటిని వెంటనే పరిష్కరిస్తారని, దీని వలన విద్యుత్ నాణ్యత మెరుగు పడుతుందని, అలాగే ఫిర్యాదులు, నష్టాలు తగ్గుతాయని తెలింది.

## డ్రగ్స్ ఓవర్ డోస్‌తో యువకుడు మృతి..

### అపస్మారక స్థితిలోకి యువతి

**హైదరాబాద్ (అత్తాపూర్), నవంబరు 6, ప్రభాతవార్త :** డ్రగ్స్ ఓవర్‌డోస్‌తో ఓ యువకుడు మృతి, యువతి అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఘటన రాజేంద్రనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు వివరాల ప్రకారం.. శివారం పల్లిలోని కెన్‌వర్త్ అపార్ట్‌మెంట్‌లో పాతబస్తీ కాళాపత్తర్‌కు చెందిన అహ్మద్ అలి(28)సులేమాన్‌నగర్‌కు చెందిన అతని స్నేహితుడు సయ్యద్ బిన్,కర్నూలుకు చెందిన జరా,కొల్‌కత్తాకు చెందిన మమత బిస్వాప్(22)లు కలిసి బుధవారం రాత్రి రూమ్‌లో పార్టీ చేసుకున్నారు. అహ్మద్ అలికి డ్రగ్స్ ఓవర్ డోస్ ఎక్కువ అయి మృతి చెందినట్లు తెలిపారు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని పూర్తి వివరాలు సేకరించడం జరిగిందని అయితే అహ్మద్ అలీ డ్రగ్స్ నగరంలోని నిలోఫర్ కేఫ్ వద్ద కొనుగోలు చేసినట్లు గుర్తించామని పార్టీ చేసుకున్న వారికి పరీక్షలు నిర్వహించగా ముగ్గురికి డ్రగ్స్ పాజిటివ్ వచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## యాసంగిలో 20.10 లక్షల టన్నుల ఎరువులు

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** ప్రస్తుత యాసంగి సీజన్‌లో 20.10 లక్షల టన్నుల ఎరువులు రాష్ట్రానికి కేటాయించినట్లు వ్యవసాయ మంత్రి తుమ్మల తెలిపారు. ఇందులో 10.40 లక్షల టన్నుల యూరియా, 1.45 లక్షల టన్నుల డిఏపి, 7 లక్షల టన్నుల కాంప్లెక్స్ ఎరువులు, 65 వేల టన్నుల ఎమ్ఓపి, 60 వేల టన్నుల ఎస్ఎస్పి ఎరువులు ఉన్నాయన్నారు. హైదరాబాద్‌లో గురువారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రానికి కేటాయించిన 10.40 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాలో 6 లక్షల మెట్రిక్ టన్నులను అక్టోబర్, నవంబర్ మరియు డిసెంబర్ నెలల్లో నెలకు 2 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున సరఫరా చేయాల్సిందిగా కోరడం జరిగిందని చెప్పారు. కేటాయించిన ఎరువుల్లో 70 శాతం వరకు ముందస్తుగా తెప్పించుకున్నట్లయితే, తద్వారా నిరంతరం వచ్చే ఎరువులతో కలిపి రైతులకు అవసరమున్నంత మేరకు ఇబ్బందులు లేకుండా పంపిణీ చేయవచ్చని చెప్పారు. గత నెల నుండి ఇప్పటి వరకూ 1.88 లక్షల టన్నుల యూరియా సరఫరా అయినట్లు తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 1.43 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, 58 వేల టన్నుల డిఏపి, 2.09 లక్షల మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఈ బఫర్ నిల్వలు రానున్న రోజుల్లో మరింతగా పెరుగుతాయన్నారు. రాష్ట్రంలో యూరియా వినియోగం ప్రధానంగా డిసెంబరు మూడో వారం నుండి ఉంటుందని, ఈ సమయంలో ఎరువుల కొరత రాకుండా ఉండటానికి చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు. సమావేశంలో వ్యవసాయ డైరెక్టర్ గోపి తదితరులు పాల్గొన్నారు.




## రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

### వర్షాల నష్టాన్ని అధిగమించాలి

### సింగరేణి సిఎండి బలరామ్

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తికి సంబంధించి జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాలని సింగరేణి సిఎండి ఎన్ బలరామ్ సూచించారు. ఇందుకు గాను రోజుకు 2.4 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా సాధించాలన్నారు. హైదరాబాద్‌లో గురువారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఈ ఏడాది కురిసిన భారీ వర్షాల వల్ల తొలి అర్థ సంవత్సరంలో అన్ని విభాగాల్లో కొంచెం వెనకబడి ఉన్నామని, ఇప్పుడు వర్షాలు పూర్తిగా తగ్గిపోయినందున ఉత్పత్తిని గణనీయంగా పెంచి లోటును భర్తీ చేసుకొని లక్ష్యాలు సాధించాలన్నారు. ఈ నెలలో సాధించాల్సిన 72 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా లక్ష్యాన్ని పూర్తి చేయాలని తెలిపారు. అలాగే రోజుకు కనీసం 13 లక్షల 75 వేల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ను తొలగించాలని చెప్పారు. మైనింగ్ తో పాటు పర్యావరణ, రక్షణ తదితర దస్త్రాలు పెండింగ్ లో లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని స్పష్టం చేశారు. రక్షణ విషయంలో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. సింగరేణి సంస్థను సంపూర్ణంగా ప్రమాదరహిత కంపెనీ గా రూపుదిద్దాలని నిర్ణయించుకున్నామని అందుకు అనుగుణంగా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా భూగర్భ గనుల్లో తనిఖీలు పెంచాలని సూచించారు. కొత్తగూడెం గనికి సంబంధించి అన్ని అనుమతులు లభించిన నేపథ్యంలో మార్చి కల్లా కనీసం 6 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించాలని ఆదేశించారు. అలాగే మిగిలిన కొత్త గనుల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె. వెంకటేశ్వర్లు, గౌతమ్, తిరుమలరావు తదిరులు పాల్గొన్నారు.

## 2008 డిఎస్సీ కాంట్రాక్ట్ ఉపాధ్యాయుల కొనసాగింపు ఉత్తర్వులు జారీ

### రూ. 31,040 వేతనం చెల్లింపు

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లో 2008 డిఎస్సి ద్వారా ఎంపికైన కాంట్రాక్ట్ టీచర్లను ఏడాదిపాటు కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు సం బంధించిన ఉత్తర్వులను పాఠశాల విద్య శాఖ డైరెక్టర్ గురువారం జారీ చేశారు. 2008 డిఎస్సి ద్వారా కాంట్రాక్ట్ ఎస్జిటిలుగా నియమితులైన 1225 మందిని మరో ఏడాది పాటు కొనసాగించడానికి ఆర్థిక శాఖ అనుమతించడంతో వారిని కొనసాగించడానికి అనుమతిస్తూ పాఠశాల విద్య శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ ఉత్తర్వులు జారీ చేశారు. ఏప్రిల్ 1, 2025 నుంచి మార్చి 31, 2026 వరకు వారిని కొనసాగిస్తున్నట్టు పేర్కొంటూ డిఈవోలకు లేఖలు రాశారు. కాంట్రాక్ట్ ఎస్జిటీలుగా ఎంపికైన వారి వివరాలను ఐఎఫ్ఎంఐఎస్ ఫోర్టల్‌లో వారి వివరాలను అప్‌లోడ్ చేయాలని సూచించారు. డిబిటీ విధానంలో వేతనాలను చెల్లించనున్నారు. వారికి నెలకు రూ.31,040 వేతనం చెల్లించనున్నట్టు పేర్కొన్నారు.

## ఎసిబి వలలో మరో ప్రభుత్వ అధికారి

### రూ. 75 వేలు లంచం తీసుకుంటూ దొరికిన డిసిఎస్ఒ డిఎం నర్సింగరావు

**ఆసిఫాబాద్, నవంబర్ 6, ప్రభాతవార్త:** రైస్ మిల్ యజమాని వద్ద జిల్లా పౌర సరఫరాల శాఖ డిఎం రూ. 75 వేల తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న సంఘటన గురువారం సాయంత్రం కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో చోటుచేసుకుంది. అదిలాబాద్ ఏసిబి డిఎస్పి మధు తెలిపిన వివరాల ప్రకారం రైస్ మిల్ నుండి సిఎంఆర్ బియ్యంను నాణ్యత ప్రమాణాలను పరిశీలించి ధ్రువీకరణ పత్రాలు ఇచ్చేందుకు ఒక్కో లారీకి రూ. 25 వేల డిఎం నర్సింగరావు డిమాండ్ చేయడంతో బాధితుడు ఏసీబీని ఆశ్రయించారు. గురువారం సాయంత్రం రెబ్బెన మండలంలోని కైర్గాం వద్ద దహెగాం మండలానికి చెందిన రైస్‌మిల్ యజమాని సందీప్ మూడు లారీలకు సంబంధించిన రూ. 75 వేల డిఎం నర్సింగరావు కు ఇస్తుండగా ఏసిబి అధికారులు పక్కా ప్రణాళిక ప్రకారం దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు ఎసిబి డిఎస్పి తెలిపారు. నర్సింగరావు తోపాటు కార్యాలయంలో పనిచేసే ఔట్సోర్సింగ్ ఉద్యోగి మణికంఠను అదుపులోకి తీసుకొని కార్యాలయంలో విచారణ చేపట్టారు. బాధితుడు నుండి ఇప్పటికే 16 లారీలకు సంబంధించిన డబ్బులు పౌరసరఫరాల శాఖ అధికారులు తీసుకున్నట్లు డిఎస్పి వెల్లడించారు. ప్రభుత్వ అధికారులు లంచం కోసం సామాన్య జనాన్ని వేధింపులకు గురిచేస్తే 1064, 9154388963 (అదిలాబాద్ ఎసిబి డిఎస్పి)లో సమాచారం ఇవ్వచ్చని తెలిపారు. జిల్లాలో 20 రోజుల వ్యవధిలో రెండో అవినీతి కేసు కావడంతో ప్రజలకు ప్రభుత్వ అధికారులపై నమ్మకం పోతోంది. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఇంచార్జి కోపరేటివ్ బ్యాంక్ అధికారి మాంచెరియల్ లో ఎసిబి వలలో చిక్కుకున్న విషయం అందరికి తెలిసిందే.



లంచం తీసుకుంటూ దొరికిన డిసిఎస్ఒ డిఎం నర్సింగరావు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి మణికంఠ

# దేశంలోనే ప్రథమ స్థానంలో ఉన్నాం.. దాన్ని నిలిపే బాధ్యత మీదే

### గ్రూప్-1లో ఎంపికైన 112 మంది డిఎస్పీలకు శిక్షణను ప్రారంభించిన డిజిపి శివధర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 6:** గ్రూప్ 1లో ఎంపికైన 112 మంది డీఎస్పీలకు ట్రైనింగ్ కార్యక్రమం ప్రారంభమైంది. దేశంలోనే తెలంగాణ పోలీస్ శాఖ ప్రథమ స్థానంలో ఉందని ఆ స్థాయిని నిలుపుకోవలసిన బాధ్యత ప్రొబేషనరీ డీఎస్పీల పైన కూడా ఉందని డైరెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ బి.శివధర్ రెడ్డి అన్నారు. ఆర్బీవీఆర్ఆర్ రాష్ట్ర పోలీస్ అకాడమీలో గురువారం జరిగిన ప్రొబేషనరీ డిప్యూటీ సూపరింటెండెంట్ల శిక్షణ ప్రారంభ కార్యక్రమానికి డిజిపి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. దేశంలోనే అగ్రగామిగా నిలిచిన తెలంగాణ పోలీస్ కుటుంబంలోకి అడుగుపెడుతున్న 112 మంది ప్రొబేషనరీ డిఎస్పీలతో కూడుకున్న అతి పెద్ద బ్యాచ్ ఇదేనని వెల్లడించారు. రానున్న పది నెలల శిక్షణ కాలం మీ నాయకత్వ పయనానికి అకాడమీ పునాది వేస్తుందని, ఈ అకాడమీ వాతావరణం మీలో క్రమశిక్షణ, సమయపాలన, దృక్పథంలో మార్పు తీసుకొస్తుందని పేర్కొన్నారు. డిజిపి మాట్లాడుతూ....పోలీస్ అధికారి కేవలం చట్టాన్ని అమలు చేయడమే కాకుండా దాని ఆత్మను అర్థం చేసుకోవాలని, నిష్పాక్షికత, ఓర్పు, సహానుభూతి వంటి విలువలే ఒక అధికారిని ఉత్తమంగా తీర్చిదిద్దుతాయని తెలిపారు. ప్రజలు మిమ్మల్ని అధికారులుగా కాదు న్యాయప్రతినిధులుగా చూస్తారని చెప్పారు. శిక్షణ కఠినమైనదే అయినా ప్రతి క్రమశిక్షణా చర్యలో ఒక అర్థం ఉందని, డ్రిల్, వ్యాయామం, సమిష్టి కృషి ఇవన్నీ మీలో ఆత్మనిగ్రహం పెంచుతాయని ప్రొబేషనరీ డిఎస్పిలకు వివరించారు. క్రమశిక్షణ అంటే శిక్ష కాదు, సంసిద్ధత అని స్పష్టం చేశారు. గ్రేహౌండ్స్, ఆక్టోపస్, సీఐ సెల్, టిజీసీఎస్‌బీ, ఈగిల్ వంటి ప్రత్యేక సంస్థల ద్వారా తెలంగాణ పోలీస్ ఆధునిక పోలీసింగ్‌లో దేశానికి ఆదర్శంగా నిలిచిందని, కమాండ్ కంట్రోల్ సెంటర్, షీ టీమ్స్, భరోసా సెంటర్స్, కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలు ప్రజలతో మమేకమయ్యే ప్రయత్నాలకు నిదర్శనాలని తెలిపారు. ఈ బ్యాచ్‌లో 38 మంది మహిళా అధికారులు ఉండటం గర్వకారణమని, తెలంగాణ పోలీస్ భవిష్యత్తు మీరే అని అన్నారు. గౌరవం, సమానత్వం ఇక్కడి నుంచే ప్రారంభమవ్వాలని సూచించారు. నాయకత్వం అధికారంతో ప్రారంభమవదని, మీ ప్రవర్తన, నిజాయితీ, సహానుభూతి, సహచరుల పట్ల సానుకూలత ఇవే నిజమైన నాయకత్వ లక్షణాలని అన్నారు. ఇతరులను నడిపించాలంటే ముందుగా సేవ నేర్చుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రజలు తమ పోలీసులపై అపార విశ్వాసం కలిగి ఉన్నారని, ఆ విశ్వాసం మనం సంపాదించుకున్నదని, సేవతో గౌరవం పొందడం మన నినాదమని తెలిపారు. యూనిఫాం ధరించే ప్రతి సారి ఆ విలువలు మీ ప్రవర్తనలో ప్రతిఫలించాలన్నారు. ప్రొబేషనరీ అధికారులకు మూడు ప్రాథమిక విలువలను పాటించాలని సూచించారు. నిజాయితీ, సహానుభూతి, వృత్తి నైపుణ్యత. ఎవరూ చూడని వేళల్లో కూడా సత్యనిష్ఠగా ఉండాలని, పౌరుడి భావనను అర్థం చేసుకోవాలని, పనిలో ప్రావీణ్యం సాధించాలని తెలిపారు. పోలీస్ అధికారికి నిజమైన అధికారం యూనిఫాం మీద ఉన్న నక్షత్రాల వల్ల రాదనీ,ప్రజల కళ్లలో కనిపించే విశ్వాసం వల్ల వస్తుందని చెప్పారు. భద్రత, గౌరవం, న్యాయం, వృత్తి నైపుణ్యతకు ప్రతీకలుగా నిలవాలని ఆకాంక్షించారు. కొత్తగా రిక్రూట్ అయిన మహిళా డీఎస్పీలు వచ్చే తరానికి ఆదర్శంగా నిలవాలన్నారు. ట్రైనింగ్‌లో స్నేహపూర్వకంగా ఉంటూ.. ఒకరికి ఒకరు తోడ్పాటు అందించుకోవాలని సూచించారు. ఇంటెగ్రిటీ, ఎంపథీ, ప్రొఫెషనల్ ఎక్స్‌లెన్స్.. ఈ మూడు ముఖ్యంగా గుర్తించుకోవాలని అన్నారు. ఈ వంద మంది ట్రైనింగ్‌లోనే కాదు.. బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడా కాంటాక్ట్‌లో ఉండాలని తెలిపారు. పోలీసింగ్‌కు నెట్‌వర్క్ చాలా ముఖ్యమని ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు. అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్ మాట్లాడుతూ.... పది నెలపాటు జరగనున్న శిక్షణ కార్యక్రమానికి సంసిద్ధులై ఉండాలని అన్నారు. మొదటి దశలో 42 వారాలపాటు శిక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సిలబస్ కాపీలను డిజిపి ఆవిష్కరించారు. శిక్షణ పొందుతున్న ట్రైనీలు వారి అనుభవాలను పంచుకున్నారు. శిక్షణ ప్రారంభ కార్యక్రమం సందర్భంగా పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిష్ట్, టీజీ సీఎస్బి డైరెక్టర్ శిఖా గోయల్, ఈగల్ డైరెక్టర్ సందీప్ శాండిల్యా, శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్, పోలీస్ కమిషనర్లు వి.సి .సజ్జనార్ (హైదరాబాద్), సుధీర్ బాబు(రాచకొండ), అవినాష్ మహంతి (సైబరాబాద్), ఐజిపిలు ఎస్ చంద్రశేఖర్ రెడ్డి, ఎం .రమేష్, రమేష్ నాయుడు, అకాడమీ డిప్యూటీ డైరెక్టర్లు ఎన్.వెంకటేశ్వర్లు, మురళీధర్, జి కవిత తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర పోలీస్ అకాడమీలో గురువారం జరిగిన ప్రొబేషనరీ డిప్యూటీ సూపరింటెండెంట్ల శిక్షణ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తున్న డిజిపి శివధర్‌రెడ్డి

## ప్రభుత్వ బడుల్లో కంప్యూటర్ టీచర్ల నియామకానికి కసరత్తు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 6:** తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలల్లోని కంప్యూటర్ ల్యాబ్‌లు అందుబాటులో ఉన్నప్పటికీ వాటిలో పని చేసేందుకు కంప్యూటర్ టీచర్లు లేరు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ఐసీటీ ఇన్‌స్ట్రక్టర్లను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు, అంతకంటే ఎక్కువ కంప్యూటర్లు ఉన్న పాఠశాలలు 2,837 ఉన్నాయి. అయితే వాటిని సరిగా వినియో గించుకోవడంతో అవి నిరుపయోగంగా మారాయి. వాటిని వినియోగించుకుని విద్యార్థులకు కంప్యూటర్‌పై శిక్షణ ఇచ్చేందుకు పొరుగు సేవల(ఔట్ సోర్సింగ్) విధానంలో కొత్తవారిని నియమించనున్నారు. దీని కోసం త్వరలో తెలంగాణ టెక్నాలజీ సర్వీసెస్ (టీజీటీఎస్) ద్వారా నియామక ప్రక్రియ చేపట్టనున్నారు. ఎంపికైన వారికి గౌరవ వేతనంగా నెలకు రూ.15 వేల చొప్పున ఏడాదిలో పది నెలల పాటు చెల్లిస్తారు. దీనికోసం సమగ్ర శిక్షా నిధులను వినియోగించ నున్నారు. సుమారు ఇరవై సంవత్సరాల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో సుమారు 4,200 ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు కంప్యూటర్లు సమకూర్చారు. ఐదేళ్ల కాలపరిమితికి కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్లను నియమించారు.

తర్వాత వారిని తొలగించడంతో కంప్యూటర్లు ఆన్ చేసేవారు లేక పోవడంతో అవి ఎందుకూ పనికిరాకుండా పోయాయి. కృత్రిమ మేధ (ఏఐ)తో పిల్లల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచాలని విద్యాశాఖ భావించింది. దీనికోసం బెంగళూరుకు చెందిన ఏక్‌స్టెప్ ఫౌండేషన్ సహకారంతో గత ఏడాది ఫిబ్రవరి నుంచి తెలంగాణ రాష్ట్రంలోని 1,354 పాఠశాలల్లో అసిస్టెడ్ లాంగ్వేజ్ అండ్ మ్యాథ్స్ లెర్నింగ్ ప్రోగ్రామ్‌ను అమలు చేస్తోంది. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి పిల్లలకు గణితం, సైన్స్ పాఠాలు సమగ్రంగా అర్థమయ్యేందుకు ఆన్‌లైన్ విధానంలో ఆరో తరగతి నుంచి ఇంటర్ వరకు ఖాన్ అకాడమీ తరగతులను ప్రారంభిం చారు. ఇవన్నీ సమర్థంగా అమలు కావాలంటే కంప్యూటర్లపై అవగాహన ఉన్న బోధకులు అవసరం. ఈ కారణంగానే నియామక ప్రక్రియ కోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.

## బిఆర్ఎస్ సెంటిమెంట్ మాటలు వింటే గోసపడతాం

### ఆలోచించి ఓటు వేయండి: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ) నవంబరు 6, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా రహమత్‌నగర్ డివిజన్‌లో రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రహమత్‌నగర్ డివిజన్ లో పరిధిలో గడపగడపకు తిరుగుతూ రహమత్‌నగర్ వాసులను ఆప్యాయంగా పలకరించి హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. మంత్రి కోమటిరెడ్డితో పాటు మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య స్థానిక నాయకులతో కలిసి రహమత్‌నగర్ చౌరస్తా నుంచి పలు బస్తీల్లో పర్యటించి సుదీర్ఘంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే నియోజకవర్గంలో జరిగే అభివృద్ధిని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే సంక్షేమం,పేద ప్రజలను కడుపులో పెట్టుకుని కాపాడే పార్టీ కాంగ్రెస్ మాత్రమే అన్నారు. ఏళ్ల తరబడి పేరుకుపోయిన సమస్యలు పరిష్కారం చేసుకునేందుకు జూబ్లీహిల్స్ ప్రజలకు దక్కిన గొప్ప సదావకాశం అని అన్నారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే సమిష్టిగా సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులందరం కలిసి సమిష్టిగా కృషి చేసి నియోజకవర్గం అభివృద్ధి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే హైదరాబాద్ అభివృద్ధి జరిగిందన్నారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఆలోచనలతో ప్రపంచం లోనే మేటి నగరంగా అన్ని హంగులతో ఫ్యూచర్ నిర్మిస్తున్నామని తెలిపారు. జూబ్లీహిల్స్‌లో ఓటమిని అంగీకరించి సెంట ిమెంట్‌కు అబద్ధపు ప్రచారాలకు తెరలేపిందన్నారు. పదేళ్ల వాళ్లు చేసిన అభివృద్ధిని చెప్పుకోకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారన్నారు. అసెంబ్లీకి రాని కేసీఆర్ రెండేళ్లలో అధికారంలోకి ఎలా వస్తాడని ప్రశ్నిం చారు. వచ్చే ఐదేళ్లు కూడా కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని మంత్రి కోమటిరెడ్డి తేల్చి చెప్పారు. ఓటమి ఖాయమని తెలిసి కేటీఆర్ ఫ్రస్టేషన్‌లో మాట్లాడుతున్నారన్నారు. బీఆర్ఎస్ సెంటిమెంట్ మాటలు నమ్మి మోసపోతే.. గోసపడతారని ప్రజలు ఆలోచన చేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మీ సమస్యలపై పరిష్కరించే బాధ్యత మేం తీసుకుంటాం. కంటోన్మెంట్‌లో జరుగుతున్న అభివృద్ధి కంటే రెట్టింపు అభివృద్ధి జూబ్లీహిల్స్‌లో చేసి చూపిస్తామని మంత్రి కోమటిరెడ్డి హామీ ఇచ్చారు.



రహమత్‌నగర్ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి.

## మాగంటి సునీతకు ఫ్యామిలిమెంబర్ సర్టిఫికెట్ జారీపై వివాదం

### అభ్యంతరం వ్యక్తం చేసిన గోపీనాథ్ మొదటి భార్య మాలినిదేవి

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), నవంబరు 6, ప్రభాతవార్త:** జూబ్లీహిల్ స్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటిచేస్తున్న మాగంటి సునీతకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ జారీ చేయటంపై వివాదం రేగింది. మాగంటి గోపినాథ్ మొదటి భార్య మాలినీదేవి అభ్యంతరం వ్యక్తం చేయటం వివాదస్పదంగా మారుతోంది. మాగంటి గోపినాథ్ భార్య సునీతకు ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్‌ను శేరిలింగంపల్లి మండల తహాశిల్దార్ జారీ చేయటంపై ఏవిధంగా జారీ చేస్తారంటూ గోపినాథ్ మొదటిభార్య మాలినీదేవి, ఆమె కుమారుడు తారక్ ప్రద్యుమ్న ఫిర్యాదు.చేశారు. వారి ఫిర్యాదుపై తహశిల్దార్ గురువారం విచారణ చేపట్టారు. ఈ విచారణపై హియరింగ్‌కు పిలుపు నివ్వడంతో నవంబర్ 25 వ తేదిన మాగంటి గోపీనాథ్ తల్లితో పాటు మొదటిభార్య మాలినీదేవి హాజరుకానున్నారు. కాగా జూబ్లీహిల్ స్ ఎమ్మెల్యే దివంగత మాగంటి గోపినాథ్ మృతిచెందిన అనంతరం మాగంటి సునీత శేరిలింగంపలి ్ల మండల తహాశీల్దార్‌కు ఫ్యామిలి మెంబర్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తుచేసుకోగా ఈ మేరకు మండల తహాశీల్దార్ ఫ్యామిలి మెంబర్ సర్టిఫికెట్‌ను జారీ చేశారు. కాగా మాగంటి గోపీనాథ్ భార్యగా సునీత జూబ్లీహిల్స్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటికి దిగారు. మాగంటి గోపీనాథ్ మొదటిభార్యగా మాలినీదేవికి విడాకులు ఇవ్వకుండా సునీత ఫ్యామిలి మెంబర్ ఏలా అవుతుందని, సునీత, గోపీనాథ్ భార్య కాదని గోపీనాథ్ తల్లి మహానంద కుమారి మీడియాకు వెల్లడించారు. తమ పోరాటం కొనసాగు తుందని, అన్ని లీగల్ అంశాలతో శేరి లింగం పల్లి మండల తహశీల్దార్ వద్ద విచారణకు హాజరుకావడం జరిగిందని గోపీనాథ్ కుమారుడు తెలిపారు.

## రేపు ప్రైవేటు కాలేజీల బోధన, బోధనేతర సిబ్బంది స్వాంతన సభ

**హైదరాబాద్, నవంబరు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు కాలేజీలకు ప్రభుత్వం నుంచి రావల్సిన ఫీజురీయింబర్స్‌మెంట్ బకాలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 3 నుంచి కాలేజీ యాజమాన్యాలు ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య(ఫాతి) అధ్వర్యంలో నిరవధిక బంద్‌ను పాటిస్తున్నాయి. అందులో భాగంగా ఈ నెల 8న ప్రైవేటు కాలేజీల్లో పనిచేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందితో ఎల్‌బి స్టేడియంలో తెలంగాణ అధ్యాపక సాంత్వన సభ పేరుతో సభను ఏర్పాటు చేయాలని ఫాతి నిర్ణయించింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఈ మీటింగ్ జరగకుండా అంతకంటే ముందే యాజమాన్యాలతో చర్చలు జరిపి.. సభ జరగకుండా చూడాలని చూస్తోంది. అందులో భాగంగా ఇప్పటికే ఫాతి సంఘం నేతలతో ప్రభుత్వ అధికారులు చర్చలు జరిపినట్టు తెలుస్తోంది. వారితో జరిపిన చర్చల నేపథ్యంలో ప్రభుత్వానికి వారి డిమాండ్లను చేరవేస్తూ.. ప్రభుత్వ నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఫాతి నేతలు చెబుతున్నట్టు మొత్తం 10వేల కోట్లలో సగం అమౌంట్ రూ. 5వేల కోట్లను ప్రభుత్వం ఇప్పటికిప్పుడు రిలీజ్ చేయడానికి సిద్ధంగా లేనప్పటికీ.. కొంత నిధులను విడుదల చేసి.. వారితో ఈ నెల 8న జరిగే సభతోపాటు ఈ నెల 15న విద్యార్థులతో జరపతలపెట్టిన భారీ మీటింగ్‌ను కూడా రద్దు చేయించాలనే యోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. అందుకోసం ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం నియమించిన కమిటీ అత్యవసరంగా సమావేశమైనట్టు తెలిసింది. అయితే ఈ సమావేశంలో ఎటువంటి నిర్ణయం తీసుకున్నారనేది తెలియాల్సి ఉంది. నేటి సాయంత్రం వరకు ఫీజురీయింబర్స్‌మెంట్‌లో భాగంగా గతంలో టోకెన్లు జారీ చేసిన రూ. 1200 కోట్లలో ఇప్పటికే రూ. 300 కోట్లను విడుదల చేసిన నేపథ్యంలో మరో రూ. 450 నుంచి రూ. 500 కోట్ల వరకు విడుదల చేయడానికి ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినప్పటికీ .. యాజమాన్యాల తరపునుంచి సాను కూల స్పందన లేకపోవడంతో.. చర్చలు సఫలం కాలన్నట్టు తెలుస్తోంది.

### ఎల్‌బి స్టేడియంలో ఏర్పాటు చేసిన ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య

### రూ. 500 కోట్లు విడుదల చేస్తామంటున్న సర్కార్!

### 8న మధ్యాహ్నం ఎల్‌బి స్టేడియంలో అధ్యాపకుల సాంత్వన సభ

తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రైవేట్ అనుబంధ కళాశాలల యాజమాన్యాలు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులకు తెలంగాణ ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య (ఫాతి) తెలియజేయాలనుకుంటున్నది ఏంటంటే.. ప్రైవేట్ అన్ ఎయిడెడ్ సంస్థలు ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలను, ముఖ్యంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ సంక్షోభం, రాష్ట్రంలో ఉన్నత విద్య స్థిరత్వానికి ముప్పు కలిగించే తీవ్రమైన ఆర్థిక సవాళ్లను పరిష్కరించడానికి రెండు ముఖ్యమైన రాష్ట్ర స్థాయి సమావేశాలను నిర్వహిస్తున్నట్టు తెలిపింది. రాష్ట్ర స్థాయి ప్రైవేట్ అనుబంధ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది సమావేశం ఈ నెల 8న (శనివారం) మధ్యాహ్నం 1గంటల నుండి హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లోని లాల్ బహదూర్ స్టేడియంలో జరుగుతుందని ప్రకటించింది.

ఈ నెల 11న జరగాల్సిన రాష్ట్ర స్థాయి ప్రైవేట్ కళాశాల విద్యార్థుల సమావేశం సాంకేతిక కారణాల వల్ల ఇప్పుడు ఈ నెల 15 (శనివారం)కి వాయిదా వేసినట్టు తెలిపారు.

## బిఆర్ఎస్, కాంగ్రెస్ చేసింది శూన్యం

### కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్) నవంబరు 6, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు చేసింది శూన్యమని కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన గురువారం నియోజకవర్గంలో యూసుఫ్ గూడ ప్రాంతంలో జనసేనతో కలిసి రోడ్డుషో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండేళ్లలో ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. గ్యారెంటీలు అడిగితే ఫ్రీ బస్ అంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి ఇచ్చే సన్నబియ్యంలో మెజారిటీ వాటా కేంద్రానిదేనని కిషన్ రెడ్డి అన్నారు.ఖిముస్లింలు కాంగ్రెస్ పార్టీకి ఇజ్జత్ అంటావు. మరి హిందువులు ఇజ్జత్ కాదా మిస్టర్ రేవంత్ రెడ్డిఖి అని కిషన్ రెడ్డి నిలదీశారు. ఎర్రగడ్డలో ఖబరస్థాన్ కోసం స్థలం ఇచ్చేందుకు మనసొచ్చింది కాని బంజారాహిల్స్ పెద్దమ్మ తల్లి గుడికి 50 గజాలు ఇవ్వడానికి ఎందుకు మనసొప్పలేదని ఆయన ప్రశ్నించారు. హిందువుల మీద దాడులు జరుగుతున్నా పట్టించుకోవు. ఎన్నాళ్లు మజ్లిస్ ను భుజాన ఎక్కించుకొంటావు, ఎన్నాళ్లు మజ్లిస్ ను భుజాన వేసుకుని తిరుగుతావో తిరుగు ప్రజలే తగిన రీతిలో గుణపాఠం చెబుతారని ఆయన అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ జూబ్లీహిల్స్ ను పూర్తిగా నిరక్ష ్యం చేసిందన్నారు. అభివృద్ధికి జూబ్లీహిల్స్ ఆమడదూరంలో ఉందని ఆయన విమర్శించారు. సానుభూతి వోట్లతో అధికారంలోరావాలని యత్నిస్తుందని ఆయన అన్నారు. జూబ్లీహిల్స్ వెనుకబాటుతనానికి బిఆర్ఎస్ పూర్తి భాధ్యత వహించాలన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు బిజెపికి పట్టం కట్టడానికి సిద్దంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ప్రజలు తగిన రీతిలో గుణ పాఠం చెప్పగలరని కిషన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు, ఎంపీ రఘునందన్ రావు, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## దేవసేనపై ఆరోపణలు అవాస్తవం: ఐఎఎస్‌లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 6:** విద్యాశాఖ ఇన్‌చార్జ్ కార్యదర్శి దేవసేనపై ప్రవేట్ కాలేజీల సంఘం చేసిన ఆరోపణలు నిరాధారం,అవాస్తవమని రాష్ట్ర ఐఎఎస్‌ల అధికారుల అసోసియేషన్ ఖండించింది. ప్రతి ఆరోపణలు ఆమెను తక్కువ చేసేవే కాకుండా సివిల్ సర్వీసెస్ నైతికతను సమగ్రతను దెబ్బతీసేవిగా ఉన్నాయని పేర్కొంది. ఆరోపణలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. విధుల్లో అనేక సవాళ్లు ఎదుర్కొంటూ అంకితభావంతో పనిచేసే అధికారులపై ఆరోపణలు తగవని హితవు పలికింది.

## జూబ్లీహిల్స్ ప్రజలిచ్చే తీర్పు కాంగ్రెస్, బిఆర్ఎస్‌కు కనువిప్పు కావాలి

### కేంద్రమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్ (యూసుఫ్‌గూడ), నవంబరు 6, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు ఇచ్చే తీర్పు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు కనువిప్పు కావాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. గురువారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా నియోజకవర్గం బీజేపీ అభ్యర్థికి మద్దతుగా బోరబండలో రోడ్‌షోలో కేంద్రమంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ మేం మీటింగ్ పెట్టుకుంటే ఎవరికి ఎందు నొప్పి అనుమతి ఇచ్చి రద్దు చేస్తారా? మీ పరిమిషన్‌ను సంకలో పెట్టుకోండి పాత బస్తీలోనే సభ పెట్టి తమ సత్తా చూపించామని ఈ బోరబండ మాది బరాబర్ సభ పెడతాం.. కాషాయ జెండాను రెపరెపలాడిస్తామన్నారు. కాంగ్రెస్ ముస్లీల మాదిరి టోపీ పెట్టుకున్నారు. నమాజ్ పేరుతో డ్రామాలు ఆడుతున్నారని నేను అట్లాంటి పని చేయను ఎందుకంటే నేను హిందువును. ఇతర మతాలను గౌరవిస్తా తప్ప కించపర్చను. టోపీ పెట్టుకునే పరిస్థితే వస్తే తల నరుక్కుంటా అని గట్టిగా వక్కానించారు. బండి సంజయ్‌ను ఆపడం మీ తరం కాదని ఇది మీ అయ్య జాగీరా.. కేసీఆర్ గడీలు బద్దలు కొట్టి ఫామ్ హౌస్ కొట్టింది మేం. కేసీఆర్ పెద్ద మూర్ఖుడు.. ఆయన కొడుకు ఇంకా మూర్ఖుడు అన్నారు. ఈ మధ్య జనతా గ్యారేజ్ డైలాగ్ కొడుతున్నాడని మూడేళ్ల తర్వాత వాళ్ల అయ్య బయటకు వస్తాడట సీఎం అవుతాడట జనం చస్తుంటే రాడు.. రైతులు అల్లాడుతుంటే రాడు. యాక్సిడెంట్ అయ్యి జనం పోతుంటే రాడు. ఇక సీఎం ఎక్కడ అవుతాడని అన్నారు.

## ఎసిబి వలలో ఎఇఒ గాడిపెల్లి సందీప్

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అనేపురం గ్రామానికి చెందిన ఏఈవో గాడిపెల్లి సందీప్ ఏసీబీకి చిక్కిన సంఘటన గురువారం చొటుచేసుకుంది. ఏసీబీ డిఎస్పి సాంబయ్య తెలిపిన వివరాల ప్రకారం అనేపురం గ్రామానికి చెందిన రైతు బిక్కు గత నెల 14న మృతిచెందగా నామినిగా ఉన్న అతని కుమారుడు రైతు బీమా కోసం గత నెల 30న అన్ని ద్రవీకరణ పత్రాలతో మరిపెడ వ్యవసాయ శాఖ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకున్నాడు. ఈ క్రమంలో ఆనేపురం క్లస్టర్ ఏఈవో సందీప్ సదరు రైతు కుమారునితో రూ.20వేలు ఇస్తేనే ఆన్‌లైన్‌లో నమోదు చేస్తామని డిమాండ్ చేయడంతో అధికారికి లంచం ఇచ్చి పని చేయించుకోవడం ఇష్టం లేక బాధితుడు నేరుగా తమను సంప్రదించగా మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలో జేజే రెస్టారెంట్ ఎదురుగా ఉన్న హోటల్లో ఏఈవో సందీప్‌కు రూ.10వేలు ఇస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. నేరస్తుడిని శుక్రవారం ఉదయం వరంగల్ ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. నిందితుడి బంధువులు మరిపెడలో ఉన్నందున వారి ఇళ్లలో కూడా దాడులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఇన్‌స్పెక్టర్‌లు రాజు, శేఖర్, ఏసీబీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పట్టుబడిన ఎఇఒ

# సూపర్ కప్‌లో సెమీస్‌కు పంజాబ్



**న్యూఢిల్లీ:** సూపర్ కప్ టోర్నమెంట్‌లో బెంగుళూరును ఓడించిన పంజాబ్ సెమీఫైనల్‌కు చేరుకుంది. ఫాటోర్డాలో జరిగిన మ్యాచ్‌లో నిర్ణీత సమయంలో గోల్ లేకుండా ముగిసిన తర్వాత, పెనాల్టీ షూటౌట్‌లో బెంగళూరు ఎఫ్‌సిని 5-4 తేడాతో ఓడించి, పంజాబ్ ఎఫ్‌సి ఎఐఎఫ్‌ఎఫ్ సూపర్ కప్ 2025-26లో సెమీఫైనల్ బెర్త్‌ను ఖాయం చేసుకుంది. పంజాబ్, బెంగళూరు రెండు విజయాలు, ఒక డ్రాతో రెండూ జట్లూ చెరో ఏడు పాయింట్లతో ముగించాయి. రెండు జట్లు ఒకే పాయింట్లు, గోల్ తేడా (ఆరు), గోల్స్ (ఆరు)తో ముడిపడి ఉండటంతో గ్రూప్ సి విజేతలను పెనాల్టీ షూటౌట్ ద్వారా నిర్ణయించాల్సి వచ్చింది. బెంగళూరుకు చెందిన ర్యాన్ విలియమ్స్ మాత్రమే స్పాట్‌కిక్‌ను సేవ్ చేసుకుని ప్రత్యర్థిని ఔట్ చేశాడు. బ్లూస్ తరపున సురేష్ సింగ్ వాంగ్జామ్, రాహుల్ భేకే, సునీల్ ఛెత్రి, బ్రయాన్ సాంచెజ్ గోల్స్ చేయగా, పంజాబ్ వారి ఐదు పెనాల్టీలను స్కోర్ చేసింది.

న్సుంగ్సి ఎఫ్ఫియోంగ్, ప్రిన్స్టన్ రెబెల్లో, సమీర్ జెల్జ్‌కోవిక్, లియోన్ అగస్టిన్, వినిత్ రాయ్ గోల్స్ సాధించారు. నింతోయ్ 28వ నిమిషం పంజాబ్‌కు గోల్ దిశగా మొదటి షాట్‌ను కొట్టాడు. బెంగళూరు 35వ నిమిషంలో గోల్ అవకాశాలను 68వ నిమిషంలో ఆషిక్ గోల్ చేశాడు. పంజాబ్ గోల్ కీపర్ షబీర్ షూటౌట్‌లో హీరోగా నిలిచాడు. మిగిలిన అన్ని పెనాల్టీలు సాధించడంతో, పంజాబ్ 5-4 తేడాతో పోటీని గెలిచి సెమీఫైనల్లో తన స్థానాన్ని భద్రపరచుకుంది.

# ఛాంపియన్స్ ఫ్రాంక్‌ఫర్ట్‌లో మానికా నిష్క్రమణ



**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ఫ్రాంక్‌ఫర్ట్‌లో భారత స్టార్ క్రీడాకారిణ మానికా బాత్రా మొదటి రౌండ్‌లోనే నిష్క్రమించింది. జర్మనీకి చెందిన అన్నెట్ కౌఫ్‌మన్ చేతిలో మానికా ఓడిపోయింది. జర్మనీలో అన్నెట్ చేతిలో వరుస గేమ్‌లలో పరాజయం పాలైన తర్వాత, మానికా డబ్ల్యూటిటి ఛాంపియన్స్ ఫాంక్‌ఫర్ట్‌లో మొదటి రౌండ్‌లోకి అడుగుపెట్టలేక పోయింది. డబ్ల్యూటిటి టూర్‌లో ఈ క్రమం తప్పకుండా ప్రారంభ నిష్క్రమణలు ఆమెను ప్రపంచ ర్యాంకింగ్స్‌లో టాప్ 50 నుండి దిగజారిపోయింది. ఇది రాబోయే నెలల్లో టాప్ టైర్ టోర్నమెంట్లలో ఆడే అవకాశాలకు ఆటంకం కలిగిస్తుంది. మనికా మ్యాచ్ అంతటా పేలవ ప్రదర్శన చేసింది. మూడు ఆటలలో కేవలం 17 పాయింట్లు మాత్రమే సాధించింది, 19 ఏళ్ల జర్మన్ క్రీడాకారిణి చేతిలో 5-11, 5-11, 7-11 తేడాతో ఓడిపోయింది. ఇద్దరు ఆటగాళ్ల మధ్య ఇది మూడవ సమావేశం, హెడ్‌టుహెడ్ రికార్డు ఇప్పుడు జర్మన్ క్రీడాకారిణికి అనుకూలంగా 2-1తో ఉంది, 2023లో అన్నెట్‌పై మానికా చివరి విజయం సాధించింది. కాగా ఈ టోర్నమెంట్‌లో భారత్ తరపున మిగిలి ఉన్న ఏకైక ఆటగాడు మానవ్ ఠక్కర్ శుక్రవారం తన ప్రీక్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ఫ్రాన్స్‌కు చెందిన నాల్గవ సీడ్ ఫెలిక్స్ లెబ్రన్‌తో తలపడనున్నాడు.




## సౌతాఫ్రికా రెండో టెస్టులో..

# భారత్ 255 రన్స్‌తో ఆలౌట్

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో అనధికారిక టెస్టు తొలి రోజు భారత్ 255 పరుగుల స్కోరు సాధించింది. పర్యాటక జట్టు బౌలర్లు ఆది నుంచే చెలరేగి, టాపార్డర్‌ను కుదేలు చేయగా, ఆరో నంబర్ బ్యాటర్ ధ్రువ్ జురెల్ శతకొట్టి జట్టును ఆదుకున్నాడు. బెంగుళూరు వేదికగా గురువారం జరిగిన రెండో టెస్టులో టాస్ గెలిచిన దక్షిణాఫ్రికా తొలుత బౌలింగ్ ఎంచుకోగా, భారత్ బ్యాటింగ్‌కు దిగింది. ఓపెనింగ్ బ్యాటర్లు కేఎల్ రాహుల్ (19), అభిమన్యు ఈశ్వరన్ (0). వన్‌డౌన్‌లో వచ్చిన సాయి సుదర్శన్ (17), దేవదత్ పడిక్కల్ (5) విఫలమయ్యారు. ఈ దశలో ఐదో స్థానంలో వచ్చిన కెప్టెన్ రిషబ్ పంత్ జట్టును ఆదుకునే క్రమంలో వేగంగా ఆడాడు. మొత్తంగా 20 బంతులు ఎదుర్కొని 3 ఫోర్లు, ఒక సిక్సర్ సాయంతో 24 పరుగులు చేసి షెపో మొరేకి బౌలింగ్‌లో ఎంజె అకెర్‌మన్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. హర్ష్ దూబే (14), ఆకాశ్ దీప్ (0)లను కూడా దక్షిణాఫ్రికా త్వరత్వరగా ఔట్ చేసింది. అయితే ధ్రువ్ జురెల్ అద్భుత శతకంతో మెరిశాడు. మొత్తంగా 175 బంతులు ఎదుర్కొని 132 పరుగులతో అజేయంగా నిలిచాడు. ఆఖర్లో టెయిటెండర్లు కుల్దీప్ యాదవ్ (20), మొహమ్మద్ సిరాజ్ (15) వికెట్ పడకుండా జాగ్రత్తపడుతూ జూరెల్‌కు సహకరించారు. ఈ క్రమంలో 77.1 ఓవర్ వద్ద ప్రసిద్ కృష్ణ (0) పదో వికెట్‌గా వెనుదిరగడంతో భారత్ ఇన్నింగ్స్ ముగిసిపోయింది. తొలి రోజు పూర్తయ్యే సరికి 77.1 ఓవర్లలో 255 పరుగులు చేసి భారత్ ఆలౌట్ అయింది.

# ఆసియా కప్‌లో 'ఆపరేషన్ సిందూర్'

## పాక్ బౌలర్ సస్పెన్షన్.. టీమ్‌ఇండియా కెప్టెన్‌కు భారీ జరిమానా



**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2025 సందర్భంగా జరిగిన వివాదాలపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) కఠినమైన వైఖరిని తీసుకుంది. భారత్, పాకిస్తాన్ మ్యాచ్‌ల సమయంలో ఆటగాళ్ళు ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని ఐసీసీ పేర్కొంది. ఈ క్రమంలో వారిపై చర్యలు తీసుకుంటున్నట్లు ఇండియన్ క్రికెట్ కౌన్సిల్ ప్రకటించింది. దుబాయ్‌లో తాజగా జరిగిన బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది. భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు అతని మ్యాచ్ ఫీజులో 30 జరిమానా విధించగా, పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ హారిస్ రౌఫ్‌కు రెండు వన్డేల సస్పెన్షన్ విధించింది. అంతేకాకుండా బౌలర్ జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, సాహిబ్‌జాదా ఫర్హాన్ వంటి ఆటగాళ్లపై కూడా వివిధ క్రమశిక్షణా చర్యలు తీసుకున్నారు. కాగా సెప్టెంబర్ 14వ తేదీ మ్యాచ్‌తో పాకిస్తాన్, భారత్ మధ్య వివాదం ప్రారంభమైంది. ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ మధ్య జరిగిన తొలి మ్యాచ్ సందర్భంగా ఆటగాళ్ల మధ్య వాగ్వాదం వివాదానికి దారితీసింది. మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్‌సన్ విచారణలో, సూర్యకుమార్ ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.21 కింద దోషిగా తేలింది. అతనికి మ్యాచ్ ఫీజులో 30 జరిమానా విధించడం సహా, 2 డీమెరిట్ పాయింట్లు ఇచ్చారు. అలాగే పాకిస్తాన్‌కు చెందిన సాహిబ్‌జాదా ఫర్హాన్‌కు హెచ్చరిక చేస్తూ, ఒక డీమెరిట్ పాయింట్ లభించింది. ఇక రౌఫ్‌కు కూడా జరిమానా 2 డీమెరిట్ పాయింట్లు లభించాయి. ఆసియాకప్ ఫైనల్‌లో కూడా అదే తప్పు పునరావృతమైంది. సెప్టెంబర్ 21, 28 మ్యాచ్‌లలో వాతావరణం ఉద్రిక్తంగా ఉంది. ఫైనల్‌లో జస్‌ప్రీత్ బుమ్రాపై ఐసీసీ ఆర్టికల్ 2.21 కింద అభియోగం మోపింది. దీంతో ఒక హెచ్చరిక, ఒక డీమెరిట్ పాయింట్ ఇచ్చింది. హారిస్ రౌఫ్ కూడా అదే నేరానికి పాల్పడినట్లు తేలింది. రిచీ రిచర్డ్‌సన్ అధ్యక్షతన జరిగిన విచారణలో, అతనికి మళ్ళీ 30 శాతం జరిమానా విధించారు. రెండు అదనపు డీమెరిట్ పాయింట్లు విధించగా, దీంతో రవూఫ్ మొత్తం నాలుగు డీమెరిట్ పాయింట్స్ చేరుకుంది. హారిస్ రవూఫ్ రెండు మ్యాచ్‌ల సస్పెన్షన్ వేటు పడింది.

# ఆస్ట్రేలియాపై 48 పరుగులతో భారత్ విజయం



**న్యూఢిల్లీ:** ఉత్కంఠభరిత పోరులో ఆస్ట్రేలియాపై భారత్ 48 పరుగుల తేడాతో విజయం సాధించింది. తద్వారా ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో 2-1 ఆధిక్యంలోకి దూసుకుపోయింది. భారత్, ఆస్ట్రేలియా మధ్య నాలుగో మ్యాచ్ గురువారం జరిగింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ తొలి 3 ఓవర్లలో 20 పరుగులు మాత్రమే వచ్చినా, వికెట్లు కోల్పోకుండా జాగ్రత్తపడింది. పవర్‌ప్లే ముగిసే సమయానికి వికెట్ కోల్పోకుండా 49 పరుగులు చేసింది. శుభమన్ గిల్ (26), అభిషేక్ శర్మ (22) క్రీజ్‌లో నిలబడ్డారు. అభిషేక్ (28) ఆడమ్ జంపా బౌలింగ్‌లో టిమ్ డేవిడ్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. శివమ్ దూబే (22), శుభమన్ గిల్ (46) నాథన్ ఎల్లిస్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ కాగా, సూర్యకుమార్ యాదవ్ (20) జేవియర్ బార్ట్‌లెట్ బౌలింగ్‌లో టిమ్ డేవిడ్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. అలాగే తిలక్ వర్మ (5), జిగేష్ శర్మ (3), వాషింగ్టన్ సుందర్ (12) ఔటయ్యారు. చివరకు భారత్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 167 పరుగులు చేసింది. 168 పరుగుల లక్ష్యంతో ఆస్ట్రేలియా తొలి పవర్‌ప్లేలో 48 పరుగులు చేసి ఒక వికెట్ కోల్పోయింది. అక్షర్ పటేల్ ఐదవ ఓవర్‌లో మాథ్యూ షార్ట్‌ను (25) పెవిలియన్‌కు పంపిడు. అక్షర్ జోష్ ఇంగ్లిస్‌ను (12) వద్ద క్లీన్ బౌల్డ్ చేశాడు. మిచెల్ మార్ష్ (30) శివమ్ దూబే బౌలింగ్‌లో అర్ష్‌దీప్ సింగ్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. టిమ్ డేవిడ్ (14) శివమ్ దూబే బౌలింగ్‌లో సూర్యకుమార్ యాదవ్ చేతికి చిక్కాడు. జోష్ ఫిలిప్ (10) అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో వరుణ్ చక్రవర్తికి క్యాచ్ ఇచ్చి ఔట్ కాగా, గ్లెన్ మాక్స్‌వెల్ (2) వరుణ్ చక్రవర్తి బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్ అయ్యాడు. చివర్లో వాషింగ్టన్ సుందర్ అద్భుతమైన బౌలింగ్ చేశాడు. 17వ ఓవర్‌లో మార్కస్ స్టోయినిస్‌ను ఎల్‌బిడబ్ల్యు చేసి, తర్వాతి బంతికే జేవియర్ బార్ట్‌లెట్‌ను ఔట్ చేసి ఆస్ట్రేలియా ఆశలను దెబ్బతీశాడు. జస్‌ప్రీత్ బుమ్రా చివరి ఓవర్‌లో బెన్ ద్వార్షుయిస్‌ను బౌల్డ్ చేయడంతో ఆస్ట్రేలియా ఇన్నింగ్స్ 18 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 118 పరుగుల వద్ద ముగిసింది.

**వాణిజ్యం**

# చైనా టు భారత్..

## రూ.90 వేల కోట్ల పెట్టుబడులతో జపాన్ కంపెనీలు!




**న్యూఢిల్లీ, నవంబరు 6:** జపాన్‌కు చెందిన ప్రముఖ ఆటో మొబైల్ కంపెనీలు టయోటా, హోండా, సుజుకి భారత్‌లో భారీ పెట్టబడులు పెడుతున్నాయి. చైనాపై ఆధారపడటాన్ని తగ్గిస్తున్న కంపెనీలు భారత్‌ను ప్రపంచ తయారీ కేంద్రంగా గుర్తించాయి. ఈ మూడు కంపెనీలు భారత్‌లో సుమారు 11 బిలియన్ల (సుమారు రూ.90వేలకోట్లు) పెట్టుబడులు పెడుతున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద కార్ల తయారీ సంస్థ టయోటా భారత్‌లో దాదాపు 40 శాతం మార్కెట్ వాటాను కలిగిఉన్న సుజుకి రెండూ పెట్టుబడులు పెట్టినట్లుగా ప్రకటించాయి. హోండా తన ఎలక్ట్రిక్ కార్ల ఉత్పత్తి, ఎగుమతి కేంద్రంగా అభివృద్ధి చేస్తామని చెప్పింది. జపాన్ కార్ కంపెనీలు మార్కెట్‌తో పాటు తయారీ విషయంలో చైనా అంటేనే భయపడుతున్నాయి. చైనాలో ఈవీ విభాగంలో కొనసాగుతున్న ధరల యుద్ధం జపనీస్ ఆటోమేకర్స్ లాభాలు ఆర్జించడం కష్టతరంగా మారిందని నిపుణులు పేర్కొంటున్నారు. చైనా ఆటోమేకర్స్ ఆగ్నేయాసియాలో తమ ఉనికిని విస్తరిస్తున్నాయి. దాంతో జపాన్‌కు ప్రత్యక్షంగా సవాల్‌గా మారుతున్నది. 2021- 24 మధ్య భారత్ రవాణారంగంలో (ఆటోమొబైల్స్ సహా) జపాన్ పెట్టుబడి ఏడు రెట్లు పెరిగి 294 బిలియన్ యెన్‌లు అంటే సుమారు రూ.16వేలకోట్లకు చేరింది. చైనాలో పెట్టుబడి 83 శాతం తగ్గి 46 బిలియన్ యెన్‌లకు చేరుకుంది.టయోటా దక్షిణ భారత్‌లోని ప్లాంట్‌లో ఉత్పత్తి సామర్థ్యాన్ని ఏటా లక్షవాహనాలకు పెంచుతామని, మహా రాష్ట్రలో కొత్త ప్లాంట్‌ను నిర్మిస్తామని గతేడాది ప్రకటించింది. ఇది 2030కి ముందు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఇది కంపెనీ మొత్తం సామర్థ్యాన్ని ఏటా మిలియన్ వాహనాలకుపైగా పెంచనున్నది. సుజుకి తన భారతీయ యూనిట్ మారుతి సుజుకి ద్వారా 8 బిలియన్ డాలర్లు (రూ.67వేలకోట్లు) పెట్టుబడి పెడుతోంది. భారత్‌లో ఉత్పత్తి సామర్థ్యాన్ని సంవత్సరానికి 2.5 మిలియన్ల నుంచి నాలుగు మిలియన్లకు కార్లకు పెంచనున్నది. హోండా భారత్‌ను ప్రపంచ ఎలక్ట్రిక్ వాహన వ్యూహంలో కీలక భాగంగా చేస్తోంది. భారత్‌లో 'జీరో సిరీస్' ఎలక్ట్రిక్ కార్లను తయారు చేసి 2027 నుంచి జపాన్, ఇతర ఆసియా దేశాలకు ఎగుమతి చేయాలని కంపెనీ యోచిస్తున్నది. యూఎస్ తర్వాత భారత్ తమకు రెండో కీలకమైన మార్కెట్ అని హోండా సిఇఒ పేర్కొన్నారు. భారతదేశ సగటు జిడిపి వృద్ధి 8శాతం, పిఎం మోడీ మేక్ ఇన్ ఇండియా విధానం విదేశీ కంపెనీలకు పెట్టుబడులకు ఆకర్షణీయంగా మార్కెట్ నిపుణులు భావిస్తున్నారు. చైనా కంటే భారత్ మార్కెట్‌లో జపాన్ కంపెనీలకు ఎక్కువ అవకాశాలు ఉంటాయని చెబుతున్నారు. ఇకపై కేవలం ఒక ప్రధాన మార్కెట్ మాత్రమే కాకుండా రాబోయే దశాబ్దంలో జపాన్‌కు అత్యంత ముఖ్యమైన ఆటో తయారీ కేంద్రంగా మారే దిశగా భారత్ పయనిస్తోందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి.

# ఎల్ఐసి నికరలాభం రూ.10,098 కోట్లు!




**న్యూఢిల్లీ, నవంబరు 6:** ప్రభుత్వరంగంలోని జీవితబీమా సంస్థ గురువారం త్రైమాసిక ఫలితాలుప్రకటించింది. నికరలాభాలు రెండోత్రైమాసికంలో 10,098 కోట్లుగా ఉన్నాయి. గత ఏడాది ఇదే కాలంలో 7728.68 కోట్లతోపోలిస్తే 31శాతం పెరిగినట్లు ఎల్ఐసి ప్రకటించింది. నికర ప్రీమియం రాబడులు ఈత్రైమాసికంలో 1,26,930.04 కోట్లుగా ఉన్నాయి. ఈ ఏడాది మొదటి ఆరునెలల్లో ఎల్ఐసి నికరలాభం రూ.21,040 కోట్లకు చేరింది. ఏటికేడాది చొప్పునచూస్తే 16.36శాతం వృద్ధిని నమోదుచేసింది. ఈత్రైమాసికంలో నికర ప్రీమియం రాబడులు 1,26,930.04 కోట్లుగా ఉంది. వార్షికపద్ధతిలో 5.5శాతం వృద్ధినినమోదుచేసింది. ఆరునెలల కాలంలో మొత్తం ప్రీమియం వసూళ్లు 5.14శాతం వృద్ధిని నమోదుచేసి 2,45,680 కోట్లు రాబడులు సాధించింది. ఫలితాలు ప్రకటించేనాటికి బిఎస్ఇలో ఎల్ఐసి షేర్లు 895.45గాను, ఎన్ఎస్ఇలో 896.10గాను ట్రేడ్ అయ్యాయి. వ్యాపారపరంగాచూస్తే మొదటి ఆరు నెలల కాలంలో ఎల్ఐసి తన వ్యూహాన్ని ఉత్పత్తుల విస్తరణలోచూపించింది. తాము లిస్టింగ్ అయిన ప్పటినుంచి ఉత్పత్తుల విస్తరణవైపు ఫోకస్‌పెంచామని సిఇఒ ఆర్ దొరైస్వామి చెప్పారు. ఎల్ఐసి వ్యయాల నిష్పత్తి కూడా 146 బేసిస్ పాయింట్లు క్షీణించి 11.28శాతానికి చేరాయి. ఎల్ఐసి నిర్వహణాస్తులు 57,22,896 కోట్లుగా ఉన్నాయి. అదే గత ఏడాది 55,39,516 కోట్లనుంచి 31శాతం పెరిగినట్లు ప్రకటించింది.

# దాతల్లో మేటి శివనాడార్!


## అంబానీ, బజాజ్‌లు ఆ తర్వాతే!



**న్యూఢిల్లీ, నవంబరు 6:** దేశంలో భూరి విరాళాలు అందించే కార్పొరేట్ దిగ్గజాల్లో శివనాడార్ ముందున్నారు. గడచిన ఐదేళ్లలో ఆయన వరుసగా భారీ ఎత్తున విరాళాలుప్రకటిస్తూనే ఉన్నారు. శివనాడార్ ఫౌండేషన్‌నుంచి ఆయన 2025లో ఇప్పటివరకూ 2708 కోట్లు విరాళంగా ఇచ్చారు. అంటే రోజుకు 7.08 కోట్లు విరాళంగా ఇస్తున్నా కార్పొరేట్ దిగ్గజంగా నిలిచారు. గత ఏడాదికంటే 26శాతం ఎక్కువమొత్తం విరాలాలకు కేటాయించారు. విద్య, కళలు, సాంస్కృతిక రంగాలపైనే ఆయన ఎక్కువ ఫోకస్‌పెట్టారు. దేశంలోని పదిమంది విరాళ దాతలమొత్తం 5834 కోట్లుగా ఉన్నాయి. ముకేష్ అంబాని ఆయన కుటుంబం రెండోస్థానంలో ఉంది. 626 కోట్లు విరాళాలుగా ప్రకటించింది. గత యేడాదికంటే 54శాతం విరాళాలు పెరిగాయి. రిలయన్స్ ఫౌండేషన్‌నుంచి హెల్త్‌కేర్, విద్య, గ్రామీణ పరివర్తనం విభాగాలకు విరాళాలు అందచేస్తారు. ఇక బజాజ్ కుటుంబం 446 కోట్లు ఇచ్చింది.

జమ్నాలాల్ బజాజ్‌ట్రస్టునుంచి విరాళాలు ఇస్తారు. కుమార మంగళం బిర్లా ఆయన కుటుంబం 440 కోట్లు, గౌతమ్ ఆదాని ఆయన కుటుంబం 386 కోట్లు విరాళాలుఇచ్చాయి. వీరుకాకుండా నందన్ నీలేకని రూ.365కోట్లు, హిందూజా కుటుంబం రూ.298 కోట్లు, రోహిని నీలేకని రూ.204 కోట్లు సుధీర్ సామిర్ మెహతా రూ.189 కోట్లు, సైరస్ అదర్ పూనావాల్లా రూ.173 కోట్లు తమ బాధ్యతగా విరాళాలు ఇచ్చారు. రూ.100 కోట్లకుపైబడి విరాళం ఇచ్చిన కార్పొరేటల్లు 2018లో కేవలం ఇద్దరు మాత్రమేఉంటే ఇపుడు 18 మందికి పెరిగారు. 50 కోట్లకుమించి 33మంది, 20 కోట్లకు పైబడి రూ.70 కోట్లుఇచ్చారు. వ్యక్తిగతంగా ఒక్కొక్కరు చొప్పున చూస్తే 54కోట్లుగా ఇచ్చారు. విద్యారంగానికి ఎక్కువ నిధులు కేటాయించారు. 4166కోట్లు 107మంది దాతలు నుంచి అందాయి. ఫార్మారంగంలో ఎక్కువ మొత్తం అందితే సాఫ్ట్‌వేర్, ఆటోమోటివ్, పెట్రోకెమికల్స్ రంగాలు కూడా ఎక్కువఉన్నాయి. విరాళాల రాజధానిగా ముంబయి మహానగరం నిలిచింది. మేజర్ దాతల్లో 28శాతం ఇక్కడివారే. ఇక కార్పొరేట్ సామాజిక బాధ్యతల ఫండింగ్‌లో రిలయన్స్ అగ్రగామిగా ఉంది. రూ.1309 కోట్లు కేటాయించింది. చట్టప్రకారం రూ.261 కోట్లు ఇస్తేచాలు అయితే రిలయన్స్ మాత్రం 1309 కోట్లు ఇచ్చింది. ఇక రుంగ్టాసన్స్, జిందాల్‌స్టీల్ అండ్ పవర్‌లు కూడా సిఎస్ఆర్‌లో పరిమితులు అధిగమించాయి.

# సేవలరంగంలో మందగించిన వృద్ధి!





**న్యూఢిల్లీ, నవంబరు 6:** భారత్ సేవల రంగం వృద్ధి గత నెలలో మందగించింది. భారీ వర్షాలు వరదలు ప్రకృతి బీభత్సాలు వంటి వాటివల్ల ఉత్పత్తికూడా కొంతమేర కుంటుపడింది. మిగిలిన రంగాల్లో మాత్రం జిఎస్టీ ఉపశమనంతో కొంతమేర పెరిగినట్లు హెచ్ఎస్‌బిసి ఇండియా వెల్లడించింది. సంస్థ ఇండియా సర్వీసెస్ పిఎంఐ సూచీ అక్టోబరులో 58.9 పాయింట్లకు పడిపోయింది. అదే అంతకుముందు సెప్టెంబరు నెలలో 60.9 పాయింట్లుగా నమోదయింది. మేనెలనుంచి చూస్తే విస్తరణ మందగమనంతో ఉందని హెచ్ఎస్‌బిసి వెల్లడించింది.

అయితే తటస్థ మార్కు 50 పాయింట్లను అధిగమించింది. అలాగే దీర్ఘకాలిక సగటు 54.3 పాయింట్లను కూడా బ్రేక్‌చేసి కొంతమేర పర్వాలేదనిపించింది. అలాగే ఉత్పత్తి పిఎంఐ సూచీ కూడా 52.9 పాయింట్లనుంచి 53.3 పాయింట్లకు పెరిగింది. ప్రైవేటురంగంలో ఉత్పత్తి మరింత పెరుగు తుందని అంచనా.

# ఒక్కో గ్రాముకు రూ.9121 రిటర్నులు!

## మెచ్యూరిటీకి వచ్చిన గోల్డ్‌బాండ్లకు బంపర్ ఆఫర్లు



**న్యూఢిల్లీ, నవంబరు 6:** ఆర్‌బిఐ విడుదలచేస్తున్న సార్వభౌమ గోల్డ్ బాండ్స్ ఈసారి ఇన్వెస్టర్లకు కనక వర్షం కురిపించాయి. 8యేళ్ల కాలపరిమితితో జారీచేసిన ఈ బాండ్లలోపెట్టుబడి పెట్టినవారికి తాజాగా 316శాతం లాభాలు వచ్చాయి.గ్రాముకు రూ.9121 చొప్పున లాభం వచ్చింది. బంగారం ధరలు ఒక్కసారిగా పెరిగినవేళ ఈ బాండ్లలో పెట్టుబడులు పెట్టినవారికి భారీ స్థాయిలో రిటర్నులు వస్తున్నాయి. 2017 నవంబరు ఆరున జారీచేసిన పసిడిబాండ్లకు సంబంధించి విముక్తి తేదీని ఆర్‌బిఐ ప్రకటించింది. 2017-18 సిరీస్-6 బాండ్లకు సంబంధించి అప్పటిధర రూ.2895గా నిర్ణయించారు. ఆన్‌లైన్ కొనుగోలుచేసినవారికి మరో రూ.50 డిస్కౌంట్ ఇచ్చింది. కాలపరిమితి ఎనిమిదేళ్ల పూర్తికావడంతో మెచూరిటీకి వచ్చాయి.999 స్వచ్ఛత కలిగిన బంగారంధరలను ఇపుడురూ.12,066గాప్రకటించింది. ఈ మొత్తం నుంచి కొనుగోలుధరను మినహాయిస్తే ఒక్కోగ్రాముపై రూ.9121 రిటర్నులు వచ్చాయని అంచనా. ఈమొత్తాన్నే పర్సంటేజీల్లో లెక్కిస్తే 316శాతంగా ఉంటుంది. దీనికి ఏటా చెల్లించే వడ్డీ 2.5శాతం అదనంగా ఉంటుంది. ఆర్‌బిఐ ఈ ధరలు నిర్ణయించేముందు ఇండియా బులియన్ అండ్ జ్యుయెలర్స్ అసోసియేషన్‌నిర్ణయించిన సగటుధరను పరిగణనలోనికి తీసుకని ఆర్‌బిఐ ధరలు ప్రకటిస్తుంది. అ విధానంలో గ్రాముధర రూ.12,066గా ప్రకటించింది. ఈ బాండ్లపై వచ్చిన రిటర్నులకు ఒక్కరూపాయికూడా పన్ను చెల్లించాల్సిన పనిలేదని వెల్లడించింది. అయితేప్రస్తుతం ఖజానాపై భారం పడుతుండటంతో బాండ్ల జారీకి తాత్కాలిక విరామం ప్రకటించింది.

# నష్టాల్లోనే ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ..



**ముంబయి, నవంబరు 6:** స్టాక్ మార్కెట్లలో వరుసగా మూడో రోజు కూడా సూచీలు నష్టాలను మూటగట్టుకున్నాయి. విదేశీ సంస్థాగత మదుపర్లు మంగళవారం 1,067 కోట్ల రూపాయల విలువైన షేర్లను అమ్మడం మదుపర్ల విశ్వాసాన్ని దెబ్బతీసింది. గత ఐదు సెషన్లలో విదేశీ మదుపర్లు 15 వేల కోట్ల రూపాయల విలువైన షేర్లను అమ్మేశారు. అలాగే అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు, మెటల్, ఫైనాన్సియల్, ఐటీ, ఎఫ్ఎమ్‌సీజీ సెక్టార్లలో అమ్మకాలు ప్రతికూలంగా మారాయి. ఈ నేపథ్యంలో ఈ రోజు సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలతో రోజును ముగించాయి.గత సెషన్ ముగింపు 83,459తో పోల్చుకుంటే బుధవారం ఉదయం ఫ్లాట్‌గా మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత నష్టాల్లోకి జారుకుంది. మధ్యాహ్నం సమయంలో కాస్త పుంజుకున్న సూచీలు మళ్లీ చివరి గంటలో నష్టాల వైపు పయనించాయి. చివరకు సెన్సెక్స్ 148 పాయింట్ల నష్టంతో 83,311వద్ద రోజును ముగించింది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే కదలాడింది. చివరకు 87 పాయింట్ల నష్టంతో 25,509 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో ఆస్ట్రాల్‌లిమిటెడ్, ఆసియన్ పెయింట్స్, పేటీఎమ్,మనప్పురం ఫైనాన్స్, ఇండస్‌టవర్స్ మొదలైన షేర్లు లాభాలు ఆర్జించాయి. డెలివరీ, గ్రాసిమ్, ఇండియన్ హోటల్స్, బ్లూ స్టార్ మొదలైన షేర్లు నష్టాలను మూటగట్టుకున్నాయి. బ్యాంక్ నిఫ్టీ272పాయింట్లు కోల్పోయింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 568 పాయింట్ల నష్టంతో రోజును ముగించింది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.61గా ఉంది.

# పొగిడితే సంతోషం !



ఈరోజు భలే కొత్తగా ఉన్నావే.. అని ఒక్కసారి పక్కన ఉన్న అమ్మాయికో... మీ సహోద్యోగికో.... ఒక్కసారి చెప్పి చూడండి. వాళ్ళు ఎంత ఒత్తిడిలో ఉన్నా అదంతా ఇట్టే దూరం అవుతుంది. పొగడ్తకు పడిపోని అమ్మాయిలు ఉండరు అని ఊరికే అన్నారా! దీనివల్ల ఎన్ని లాభాలో తెలుసా? ఒత్తిడివల్ల వచ్చే కార్టిసాల్ స్థాయులు తగ్గుతాయి. డోపమైన్ల విడుదల పెరుగుతుంది. ఆత్మస్థైర్యం, నమ్మకం ఏర్పడతాయి. అందం, పని, పరిస్థితులు, చుట్టూ ఉన్న వాళ్ల మాటలు... వంటి ప్రతికూల అంశాల్లో అమ్మాయిలూ, మహిళలూ తమని తాము తక్కువగా భావించడానికే, బాధపడటానికీ ఓ అధ్యయనం ప్రకారం మహిళలు నెలలో మూడున్నర రోజులపాటు నిరాశ, నిస్పృహలతో విచారంగానే ఉంటారట, చూశారా మరి! నెలలో మూడున్నర రోజులంటే సంవత్సరానికి 42 రోజులు. ఇలా ఆలోచిస్తే వాళ్ల జీవితకాలంలో ఎన్ని రోజులు వృథాగా పోతున్నాయో. అసలే ఉన్నదొక్కటే జీవితం... దాని చుట్టూ ఉన్న వాళ్లని బాధలో ఉండనిద్దామా? సందర్భానుసారంగా ఖిడ్రెస్సు బాగుంది... చక్కటి నవ్వు... హెయిర్ స్టైల్ సూపర్ అంటూ ప్రశంసిస్తే పోయేదేముంది. అన్నట్టు ఇది... వాళ్లకూ మీకూ ఇద్దరికీ ఉపయోగమే. వాళ్లని పొగిడితే మాకేంటి లాభం అని కొట్టిపారేయకండి. దీనివల్ల సత్సంబంధాలు ఏర్పడతాయి. ఎదుటివారితో మాట్లాడే విధానం తెలుస్తుంది. కమ్యూనికేషన్ నైపుణ్యాలు బలపడతాయి. మీరు ప్రశంసిస్తే వాళ్లు మాత్రం ఊరికే ఉంటారా? తిరిగి మీకు వెంటనే ఏదో రకంగా ఆ ఆనందాన్ని ఇచ్చేయరూ. ఓసారి ప్రయత్నించి చూస్తారుగా మరి!

# ఏం తింటారో నిర్ణయించుకోనివ్వండి !



పిల్లలకు తినిపించడం... ప్రతి అమ్మకూ పెద్ద సవాలే. కొన్ని తినడం అని పేచీ పెడితే, కావాలని మారాం చేస్తారు. ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇచ్చి... జంక్ని వారికి దూరంగా ఉంచాలంటే తినడానికి ఓ ప్లాన్ ఇవ్వాలి. అదెలాగంటారా? ✦ రోజూ మీ పిల్లలకు ఏం పెడతారు? ఇడ్లీ, దోశ, పాస్తా, అన్నం, పప్పు, చికెన్... అంటూ వీలునుబట్టి ఏదో ఒకటి చేసి పెట్టేస్తాం అనేగా మీ సమాధానం. ఇక ముందు అలా చేయొద్దు. వాళ్లేం తినాలను కుంటున్నారో తెలుసుకొని దానికి తగ్గట్లు గానే వారానికి సరిపడా ఫుడ్ ప్లాన్ సిద్ధం చేయండి. అందులో పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలు... వంటివీ చేర్చండి. అప్పుడు దాన్ని కనిపించేలా గోడకు అతికిస్తే సరి. మీకు శ్రమ కూడా తప్పుతుంది. ✦ పిల్లలకు ఆహారంపై ఇష్టాన్ని పెంచండి. ముఖ్యంగా ఎప్పుడూ ఒకే తరహా పదార్థాలు కాకుండా... దానిలోనే కాస్తతను చూపించండి. ఉదాహరణకు రవ్వ ఇడ్లీ, ఫ్రైడ్ ఇడ్లీ, సాంబార్ ఇడ్లీ... అంటూ ఒకదానిలోనే వివిధ రకాలను పెట్టగలిగితే వారూ మెచ్చుకుంటారు. ఇవేక తినేటప్పుడు ఎప్పుడూ మొబైల్, టీవీలకు దూరంగా ఉంచాలి. కుటుంబ సభ్యులతో కలిపి తినేలా చేయండి. అవసరమైతే కుండీల్లో వారికి నచ్చే కూరగాయలు, ఆకుకూరల్ని పెంచేలా ప్రోత్సహించండి. ✦ అన్ని రుచులూ అందరికీ తెలియకపోవచ్చు. దాని గురించి పిల్లలకు చెప్పినా అర్థం కాకపోవచ్చు. అందుకే, చిన్నారులతో ఇష్టంగా తినిపించాలంటే ముందు దాన్ని వారి కంటిని ఆకట్టుకునేలా తయారు చేయండి. ఆపై సువాసనలకు ఆకలిని పెంచే గుణముందట. జీలకర్ర, అల్లం, కొత్తిమీర, ధనియాలు వంటి సుగంధ ద్రవ్యాల పరిమళాలన్నీ ఈ తరహావే కాబట్టి వాటి వినియోగం పెంచండి. ఆరోగ్యానికి మంచిది. ◻

# జగదంబ ఆరాధనతో జగతికి కల్యాణం



'గృహేగృహే శక్తిపరైః గ్రామేగ్రామే వేదవనే' అన్నది రుషి వాక్యం. అంటే అమ్మవారి పూజలు ప్రతి ఇంట్లో, ప్రతి గ్రామంలో, ప్రతి వనంలోనూ నిర్వహించాలని భావం. జగదంబ ఆరాధనతో జగతికి కల్యాణం. ఆమె ధరించిన దుర్గాదేవి రూపం సంపూర్ణ అనుగ్రహానికి ఆలవాలం. దుర్గ అంటే ఆశ్రయశక్తి అని మహర్షులు నిర్వర్తించారు. అలాగే ఆ దేవిని తారిణీశక్తిగా (కష్టాల సముద్రాన్ని దాటించగల శక్తి) అభివర్ణించారు. అంటే దాటించే శక్తి దుర్గ. కష్టాల కడలి నుంచి భక్తులను తీరానికి చేర్చే తల్లి ఆ మహాదేవి. అలాగే 'దుర్గం' అంటే కోట అని అర్థం. ప్రాపంచిక క్లేశాల నుంచి మనల్ని రక్షించే దుర్గం ఆ దుర్గాదేవి. ఆ దేవి రాక్షసుల్ని త్రిశూలంతో సంహరించింది. ఆమె ధరించిన త్రిశూలం భక్తి, జ్ఞాన, వైరాగ్యాలకు ప్రతీక. మనలోని కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యాలనే అసురులను, భక్తి జ్ఞాన వైరాగ్యాలనే మూడు శూలాలతో రూపు మాపాలని ఆ సంహారణలో సందేశం. 'దుర్గ' నామాన్ని సదా స్మరించేవారికి ఆపదలు తొలగిపోతాయని 'దేవీ మాహాత్మ్యం'. పేర్కొంది. అమ్మవారి పూజను సాత్విక, రాజసిక, తామసిక అంటూ మూడు విధాలుగా వివరించింది. 'దేవీభాగవతం' వేదోక్త మంత్రాలు, జపయజ్ఞాలతో నిర్వహించేది సాత్విక పూజ. అలంకారాలు, ఆడంబరాలతో చేసేది రాజసపూజ. తాంత్రిక విద్యలతో జరిపేది తామసపూజ. అయితే తామస పూజ నుంచి సాత్వికపూజకు ఎంత త్వరగా పురోగతి సాధిస్తే మనం అంత ఆధ్యాత్మికంగా ముందుకు వెళ్లినట్లు. ఈ సాత్వికపూజ వల్ల మనకు, ఆ జగన్మాతకు మధ్య అను బంధం మరింత ఇనుమడిస్తుంది. మనసు అంతర్ముఖ మవుతుంది. మనలో జ్ఞానం వికసిస్తుంది. ◻

# నన్ .. క్రీడల్లో మేటి



**రిటైర్మెంట్‌కి ముందు ఆఖరి మ్యాచ్‌లో గెలిస్తే ఆ కిక్కే వేరు కదా! ప్రస్తుతం అలాంటి ఆనందంలోనే ఉంది సిస్టర్ సబీనా. కేరళకు చెందిన ఈ నన్ ప్రస్తుతం స్థానిక పాఠశాలలో పీఈటీగా పనిచేస్తోంది. మరోవైపు అవకాశం వచ్చినప్పుడల్లా రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొంటోంది. అలా ఇటీవలే ఆ రాష్ట్ర స్థాయిలో జరిగిన 'స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్'లో హర్డిల్స్ విభాగంలో ఈ 55 ఏళ్ల స్పోర్ట్స్ టీచర్ పోటీ పడింది. ఇందులో బంగారు పతకం గెలుచుకుంది. అది కూడా షూస్ లేకుండా, సంప్రదాయ దుస్తులు ధరించి మరీ విజయం సాధించడంతో ఆ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబీనాను ప్రశంసించారు. 'లక్ష్యాన్ని చేరుకోవాలంటే వయసు, వస్త్రధారణ.. ఇవేవీ అడ్డంకులు కాద'ని తన విజయంతో నిరూపించిన ఈ పీఈటీ టీచర్ విక్టరీ తెలుసుకుందాం..**

ప్లేయర్ టు పిఈటీ!.....

సబీనాది వయనాడ్‌ని ఎన్నప్పర అనే గ్రామం. ఆమెకు చిన్న తనం నుంచి ఆట లంటే మక్కువ ఎక్కువ. ఈ ఇష్టంతోనే స్కూల్లో ఉన్నప్పట్నుంచే వివిధ క్రీడల్లో ఆరితేరింది. వయసు పెరిగే కొద్దీ హర్డిల్స్‌పై ఆసక్తి చూపిన సబీనా.. తొమ్మిదేళ్ల వయసు నుంచే ఈ క్రీడా పోటీల్లో పాల్గొనడం ప్రారంభించింది. ఈ విధంగానే జాతీయ స్థాయిలో పలు పతకాలు గెలిచింది. ఇలా ఆటలపై తనకున్న మక్కువతోనే వయనాడ్‌లోని ద్వారక ఎయూపి స్కూల్లో పీఈటీగా చేరింది సబీనా. తన వృత్తిలో భాగంగా విద్యార్థులను ఆయా క్రీడాంశాల్లో తీర్చిదిద్దింది. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ఎన్నో పాల్గొనేలా ప్రోత్సహించి.. వారు పతకాలు గెలుచుకునేలా చేసింది. ఇలా మన్ననలూ పొందింది. అంతేకాదు.. సమయం వచ్చినప్పుడు తానూ హర్డిల్స్ పోటీల్లో పాల్గొనేది సబీనా. ఈ క్రమంలోనే ఇటీవలే 'స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్ పోటీలు జరగ్గా అందులో పోటీపడి బంగారు పతకం గెలుచుకుంది సమీనా. స్పోర్ట్స్ షూస్ ధరించకుండా, నన్ సంప్రదాయ దుస్తుల్లోనే ఆమె ఈ పోటీల్లో పాల్గొని విజయంసాధించడం విశేషం! ఆమె ఫొటోను ఇన్‌స్టాలో పోస్ట్ చేస్తూ.. 'స్టేట్ మాస్టర్స్ మీట్‌లో హర్డిల్స్‌తో బంగారు పతకం గెలిచిన సిస్టర్ సబీనాకు అభినందనలు. ఆమె విజయం అటు వ్యక్తిగతంగా, ఇటు స్కూలు యాజమాన్యానికే కాదు.. విద్యాశాఖకూ గర్వకారణం. ప్రస్తుతం 55 ఏళ్ల వయసులో ఉన్నప్పటికీ వయసును లెక్క చేయకుండా, నన్ సంప్రదాయ దుస్తుల్లో పోటీపడి విజయం సాధించి.. ఆమె తన సంకల్ప బలాన్ని చాటుకుంది. లక్ష్యాన్ని చేరుకోవాలంటే వయసు, వేషధారణ.. ఇవేవీ అడ్డు కావని నిరూపించింది. ఈ స్పోర్ట్స్ టీచర్ అంకితభావం ఆమె విద్యార్థులకే కాదు.. సమాజానికి స్ఫూర్తిదాయకం! ఆమె రేసుతో పాటు ఎంతోమంది మనసులూ గెలుచుకుంది.. ఆల్ ది బెస్ట్ సిస్టర్ సబీనా! అంటూ క్యాప్షన్ జోడించారు. దీంతో ఈ పీఈటీ తాజా విజయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చాలామంది ఆమెను ప్రశంసిస్తూ పోస్టులు పెడుతున్నారు. మరికొందరు తమ విన్నింగ్ మొమెంట్స్‌ని గుర్తుచేసుకుంటూ కామెంట్లు షేర్ చేస్తున్నారు.

**ఆఖరి మ్యాచ్ లో.. విజయం!** అయితే టీచర్‌గా రిటైర్మెంట్‌కు ముందు జరిగిన ఈ ఆఖరి మ్యాచ్‌లో తాను విజయం సాధించడం సంతోషంగా ఉందంటోంది సబీనా. వచ్చే ఏడాది మార్చిలో నేను పీఈటీగా రిటైర్ కాబోతున్నా. అంతకంటే ముందు ఆఖరిసారిగా అదృష్టాన్ని పరీక్షించుకోవాలనుకున్నా. ఈ పోటీలో విజయం సాధించడం చాలా సంతోషంగా ఉంది. చాలామంది తమ వ్యక్తిగత, వృత్తిగత జీవితాల్లో పలు లక్ష్యాలను పెట్టుకుంటారు. కానీ వయసు, ఇంటి బాధ్యతలు.. ఇలా ఆయా పరిస్థితుల రీత్యా వాటిని చేరుకోలేకపోతారు. కానీ మనసు పెట్టి ప్రయత్నిస్తే ఇవేవీ మనం లక్ష్యాన్ని చేరుకోకుండా అడ్డుకోలేవు.. అంటూ పీఈటీ. ◻

# ముడతలకు చెక్ !



ముఖంపై ముడతలకు నిద్రలేమి, ఒత్తిడి కారణం అవుతు న్నాయి. సొగసు.. చిన్నవయసులోనే ముఖం చాటేస్తున్నది. అయితే.. కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్య కరమైన చర్మాన్ని సొంతం చేసుకోవచ్చని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. ముడతలు వస్తే.. తప్పకుండా సన్‌స్క్రీన్ లోషన్‌ను రాసుకోవాలి. ముఖంపై సూర్యరశ్మి నేరుగా పడకుండా చూసుకోవాలి. సూర్యుని నుంచి వెలువడే అతినీలలోహిత కిరణాలు.. చర్మాన్ని దెబ్బతీస్తాయి. కాబట్టి, చలికాలంలో కూడా ఎస్‌పీఎఫ్ 30కిపైగా ఉండే లోషన్‌ను రాసుకోవాలి. పొడిచర్మం ఉంటే.. ముడతలు ఎక్కువగా కనిపిస్తాయి. అందుకే, తరచూ ముఖాన్ని కడుక్కుంటూ ఉండాలి. దీనివల్ల దుమ్మూధూళితో మూసుకు పోయిన స్వేద రంధ్రాలు తెరుచుకుంటాయి. చర్మం కాంతిమంతం అవుతుంది. ముఖం తేమగా ఉండేందుకు మాయిశ్చరైజర్‌ను రాసుకోవాలి. ఒత్తిడిని తగ్గించే వ్యాయామాలు చేయాలి. నిత్యం ఏదో ఒక వ్యాయామం చేయడం వల్ల నిద్ర బాగా పడుతుంది. శరీర ఆరోగ్యంతోపాటు చర్మ సౌందర్యమూ మెరుగుపడుతుంది. వ్యాయామం వల్ల ఎండార్ఫిన్స్ లాంటి ఫీల్‌గుడ్ హార్మోన్లు విడుదల అవుతాయి. ఒత్తిడికి కారణమయ్యే కార్టిసోల్ లాంటివి తగ్గుతాయి. దీంతో చర్మంపై ముడతలు తొందరగా ఏర్పడవు. ప్రతిరోజూ ఎనిమిది గంటలు నిద్రపోవాలి. కంటి నిండా నిద్రవల్ల ఒత్తిడి తగ్గుతుంది. చర్మానికి కావాల్సినంత సాంత్వన లభిస్తుంది. ◻

# నూనె లేకున్నా రుచిగానే..

పూరీలంత కాకున్నా.. దోశలు కూడా నూనె పీల్చుకుంటాయి. కానీ వీటిని నూనె లేకుండా చేయవచ్చు. నూనె సరిపడని వారికి. **కావలసినవి:** బియ్యం కప్పు, ఇడ్లీ రవ్వ అర కప్పు, అటుకులు, కప్పు, మినప్పప్పు 2 టేబుల్ స్పూన్లు, మరమరాలు కప్పు, మెంతులు చెంచా, ఉప్పు రుచికి తగినంత, అల్లం పచ్చిమిర్చి ముద్ద చెంచా, మిరియాల పొడి చెంచా, కొత్తిమీర తరుగు పావు కప్పు **తయారీ:** ఉదయం మినప్పప్పును, బియ్యాన్ని రెండుసార్లు కడిగి నానబెట్టాలి. రాత్రికి కాస్త ఉప్పు, మెంతులు వేసి గ్రైండ్ చేయాలి. అందులో ఇడ్లీరవ్వను జోడించి నాననివ్వాలి. మర్నాడు పొద్దున మరమరాలు, అల్లం పచ్చిమిర్చి ముద్ద, మిరియాల పొడి, కొత్తిమీర తరుగు, తగినన్ని నీళ్లు జతచేయాలి. ఈ పిండితో కాలుతున్న పెనం మీద దోశ వేసి మూత పెట్టాలి. బంగారు రంగులోకి మారిన తర్వాత తిరగేసి మూత పెట్టాలి. ఇలా నూనె లేకుండానే రుచికరమైన దోశలు తయారవుతాయి. అయితే ఈ దోశలు మరీ ఉల్లిపొరల్లా కాకుండా కాస్త మందంగానే ఉండాలి.



# 'రాజు వెడ్స్ రాంబాయి' బ్లాక్ బస్టర్ హిట్

'రాంబాయి నీ మీద నాకు..' సాంగ్ లాంఛ్ ఈవెంట్ లో 'రాకింగ్ స్టార్' మంచు మనోజ్.. అఖిల్, తేజస్విని జంటగా నటిస్తున్న సినిమా "రాజు వెడ్స్ రాంబాయి". ఈ చిత్రాన్ని ఈటీవీ విన్ ఒరిజినల్స్ ప్రొడక్షన్ ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తోంది. "రాజు వెడ్స్ రాంబాయి" చిత్రాన్ని డా.నాగేశ్వరరావు పూజారి సమర్పణలో డోలాము సుబల్టర్న్ ఫిలింస్, మాన్ సూన్స్ టేల్స్ బ్యానర్స్ పై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మిస్తున్నారు. సాయిలు కంపాటి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ నెల 21న "రాజు వెడ్స్ రాంబాయి" సినిమాను వంశీ నందిపాటి ఎంటర్ టైన్ మెంట్స్, బన్నీ వాస్ వర్క్స్ బ్యానర్స్ పై వంశీ నందిపాటి, బన్నీ వాస్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. ఈ రోజు ఈ సినిమా నుంచి రాంబాయి నీ మీద నాకు.. లిరికల్ సాంగ్ ను రాకింగ్ స్టార్ మంచు మనోజ్, భూమా మోనిక చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో లిరిసిస్ట్ "రాజు వెడ్స్ రాంబాయి" సినిమా ఈవెంట్‌కు మనోజ్ గెస్ట్‌గా రావడం హ్యాపీగా ఉంది. రాకింగ్ స్టార్ మంచు మనోజ్ మాట్లాడుతూ, నా కెరీర్ లో 2.ఓ ఈటీవీ విన్ లో ఉస్తాద్ అనే షో తో స్టార్ట్ అయ్యింది. ఆ తర్వాత భైరవం, మిరాయ్ లాంటి హిట్ సినిమాలు దక్కాయి. మంచి కంటెంట్ తో మూవీస్, షోస్ చేస్తూ ఈటీవీ విన్ ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. ఈ ప్రాజెక్ట్ గురించి నాకు తెలుసు. రెండేళ్లుగా ఈ టీమ్ "రాజు వెడ్స్ రాంబాయి" సినిమా కోసం కష్టపడుతున్నారు. ఒక పల్లెటూరిలో జరిగిన యదార్థ ఘటన ఈ సినిమా. జరగకూడని ఘటన అది. ఇటీవల లిటిల్ హార్ట్స్ అనే ఎంటర్ టైనింగ్ మూవీ చేశారు. "రాజు వెడ్స్ రాంబాయి" సినిమా కూడా లైట్ మూవ్ మెంట్స్ తో వెళ్తూ హెవీ ఎమోషన్ తో పూర్తవుతుంది. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అవుతుంది. అన్ని అవార్డ్స్ ఈ సినిమాకు వస్తాయి.ఇలాంటి పాయింట్ ను డైరెక్టర్ సినిమాగా చేశాడంటే అతనికి హ్యాట్సాఫ్. ఇలాంటి మంచి సినిమాను థియేటర్స్ లో చూసి సపోర్ట్ చేయండి. అన్నారు



# 'ఆర్యన్' తమిళ్‌లో సూపర్ హిట్



విష్ణు విశాల్ ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఆర్యన్త్, ప్రవీణ్ కె దర్శకత్వంలో విష్ణు విశాల్ స్టూడియోజ్, శుభ్రా, ఆర్యన్ రమేష్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. శ్రేష్ట మూవీస్ అధినేత సుధాకర్ రెడ్డి ఈ సినిమాను ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో విడుదల చేయనున్నారు. ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ లో హీరో విష్ణు విశాల్ మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. తెలుగు ఆడియన్స్ అందరికీ నా హృదయపూర్వక నమస్కారం. మీరు నా సినిమాలు రాక్షసన్, ఎఫ్ఐఆర్, మట్టి కుస్తీ చాలా ప్రేమతో సపోర్ట్ చేశారు. రాక్షసన్ స్ట్రాంగ్ థ్రిల్లర్. ఎఫ్ఐఆర్ యాక్షన్ ఎమోషనల్ జర్నీ. మట్టి కుస్తీ ఫన్ ఎంటర్టైనర్. ఇప్పుడు ఆర్యన్ తో మళ్ళీ మీ ముందుకు వస్తున్నాను. డైరెక్టర్ ప్రవీణ్ మాట్లాడుతూ. తెలుగులో ఈ సినిమా రిలీజ్ కావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఈ సినిమా ఆలోచన 10 ఏళ్ల క్రితం వచ్చినప్పుడే దీన్ని తెలుగులో చేయాలను కున్నాను. శ్రద్ధా శ్రీనాథ్ మాట్లాడుతూ.. డాకు మహారాజ్ తర్వాత మళ్లీ మిమ్మల్ని కలవడం చాలా ఆనందంగా ఉంది. ఆర్యన్ సినిమా నవంబర్ 7న రిలీజ్ కాబోతోంది. అక్టోబర్ 31 సినిమా తమిళ్లో రిలీజ్ అయింది. హీరోయిన్ మానస మాట్లాడుతూ.. నాకు ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ గారికి నిర్మాతలకి థాంక్యూ. సినిమా చూడటానికి చాలా బ్యూటిఫుల్ గా ఉంటుంది. శ్రద్ధ గారు సినిమాలో చూడడానికి చాలా అందంగా ఉన్నారు. విష్ణు గారు ప్రతి మాట మనసు నుంచే మాట్లాడుతారు. నేను ఇందులో చేసిన క్యారెక్టర్ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది.

# తెర

# 'జటాధర 'బిగ్ స్క్రీన్ పై చూడదగ్గ సినిమా



**జటాధర కథ ఫస్ట్ టైం మీ దగ్గరికి వచ్చినప్పుడు ఎలా ఫీలయ్యారు?**

– చిన్నప్పుడు మనం జానపద, చందమామ కథలు వినుంటాం. బ్యాంకులో లేని సమయంలో ధనాన్ని భూమిలో పాతి ఒక బంధనం వేసి దానికి ఒక పిశాచి కాపలాగా ఉంటుంది అని ప్రచారంలో ఒక కథ ఉండేది. ఈ కథకు అలాంటి ఒక జానపదం ఆధారం. అలాంటి కథని ప్రజెంట్ టైం లోకి వచ్చి తీసుకొచ్చి చాలా ఇంట్రెస్టింగ్గా ప్రజెంట్ చేశారు.

**ప్రీరిలీజ్ ఈవెంట్లో మీరు చాలా ఎమోషనల్‌గా మాట్లాడారు.. అలా ఎప్పుడు చెప్పలేదు కదా.. ప్రత్యేకమైన కారణం ఉందా?**

– ఎప్పుడు అలా చెప్పలేదు కాబట్టి చెప్పాను ( నవ్వుతూ) ఇండస్ట్రీలో చాలా మందికి తెలుసు. అయితే తెలియని వాళ్ళకి తెలుస్తుందని అలా చెప్పాను. నేను కొన్ని ఈవెంట్స్ కి కొత్తవారిని సపోర్ట్ చేయడానికి వెళుతున్నప్పుడు అక్కడ కూడా నాకు నాకైతే ఈజీగా ఉంటుంది,

**జటాధర మీ క్యారెక్టర్ ఎలా వుంటుంది?**

– ఇందులో ఘోస్ట్ హంటర్ గా కనిపిస్తా. అయితే తనకి దెయ్యాలు వున్నాటంటే నమ్మకం వుండదు. దేవునిపై నమ్మకం వుంటుంది. సైన్స్ ని నమ్ముతాను. అలా ఎందుకనేది సినిమాలో చాలా ఆసక్తికరంగా వుంటుంది.

**మైథాలజీ జానర్ సినిమాలకి చాలా మంచి రెస్పాన్స్ వస్తుంది కదా.. ఈ సినిమా చేయడానికి అదే కారణమా?**

– లేదండి. ఇప్పుడున్న ట్రెండు రెండేళ్ల తర్వాత ఉంటుందో లేదో చెప్పలేం. దాన్నిబట్టి ఒక సబ్జెక్టు సెలెక్ట్ చేసుకోవడం అనేది ఉండదు. నా కెరీర్ లో ఎప్పుడూ అలా చేయలేదు. కో ఇన్సిడెంట్ ఇప్పుడీ జానర్ ట్రెండ్ లో వుంది. టీజర్ ట్రైలర్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. బిజినెస్ కూడా చాలా బాగుంది.

**నార్త్ నుంచి తెలుగులోకి తీసుకురావడం ఎలా అనిపించింది?**

– ఇది తెలుగు సినిమా. కాకపోతే ప్రొడ్యూసర్స్ నార్త్ నుంచి వచ్చారు. తెలుగు సినిమా చేద్దామని వచ్చారు. నాతో, నానితో కలిసి సినిమా చేద్దామని వచ్చారు. ఒక కథ చెప్పారు. నాకు అంతగా నచ్చలేదు. కొన్ని రోజుల తర్వాత మీ దగ్గర ఏదైనా కథ ఉంటే చెప్పమన్నారు. అప్పుడు ఈ కథని మేము డెవలప్ చేస్తున్నాం .అలా చెప్పినప్పుడు వాళ్ళకి నచ్చింది.

**సోనాక్షిగారితో వవర్క్ చేయడం ఎలా అనిపించింది?**

– సోనాక్షి చాలా అద్భుతమైన నటి. తన లుక్స్ సౌత్ ఇండియన్ లాగే ఉంటాయి. తన నటన అందరినీ ఆకట్టుకుంటుంది. ధనపిశాచి క్యారెక్టర్ కి చాలా వాల్యు యాడ్ చేశారు.

**శిల్పా శిరోద్కర్ గురించి?**

– శిల్ప గారు శోభ అనే పాత్రలో కనిపిస్తారు. అద్భుతంగా నటించారు. చాలా హెవీ పెర్ఫార్మన్స్ ఉన్న క్యారెక్టర్ అది. సినిమా తర్వాత తనకి చాలా మంచి అవకాశాలు వస్తాయి.

**మ్యూజిక్ ఎలా ఉంటుంది?**

రాజీవ్ చాలా అద్భుతంగా చేశాడు. ఇందులో శివతాండవం ఎపిసోడ్ వుంటుంది. అది థియేటర్స్ లో గ్రేట్ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది.

**ఇందులో వీఎఫ్ ఎక్స్ వర్క్ ఎలా ఉంటుంది?**

– ఇది పూర్తిగా విజువల్ ఎఫెక్ట్స్ మీద ఆధారపడిన సినిమా అయితే కాదు. సోనాక్షి సిన్హా ఉండే పోర్షన్లో విఎఫ్ఎక్స్ వర్క్ ఉంటుంది. అది కూడా చాలా అద్భుతంగా వచ్చింది

**మీ జర్నీ ఎలా అనిపిస్తుంది?**

– నా ఫస్ట్ సినిమా ఎస్ఎంఎస్ చేసిన రోజున నేను 20 సినిమాలు చేస్తానని అనుకోలేదు. ఈ జర్నీ నాకు ఆనందాన్ని ఇస్తుంది. నేను ప్రతి సినిమాకి 100 ఇచ్చాను. అనిపిస్తుంది.

**నెక్స్ట్ సినిమాలు గురించి?**

– రాహుల్ రవీంద్రన్ తో ఒక సినిమా వుంది. ఇప్పుడు వరకు అలాంటి కాన్సెప్ట్ వరల్డ్ సినిమాల్లో రాలేదు. కాన్సెప్ట్ పరంగా అది ఒక బాహుబలి లాంటి సినిమా. అలాగే పుల్లెల గోపీచంద్ బయోపిక్ కూడా చేయాలి.

# కుంభమేళా ఫేమ్ మోనాలిసా కథానాయికగా 'లైఫ్'

కుంభమేళాలో పూసలమ్ముతూ విశాలమైన కనులతో సోషల్ మీడియా ద్వారా అందరినీ ఆకట్టుకున్న మోనాలిసా తెలుగులో కథా నాయికగా మారింది. సాయిచరణ్ హీరోగా వెంగ మాంబ క్రియేషనర్స్ బేనర్ పై రూపొందుతున్న ఈ చిత్రానికి లైఫ్ అని టైటిల్ ఫిక్స్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో నిర్మాత అంజన్న మాట్లాడుతూ.. ఈరోజు సినిమాను



ప్రారంభించాం. అలాగే రెగ్యులర్ షూటింగ్ కూడా జరుగుతుంది. సరికొత్త ప్రయోగంగా లైఫ్ సినిమాను ఆరంభించాం. కుంభమేళాలో చిన్న వ్యాపారం చేసి ఇండియా మొత్తం ప్రజాదరణ పొందిన అమ్మాయితో సినిమా చేస్తే క్రేజ్ వస్తుందని అనుకున్నాను. అనుకున్నట్లుగా దర్శకుడు చెప్పిన కథ నచ్చడంతో మోనాలిసా ను హీరోయిన్ గా ఎంపిక చేశాం. ఈ చిత్ర కథ సాఫ్ట్ వేర్ ఉద్యోగుల జీవితాల్లో చోటుచేసు కుంటున్న ఘటన ఆధారంగా వుంటుంది. ఈ ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రముఖులందరికీ పేరు పేరునా దన్యవాదాలు తెలియజేస్తున్నాను. హీరో సాయి చరణ్ మాట్లాడుతూ.. దర్శకుడుని నేను కలిసిన రోజునే కథకు సరిపోతావని చెప్పారు. యూత్ కు బాగా కనెక్ట్ అయ్యే కథాంశంతో లైఫ్ చిత్రం రూపొందుతోంది. ఇందులో చక్కటి సందేశం కూడా ఇమిడి వుంది. అందరికీ ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నానని అన్నారు.సీనియర్ నటుడు సురేష్ మాట్లాడుతూ.. నిర్మాత అంజన్న గారు దొంగాట సినిమా డిస్ట్రిబ్యూటర్ గా నాకు పరిచయం. ఓరోజు నాకు ఫోన్ చేసి సినిమా చేస్తున్నాను. కోరుకుంటున్నాను.మోనాలిసా మాట్లాడుతూ.. హైదరాబాద్ కు రావడం చాలా ఆనందంగా వుంది. నాతో తెలుగు సినిమా చేయడం చెప్పలేని ఆనందంగా ఉంది. ఇప్పుడు తెలుగు రాదు కానీ తెలుగు త్వరలో నేర్చుకుంటా, హీరోయిన్ గా చేస్తున్న లైఫ్ సినిమా అందరికీ మంచి లైఫ్ ఇస్తుందని భావిస్తున్నాను. ఈ సందర్భంగా దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు.

# 'ది గర్ల్ ఫ్రెండ్' స్ఫూర్తినిచ్చింది : అబ్దుల్ వహాబ్



నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జం బీతీటగా నటిస్తున్న సినిమా 'ది గర్ల్ ఫ్రెండ్'. ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి వ్యవహిస్తున్నారు. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఈ నెల 7న హిందీతో పాటు తెలుగులో.. ఈ నెల 14న, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో ఈ చిత్రానికి పనిచేసిన ఎక్సిపీరియన్స్ తెలియజేశారు మ్యూజిక్ డైరెక్టర్ హేషమ్ అబ్దుల్ వహాబ్.తెలుగులో నేను ఒప్పుకున్న మొదటి సినిమా.'ది గర్ల్ ఫ్రెండ్'. ఈ సినిమా తర్వాత ఖుషి, హాయ్ నాన్న సినిమాలు చేశాను. ఇవన్నీ ప్రేమ కథా చిత్రాలే. వీటిలో 'ది గర్ల్ ఫ్రెండ్' కథలో ఇంటెన్సిటీ ఎక్కువగా ఉంటుంది. వరుసగాప్రేమ కథా చిత్రాలకు సంగీతాన్ని అందిస్తూ వచ్చాను. ఇప్పుడు వేరే జానర్ మూవీస్ కు ఆఫర్స్ వస్తున్నాయి.

నేను సింగర్ నుంచి మ్యూజిక్ డైరెక్టర్‌గా మారాను. అందుకే నా సినిమాల్లో ఒక పాటైనా పాడమని మేకర్స్ అడుగుతుంటారు. త్వరలో మాస్, బీట్ సాంగ్స్ కూడా చేయబోతున్నా. అలాంటి మూవీస్ అవకాశాలు వస్తున్నాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.